

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 47, పేజీలు : 10+4 వెల : 8.00


సిక్కు వేర్పాటువాద నేత అమృత్‌పాల్ సింగ్ అరెస్టు

2వ

'లీకేజీ'లపై కలెక్టరేట్లను ముట్టడించిన బిజెపి








భారీ వర్షం, పెనుగాలుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేలమట్టమైన బొప్పాయి పంట

## కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన

ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పంటలకు భారీ నష్టం 7వ

## కవిత పిటిషన్‌పై 'సుప్రీం'కు ఇడి



### కేవియట్ దాఖలు

ఆమెకు ముందస్తు బెయిలు రాకుండా అడ్డుకునే యత్నాలు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు సుప్రీం కోర్టు ముందస్తు బె యిలు ఇవ్వకుండా చూసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సుప్రీం కోర్టులో శనివారం నాడు కెవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈడీ తనను విచారణ పేరిట వేధిస్తోందని, అరెస్టు చేసే అవకాశం వుందని, దీనిని అడ్డుకోవాలని కోరుతూ కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్ దాఖలు చేసిన తరువాత 16వ తేదీన ఈడీ విచారణకు కవిత హాజరు కాకపోవడం విదితమే. కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమె తరపు న్యాయవాది భరత్ ఈడీ అధికారులకు గత గురువారం అందజేశారు. అనారోగ్య కారణాల చేత కవిత విచారణకు రావడం లేదని, ఇదే సమయంలో సుప్రీం కో ర్టులో ఈడీ విచారణను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసినట్లు కవిత తరపు న్యాయవాది భరత్ ఈడీ అధికారులకు తెలిపారు. కాగా అదే రోజున ఈడీ అధికారులు కవితకు మరో నోటీసులు ఇస్తూ ఈ నెల 20వ తేదీన ≫2

## లీకేజీలో కెటిఆర్ పిఎ వాస్తం

దర్యాప్తును ప్రభావితం చేస్తున్న మంత్రి

ఇద్దరే నిందితులని ఎలా ప్రకటిస్తారు?

కామారెడ్డిలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**నిజామాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం దర్యాప్తును సైతం ప్రభావితం చేస్తోందని, తెలంగాణ మోడల్ అంటే మినిమం గవర్నెస్, మాగ్జిమం పాలిటిక్స్‌గా మారిందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ≫7



## త్వరలో 4 పరీక్షలు

మళ్లీ ఫీజు చెల్లించనక్కర లేదు..

రీడింగ్ రూమ్‌లను సైతం 24 గంటలూ తెరుస్తాం

కోచింగ్ మెటీరియల్ ఉచితం

ఇద్దరు చేసిన తప్పు వల్ల వ్యవస్థకే చెడ్డపేరు

రాజశేఖర్ వెనుక ఎవరున్నా వదలం: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి18:** టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం వెనుక ఎరున్నా వదిలి పెట్టేది లేదని తెలంగాణ ఐటీ,పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. ప్రవీణ్ రాజశేఖర్ రెడ్డే కాదు.. ఈకేసులో ఇంకా ఎవరు ఉన్నా కఠినచర్యలు తప్పవన్నారు. కమిషన్‌లో ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పు మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిఎం కెసిఆర్‌తో మంత్రులు, ఉన్నతాధికారుల భేటీ ముగిసిన అనంతరం మంత్రి కెటిఆర్ బిఆర్కెఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈవ్యవహారం ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పే గానీ... సంస్థాగత వైఫల్యం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

'టిఎస్‌పిఎస్సీ పరీక్ష నిర్వహణను మరింత పకడ్బందీగా చేపెట్టేందుకు చేయాల్సిన మార్పులను చేస్తాం. నాలుగు పరీక్షలు రద్దయ్యాయి. ఈ పరీక్షలను రాసే విద్యార్థులు ఎవరూ ఫీజు చెల్లించనవసరం లేదు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నవారెవరూ ఫీజు చెల్లించనక్కరల్లేదు. మార్పులుతీసుకొచ్చి మరోసారి ఇలాంటి పొరపాటు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని సాధ్యమైనంత త్వరగా పరీక్షలు నిర్వహిస్తాం. గతంలో దరఖాస్తు చేసుకున్నవవారంతా పరీక్ష రాసేందుకు అర్హులే. ఈ నాలుగు పరీక్షలకు సంబంధించి కోచింగ్ మెటీరియల్ అంతా ఆన్‌లైన్‌లో పెడతాం. ఉచితంగా మెటేరియలన ఇచ్చే బాధ్యత మాది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్టడీ సర్కిళ్లను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించాం. రీడింగ్ రూమ్‌లను సైతం 24 గంటలూ తెరిచే ఉంచాలని నిర్ణయించాం. ఉచిత మెటీరియల్‌తో పాటు ఉచిత భోజనం వసతి కూడా అందిస్తాం. ఆయా జిల్లాల కలెక్టర్లు వీటిని పర్యవేక్షిస్తారు. విద్యార్థులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడానికి సహకరిస్తాం' అని కెటిఆర్ వివరించారు.

'ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పు వల్ల లక్షలాది మంది పిల్లలకు ఇబ్బంది కలుగుతోంది. తప్పు జరిగినప్పుడు ఎలా సరిదిద్దాలి? ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మాపై ఉంటుంది. నీళ్లు,నిధులు,నియామకాల పునాదులపైనే కెసిఆర్ సారథ్యంలో ఉద్యమం నడిచింది. దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా 95శాతం రిజర్వేషన్లు స్థానికులకే ఇచ్చేలా ≫2



## లీకేజీపై కొరడా

టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్, మంత్రులతో ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి18:** టిఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుడంతో భవిష్యత్ కార్యాచరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శనివారంనాడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, హారీశ్‌రావుతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి,కమిషన్ సభ్యులు,పలువురు అధికారులు హాజరయ్యారు. పేపర్ లీకేజీ, పరీక్షల నిర్వహణ, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. టిఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ రూమ్ నుంచి నిందితులు పరీక్షా పేపర్లను కాపీ చేసుకుని బయటకు తీసుకురావడంతో గ్రూప్-1 సహా మొత్తం నాలుగు పరీక్షలు రద్దు చేస్తున్నట్లు ఇప్పటికే టిఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌తో ఉన్నతాధికారుల భేటీ ప్రాధాన్యం ≫2

## రాజశేఖర్, ప్రవీణ్‌లతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు

కస్టడీలో 9 మంది నిందితులు 3వ



ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ ప్రాంతంలో శనివారం పాదయాత్రలో సిఎల్‌పి నేత భట్టితో కలిసి నడిచిన గద్దర్

## అధికారం కాంగ్రెస్‌దే

రాబోయే రోజులు మనవే..

తెలంగాణ లక్ష్యాలు నెరవేరలేదు, అవి సాకారం చేయడానికే ఈ పాదయాత్ర: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం పిప్రిలో మొదలైన పాదయాత్ర శనివారం రోజున ఖానపూర్ నియోజకవర్గంలో 20 కిలోమీటర్లు కొనసాగింది. ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా కదిలివచ్చిన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహన్ని నింపింది ఈ పాదయాత్ర. భట్టి విక్రమార్క పాదయాత్ర దారి పొడవునా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రజలు చెప్పే గోడు వింటూ వారికి మనోధైర్యాన్ని నింపుతూ ముడవ రోజు కొనసాగుతోంది.

**ఇంద్రవెల్లి:** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన మూడోరోజు పాదయాత్ర శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం కొండాపూర్ నుంచి ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్, కేస్లాపూర్ ముత్తునూర్ ఇంద్రవెల్లి మండల కేంద్రం వరకు కొనాసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాదయాత్రకు మహిళలు మంగళ హారతులు పట్టుకొని స్వాగతం పలికారు. 20 కిలో మిటర్ల మేర కొనసాగిన పాదయాత్రలో దారి పొడవున ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు ≫7





**HYDERABAD: MADHAPUR:** GEM: 9912458000 | **KHARMANGHAT:** KALYANI MOTORS: 9100102750 | **HIMAYATNAGAR:** MITHRA: 9949213607 | **MEDIPALLY:** MITHRA: 7799886249 | **NACHARAM:** 7386780127 | **SOMAJIGUDA:** RKS: 9848866685 | **MALAKPET:** 9866819121 | **KUSHAIGUDA:** 7799779999 | **KOMPALLY:** 9553395533 | **BACHUPALLY:** SAI SERVICE: 7331144960 | **GACHIBOWLI:** JAYABHERI AUTOMOTIVES: 7799758228, VARUN: 9581173737 | **VANASTHALIPURAM:** VARUN: 7799900091 | **BEGUMPET:** 9052552525 | **MADHINAGUDA:** 9052225052 | **HABSIGUDA:** 9154903697 | **B.N. REDDY NAGAR:** VARUN: 9985611132 | **SERILINGAMPALLY:** PAVAN MOTORS: 7981789884 | **SHAMSHABAD:** ADARSHA AUTOMOTIVE: 9703492222 | **TRIMULGHERRY:** ACER: 9154073240 | **OLD ALWAL:** ADARSHA AUTOWORLD: 7989000879 | **SECUNDERABAD:** AUTOFIN: 8885040011 | **KARIMNAGAR:** VARUN MOTORS: 9640248417, ADARSHA AUTOMOTIVES: 7799784428, ADARSHA AUTOWORLD: 7337442380 | **WARANGAL:** WIN MOTORS: 9160170946, ADARSHA AUTO WORLD: 8121008962, ADARSHA AUTOMOTIVES: 8886236633 | **NALGONDA:** PAVAN MOTOR: 8790902165 | **NIZAMABAD:** VARUN MOTOR: 8886622323 | **MAHABUBNAGAR:** SRI JAYARAMA MOTOR: 8096990091.



శనివారం హైదరాబాద్‌లో మహిళాకమిషన్ ఎదుట హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

# మహిళా కమిషన్ ఎదుట హాజరైన సంజయ్

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని కమిషన్ సలహా

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 18,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ భాజపా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు రాష్ట్ర మహిళా కమీషన్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. ఈ మేరకు ఆయన ఈ నెల 18న తాను కమీషన్ ఎదుట హాజరు అవుతానంటూ లేఖ రాసారు. ఈ క్రమంలో శనివారం బండి సంజయ్ రాష్ట్ర మహిళా కమీషన్ ఎదుట హాజరయ్యారు. దాదాపు రెండు గంటల పాటు మహిళాకమీషన్ విచారించింది. మహిళల పట్ల వ్యాఖ్యలుచేసే సమయంలో జాగ్రత్తగా మాట్లాడాలంటూ సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం .ఉద్దేశ్యపూర్వకంగా ఎవరిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదంటూ ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. మహిళలపై సామెతలను ఉపయోగించవద్దంటూ కమీషన్ బండికి సూచించినట్లు తెల్సింది. మహిళలను కించపరిచే విధంగా ఎవరైనా వా ్యఖ్యలు చేయరాదని కమీషన్ సూచించినట్లు సమాచారం.

**మహిళా కమీషన్ సీరియస్ అయిందంటూ వస్తున్న సమాచారం అవాస్తవం...బండి సంజయ్ ...**

తనపై రాష్ట్ర మహిళా కమీషన్ సీరియస్ అయిందంటూ మీడియాలో, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం అని బండి సంజయ్ పేర్కొన్నారు. నా విషయంలో మహిళా కమీషన్ లీక్ ఇచ్చినట్లు తాను భావించడం లేదన్నారు. సమాజానికి మంచి జరిగే విషయాలు లీక్ ఇస్తే తప్పులేదు. కానీ అందుకు భిన్నంగా లీకుల పేరుతో ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థలపై తనకు గౌరవం ఉందన్నారు. ప్రజల్లోకి మంచి సంకేతాలు వెళతాయనే ఉద్దేశంతోనే మహిళా కమీషన్ పిలవగానే హాజరయ్యానన్నారు. మహిళా కమీషన్ ఇచ్చిన నోటీసులకు లి:త పూర్వకంగా సమాధానమిచ్చానన్నారు. నా స్టేట్‌మెంట్‌ను మహిళా కమీషన్ రికార్డు చేసింది. మహిళా కమీషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సుహృద్భావ వాతావరణంలో జవాబిచ్చానని బండి సంజయ్ వివరించారు.

# లీకేజీపై కొరడా

>> సంతరించుకుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రద్దు అయిన పరీక్షలను మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారనే అనేఅంశంపై చర్చ జరిగిన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

**పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పరీక్షలనురద్దు చేసినంత మాత్రాన సరిపోదని...ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాకుండా నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి నిర్వహించే పరీక్షల విషయంలో ఎలా వ్యవహరించాలనే అంశంతో పాటు అభ్యర్థులకు భరోసా ఇచ్చేలా, పరీక్షలనిర్వహణ పారదర్శకంగా నిర్వహించే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ఈమేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

# ప్రశ్న పత్రాల లీకేజీలపై కలెక్టరేట్లను ముట్టడించిన బిజెపి

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్న కాంగ్రెస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి18:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాలు, విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్త నిరసనలతో హోరెత్తించాయి. టిఎస్‌పిఎస్సీ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గవర్నర్‌కు పిర్యాదు చేసింది. డికె అరుణ, ఈటల రాజేందర్, బూర నర్సయ్యగౌడ్, మర్రి శశిధర్‌రెడ్డి సహా పలువురు నేతలతో కూడిన బృందం గవర్నర్‌ను కలిశారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టిఎస్‌పిఎస్సీ వైఫల్యానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించడంతో పాటు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ పదవులకు రాజీనామా చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కలెక్టరేట్ల ముట్టడి చేపట్టింది. హైదరాబాద్ అబిడ్స్‌లోని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి నాయకులు కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఖమ్మంలో కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. లీకేజీ ఘటనపై సిబిఐతో విచారణ జరిపించాలని ఆదిలాబాద్‌లో బిజెపి శ్రేణులు ర్యాలీ చేపట్టాయి. జగిత్యాలలో బిజెపి జిల్లా శాఖ అధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు సిఎం కెసిఆర్... వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లగొండలో... నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిజామాబాద్ కలెక్టరేట్‌ను కమలం నేతలు ముట్టడించారు. టిఎస్‌పిఎస్సీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్... న్యాయ విచారణకు ఎందుకు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు.

టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని... పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. కెసిఆర్, కెటిఆర్ వల్ల రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు అపహాస్యంగా మరాయని పిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

# సిక్కువేర్పాటువాదనేత అమృత్‌పాల్‌సింగ్ అరెస్టు



**చండీఘర్, మార్చి 18:** పంజాబ్‌లో ఇటీవలికాలంలో విప్లవసిద్ధాంతాల ప్రభోదకుడిగా చెలామణీ అవుతున్న అమృత్‌పాల్‌సింగ్‌ను పంజాబ్‌పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిస్ పంజాబ్‌దే చీఫ్‌గా వ్యవహరిస్తున్నఅమృత్‌పాల్‌ను అదుపులోనికి తీసుకున్నట్లు మద్దతుదారులు పేర్కొంటున్నారు. జలంధర్‌జిల్లాలోని మెహతాపూర్‌గ్రామంలో అమృత్‌పాల్ కాన్వాయ్‌ను పోలీసలు అడ్డుకున్నారు. అంతకుముందే ఆయన మద్దతుదారులు ఆరుగురిని పోలీ సులు అరెస్టుచేసారు. ఆదివారం మధ్యాహ్నం వరకూ ఈప్రాంతంలో ఇంటర్నెట్‌సేవలను నిలిపివేసారు. మొబైల్‌తోపాటు అన్నిరకాల నెట్‌సర్వీసులను కూడా బంద్‌చేసారు. పంజాబ్‌మొత్తం పరిధిలో ఈ ఆంక్షలు అమలవుతాయని హోంశాఖ సీనియర్ అధికారి ఒకరు ప్రకటించారు. పోలీసులు తమను వెంటాడుతున్నట్లుగా వారిస్‌దే పంజాబ్‌చీఫ్ మద్దతుదారులు కొందరు సోషల్‌మీడియాలో విడియోల ను షేర్‌చేసారు. ఒక వాహనంలో అమృత్‌పాల్ కూర్చుని ఉండగా పోలీసులు వెంటాడుతున్నట్లు ఆయన మద్దతుదారులు నినాదాలిస్తున్నట్లు విడియోలు సోషల్‌మీడియాలో షేర్‌చేసారు. భారీ ఎత్తున పోలీసులను మొహరించి ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు మద్దతుదారులు ఆరోపిస్తున్నానరు. పంజాబ్‌లో శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీస్‌శాఖ విజ్ఞప్తిచేసింది. బోగస్ వార్తలు, విద్వేషప్రసంగాల మాయలో పడవద్దని ట్వీట్‌చేసింది. గతనెలలో అమృత్‌పాల్ ఆయన మద్దతుదా రులు కత్తులు, తుపాకులు ధరించి అజ్నాల పోలీస్‌స్టేషన్‌లోకి చొరబడ్డారు. స్టేషన్‌ముందు ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని చొచ్చుకురావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. అమృత్‌పాల్ అనుచ రుడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆతడిని విడిపించేందుకు అమృత్‌పాల్ మద్దతుదారులందరూ కత్తులు, తుపాకులతో పోలీస్ స్టేషన్‌లోకి చొరబడ్డారు. ఈసంఘటనలో ఎస్‌పిస్థాయి పోలీస్ అధికారితోపాటు మరో ఆరుగురు తీవ్రగాయాలపాలయ్యారు. కాగా ఖలిస్థానీ సానుభూతిపరుడుగా చెపుతున్న అమృత్‌పాల్‌ను రాష్ట్రపోలీసులు వంద కార్లలో వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌కు అత్యంత సన్నిహితుడైన లవ్‌ప్రీత్‌సింగ్ అలియాస్‌తూపాన్‌సింగ్‌ను ఇటీవల పంజాబ్‌పోలీసులు ఓ కిడ్నాప్‌కేసులో అరెస్టుచేసారు. దీని పై అజ్నారా పోలీస్‌స్టేషన్‌పై కత్తులు కటార్లతో దాడికి దిగిన అమృత్‌పాల్ సన్నిహితులను పోలీసు లు కట్టడిచేసారు. అల్లర్లుజరిగేలా యువతను రెచగొట్టాడన్న ఆరోపణలపై అమృత్‌పాల్‌పై కేసునమోదు చేసింది.

# కవిత పిటిషన్‌పై 'సుప్రీం'కు ఇడి

>> విచారణకు రావాలని ఆదేశించారు. ఇలా ఓవైపు కవితకు ఈడీ తాఖీదులు ఇస్తూ పోతుండగా కవిత మాత్రం సు ప్రీం కోర్టులో తన పిటిషన్ విచారణలో వున్నందున తాను విచారణకు రాలేనని చెప్పడం గమనార్హం. ఇదే సమయంలో ఈడీ అధికారులు కూడా సుప్రీం కోర్టులో తమ వాదనలకు సంబంధించిన నివేదికను సమర్పించారు. లిక్కర్ స్కాంలో కవిత అనుమానితురాలిగా వుందని, ఈ కేసులో నిందితులుగా వున్న గోరంట్ల బుచ్చిబాబు, అరుణ్ రామచంద్ర పిళ్లైలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారం కవితను విచారించాల్సిన అవసరం వుందని ఈడీ అధికారులు సుప్రీం కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో ఆమె తప్ప కుండా విచారణకు రావాల్సిందేనని వారు తమ నివేదికలో తెలిపారు. వీటన్నింటి నేపథ్యంలో ఈడీ అధికారులు శనివారం నాడు అనూహ్యంగా సుప్రీం కోర్టులో కెవి యట్ పిటిషన్ దాఖలు చేయడం సంచలనం రేపింది. సుప్రీం కోర్టులో కవితకు ముందస్తు బెయిలు వచ్చేలా న్యాయవాదులు ప్రయత్నిస్తున్నట్లు అందిన సమాచారం మే రకు దీనిని అడ్డుకునేందుకు ఈడీ అధికారులు కెవియట్ పిటిషన్‌ను దాఖలు చేసినట్లు సమాచారం. ఈ నెల 24వ తేదీన కవిత పిటిషన్‌పై విచారణ చేయనున్నట్లు సు ప్రీం కోర్టు ఇదివరకే వెల్లడించగా అంతకు ముందు ఈడీ అధికారులు కెవియట్ పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై విచారణ జరిగే సమయంలో తమ వాదనలు కూడా వినాలని, లిక్కర్ స్కాంలో కేసులో కవితకు ఎట్టి పరిస్థితుల్లోనూ ముందస్తు బెయిలు ఇవ్వకుండా చూడాలని ఈడీ అధికారులు సుప్రీం కోర్టును కోరినట్లు సమా చారం. ఈ నెల 24వ తేదీన ఈడీ కెవియట్ పిటిషన్‌పైనా సుప్రీం కోర్టులో విచారణ జరిగే వీలుంది.

## వారం - వర్జ్యం

19-3-2023 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర త్రయోదశి తె.03-39; ధనిష్ఠ రా.08-45

వర్జ్యం తె.03-29 ల 04-58

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే ఆస్కారం. ఆచి తూచి వ్యవహరించండి.

**వృషభం:** వాహన యోగం. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగే సూచనలున్నాయి.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కన్య:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. ఓర్పుతో వ్యవహరించండి.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. మనోధైర్యంతో ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** సకాలంలో పనులు పూర్తి చేస్తారు. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మీనం:** వృత్తి వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. సకాలంలో పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



శనివారం యాదగిరి గుట్టలో గణపతి సచ్చిదానందస్వామీజీకి పాదాభివందనం చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

# ఢిల్లీ మద్యం కుంభకోణం... మాగుంట రాఘవ రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రె డ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి జుడిషియల్ రిమాండును సిబిఐ స్పెషల్ కోర్టు మరోమారు పొడిగించింది. గత ఫిబ్రవరి నెల పదవ తేదీన రాఘవ రెడ్డిని ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి రిమాడులో వున్న రాఘవ రెడ్డిని పది రోజులుగా ఈడీ అధికారులు తమ కస్టడీలో తీసుకుని విచారించడం విది తమే. ఈ గడువు శనివారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయనను సిబిఐ స్పెషల్ కోర్టులో హాజరు పరిచి జుడిషియల్ రిమాండును పొడిగించాలని కోరారు. దీ ంతో ఈడీ అధికారుల విన్నపాన్ని మన్నించిన సిబిఐ స్పెషల్ కోర్టు రాఘవ రిమాండును ఈ నెల 28వ తేదీ వరకు పొడిగించింది. ఈ సందర్భంగా ఈడీ అధికారులు సిబిఐ స్పెషల్ కోర్టుకు లిక్కర్ స్కాంలో వెలుగు చూసిన అంశాలను నివేదించారు. ఈ కేసులో రాఘవ రెడ్డి పాత్ర వుందని తమకు ఆధారాలు లభించాయని, ముఖ్యం గా సౌత్ గ్రూప్‌లో రాఘవ రెడ్డి ముఖ్య భూమిక వహించినట్లు తేలిందని ఈడీ అధికారులు తెలిపారు.

ఇదిలావుండగా ఇదే కేసులో వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈడీ తాఖీదులు జారీచేసి శనివారం నాడు విచారణకు రావాలని కోరగా ఆయన హాజరు కాలేదు. శనివారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఈ నెల 16వ తేదీన ఈడీ అధికారులు శ్రీనివాసులు రెడ్డికి నోటీసులు జారీ చేయడం విదితమే. అయితే సాయంత్రం ఆరు గంటల వరకు ఆయన రాలేదు. దీనిపై ఈడీ అధికారులకు శ్రీనివాసులు రెడ్డి ఎలాంటి సమాచారం అందించలేదు.

# త్వరలో 4 పరీక్షలు

>> చట్ట సవరణ చేసి రాష్ట్రపతి ఆమోదం తెచ్చుకున్నాం. తెలంగాణ యువత రాజకీయాలకు అతీతంగా ఉద్యమాల్లో పాల్గొంది. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. రాజకీయ నిరుద్యోగులు చేసే వ్యాఖ్యలను పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎనిమిదేళ్లుగా టిఎస్‌పీఎస్సీ ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తోంది. చిన్న లోపం తలెత్తినా సరిద్దిదుకొనే సంస్కారం మాకు ఉంది. అపోహలు సృష్టించే వారిని విశ్వసించవద్దు' అని విజ్ఞప్తి చేశారు.

**టిఎస్‌పీఎస్సీ...దేశంలోనే అత్యుత్తమ సంస్థ**

దేశంలోనే అత్యుత్తమ పబ్లిక్ సర్వీస్ కమిషన్లలో ఒకటిగా టిఎస్‌పిఎస్సీగా పేరుగాంచింది. ఎన్నో రకాల సంస్కరణలు, మార్పులు, కాలానుగుణంగా సాంకేతికతను జోడించి కీలక నిర్ణయాలతో ముందుకెళ్తోంది. అందులో భాగంగానే ఓటిఆర్‌ను తీసుకొచ్చింది. డిజిటల్ ట్రాన్సాక్షన్ల ద్వారా ఫీజు చెల్లింపు, కంప్యూటర్ ఆధారిత టెస్ట్‌లను నిర్వహించే దానికి శ్రీకారం చుట్టింది. సిబిటీ విధానంలో భాగంగా 99 పరీక్షలను నిర్వహించింది. 4.5లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో అనేక చర్యలు చేపట్టాం. సాంకేతికత, డిజిటలైజేషన్ ద్వారా అనేక పద్ధతులు తీసుకొచ్చింది. యూపిఎస్సీ చైర్మన్ రెండుసార్లు రాష్ట్రానికి వచ్చి టిఎస్‌పిఎస్సీని సందర్శించి ఇక్కడి మార్పులు, చేర్పులను ఎలా వినియోగించుకోవచ్చనే అంశంపై అధ్యయనం చేసి వెళ్లారు. దేశంలోని 13 రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు, సభ్యులు ఇక్కడికి వచ్చి మనం తీసుకొచ్చిన మార్పుల్ని అధ్యయనం చేసి వారి రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గత ఎనిమిదేళ్లలో రాష్ట్రం ఏర్పాటయ్యాక దేశంలోనే అత్యధిక ఉద్యోగాలను భర్తీ చేసిన సర్వీస్ కమిషన్ టిఎస్‌పిఎస్సీ ఏడు భాషల్లో(బెంగాలీ, మరాఠీ, ఉర్దూ, హిందీ, తెలుగు) ఒకేసారిని పరీక్ష నిర్వహించిన ఘనత టిఎస్‌పీఎస్సీదే. పక్షపాత ధోరణులకు తావు ఉండొద్దనే నిరుద్యోగ యువకులకు ఇంటర్వ్యూ పద్ధతినే రద్దు చేశాం' అని అన్నారు.

**రాజశేఖర్‌రెడ్డి బిజెపి క్రియాశీల కార్యకర్త!**

ఈ వ్యవహారంలో ఏదైనా కుట్రకోణం ఉందా అనే అనుమానంతో డిజిపికి ఫిర్యాదు చేశాం. ఈ కేసులో ఏ2గా ఉన్న రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి బిజెపి క్రియాశీల కార్యకర్త, సామాజిక మాధ్యమాల్లో చాలా చురుగ్గా ఉంటున్నారు. ఆ పార్టీ పట్ల అనుకూలతను ప్రదర్శిస్తూ ఓటు వేయాలని ప్రచారం చేసిన వ్యక్తి, ఇలాంటి వ్యక్తి ఈ కేసులో ఉండటంతో అనుమానించాల్సి వస్తోంది. ప్రభుత్వాన్ని బద్నాం చేసే యువతలో లేనిపోని అనుమానాలు రేకెత్తించేలా ప్రభుత్వం నిందలు వేసి అప్రతిష్టపాలు చేసే కుట్ర ఇందులో ఏమైనా ఉందా? అనే కోణంలో శోధించాలని డిజిపిని కోరుతున్నాం. దీని వెనుక ఏ పార్టీకి చెందిన వవారు ఉన్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పిల్లల జీవితాలతో ఆడుకోవద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాం, పరీక్ష రాసిన వాళ్లు మళ్లీ రాయాలని బాధపడుతున్నారు. ఎలాంటి అనుమానాలు రావొద్దనే పరీక్షలు రద్దు చేశాం. క్వాలిఫై అయిన వాళ్లు పెద్ద మనసుతో అర్థం చేసుకోండి. అపోహలు, అనుమానాలు, దుష్ప్రచారాలు నమొద్దు, సిట్ విచారణ ఇంకా పూర్తి కాలేదు. అన్ని విషయాలు బయటకు వస్తాయి' అని కెటిఆర్ చెప్పారు.

**ఐటి మంత్రి పనేంటో తెలుసా..?**

టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కెటిఆర్ తీవ్రంగా స్పందించారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీకి, ఐటి మంత్రి కెటిఆర్‌కు సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. పేపర్ లీక్ అయితే ఐటీ మినిస్టర్‌ను బర్తరఫ్ చేయాలా? ఐటీ మినిస్టర్ అంటే రాష్ట్రంలో ఉన్న ప్రతి కంప్యూటర్‌కు నేనే బాధ్యుడ్నా? తెలిసి అంటారా? తెల్వక అంటారా? తెలిసి కావాలని దురుద్దేశాలు ఆపాదించాలని అంటారా? ఏం మాట్లాడుతున్నారు అసలు అని కెటిఆర్ ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ బోర్డులో ఏదైనా జరిగితే ఐటీ మినిస్టర్ తప్పు, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఏదైనా జరిగితే ఐటీ మినిస్టర్ తప్పు అని అడ్డగోలుగా వాగడం సరికాదని కెటిఆర్ సూచించారు. ఐటీ అంటే ఏం చేస్తారో కనీసం వీళ్లకు తెలుసా? ఐటీ మంత్రి పనేంటో తెలుసా? ఎప్పుడైనా ప్రభుత్వంలో పని చేసిన అనుభవం ఉందా? తెలిసీ కూడా కావాలని దురుద్దేశిత పూర్వకంగా మాట్లాడటమా? అని ప్రశ్నించారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఇద్దరు వ్యక్తుల అవసవ్య పనుల వల్ల జరిగింది. వాళ్లను అల్రెడీ లోపల వేశాం. వాళ్ల వెనుకాల ఎవరున్నారో తవ్వి తీస్తాం. కానీ నోటికొచ్చినట్లు మాట్లాడటం.. బర్తరఫ్ చేయడం దేనికి. నాకేం సంబంధం. అసలు ఐటీ డిపార్ట్‌మెంట్‌కు ఏం సంబంధం? అసలు మీకేమైనా తెలుసా? కామన్‌సెన్స్ ఉందా? ఏది పడితే అది.. మతి లేని మాటలు మాట్లాడటమేనా? అని కెటిఆర్ ధ్వజమెత్తారు.

**అక్కడ ఏ మంత్రినైనా బర్తరఫ్ చేశారా?**

గుజరాత్ రాష్ట్రంలో ఎనిమిదేండ్లలో 13 పేపర్లు లీక్ అయ్యాయి. అక్కడ ఏ మంత్రినైనా బర్తరఫ్ చేశారా? ఏమంత్రి అయినా రాజీనామా చేసిందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లో వ్యాపం కుంభకోణం అని చెప్పి ముఖ్యమంత్రిపైనే ఆరోపణలు వచ్చాయి. ముఖ్యమంత్రి రాజీనామా చేసిందా? అసోంలో నిన్నగాక మొన్న పోలీస్ రిక్రూట్‌మెంట్ పేపర్ లీక్ అయింది. ఎవరన్న మంత్రి రాజీనామా చేసిండా? ఏం మాట్లాడుతారు నాకు అసలు అర్థంకాదు, ఎటు పడితే అటు.. నోటికొచ్చినట్లు వాగడమేనా? తొమ్మిదేండ్లు పారదర్శకంగా నడిచిన సంస్థ. ఇద్దరు దుర్మార్గుల వల్లతప్పుజరిగితే పిల్లల్ని రెచ్చగొట్టడం, నోటికొచ్చనట్లు మాట్లాడటం ఇష్టమొచ్చినట్లు బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సబబేనా? అని కెటిఆర్ ప్రశ్నించారు. వరుసగా నోటిఫికేషన్లు ఇస్తూ పోతుంటే దాన్ని కుట్ర అని బండి సంజయ్ అన్నారు, నోటిఫికేషన్లు ఇచ్చి మా దగ్గరికి రాకుండా కుట్ర చేస్తున్నారని బండిసంజయ్ గతంలో వ్యాఖ్యానించారని కెటిఆర్ గుర్తు చేశారు. నోటిపికేషన్లు ఇవ్వడం, పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం కుట్ర అని మాట్లాడుతున్న సంజయ్ పార్టీకి చెందిన వ్యక్తే ఏ2గా దొరికాడు. దీని వెనుకాల ఏదైనా కుట్ర కోణం ఉందా? ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం జరుగుతుందా? అనే అంశాలపై విచారణ జరిపించాలని డిజిపిని కోరుతున్నట్లు తెలిపారు. పేపర్ లీక్ వెనుకాల ఎవరున్నా బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎవరున్నా వదిలిపెట్టేది లేదు. వెయ్యికి వెయ్యికి శాతం వందకు వంద శాతం తప్పకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని కెటిఆర్ స్పష్టం చేశారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:18/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 259687
2nd Prize Rs.7000/- 18314
3rd Prize Rs.3500/-
00215 00275 00364 04096 10722
37799 37832 43164 66529 92463
4th Prize Rs.200/-
0024 0463 4771 4783 6952 7162 9095
9502 9580 9795
5th Prize Rs.100/-
0203 1561 2426 2818 3133 3246 4557
5597 7702 9047
6th Prize Rs.50/-
0080 1855 3493 5121 6277 7562 9162
0284 2316 3612 5126 6430 7579 9198
0297 2443 3745 5128 6434 7601 9388
0401 2540 3776 5141 6448 7637 9496
0569 2591 3798 5224 6569 7678 9598
0655 2685 4104 5330 6752 7796 9698
0838 2854 4142 5405 6787 7810 9791
0972 2950 4321 5428 6878 8103 9840
1020 3006 4323 5616 6946 8356 9907
1210 3017 4331 5692 7082 8485 9941
1308 3101 4448 5721 7099 8745
1368 3118 4645 5983 7322 8915
1649 3207 4698 6081 7323 8995
1657 3268 4719 6227 7339 9045
1694 3316 4921 6266 7526 9069

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 672948
2nd Prize Rs.7000/- 85775
3rd Prize Rs.3500/-
01959 04560 06025 08452 25248
57576 83843 85716 95105 97289
4th Prize Rs.200/-
1301 2138 2466 2925 4095 6028 7955
8469 9576 9594
5th Prize Rs.100/-
0559 0580 1928 3497 3637 5198 5479
6403 7886 8332
6th Prize Rs.50/-
0028 1832 3116 4477 5831 7811 8820
0123 1887 3136 4619 5937 7821 8871
0155 1902 3158 4681 6291 7892 8928
0263 1953 3175 4756 6591 8070 8971
0279 2121 3194 4766 6621 8119 9046
0350 2205 3197 4788 6650 8183 9229
0829 2236 3607 4866 6866 8204 9283
0952 2515 3714 4940 6924 8211 9293
0977 2549 3857 5004 7057 8257 9657
1008 2603 3889 5305 7143 8274 9921
1220 2691 4130 5471 7187 8477
1299 2692 4167 5484 7315 8482
1337 2753 4300 5541 7561 8490
1440 2895 4419 5564 7584 8779
1655 3040 4440 5779 7669 8807

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:18/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 778826
2nd Prize Rs.7000/- 57704
3rd Prize Rs.3500/-
29318 50515 53330 53792 57754
66090 66308 71629 91210 98751
4th Prize Rs.200/-
0454 2417 4315 4334 6200 6537 6690
7469 8882 9789
5th Prize Rs.100/-
0725 0841 1192 1361 2127 3662 5234
7115 7501 9425
6th Prize Rs.50/-
0161 1528 2864 4614 6373 7491 8938
0224 1555 2909 4615 6381 7505 9050
0267 1588 2964 4928 6484 7513 9286
0450 1826 3193 4954 6570 7584 9364
0569 1957 3429 5166 6591 7712 9536
0630 1971 3576 5269 6618 7804 9565
0776 2051 3799 5306 6663 7884 9650
0797 2097 3838 5450 6734 7920 9663
0854 2241 3949 5453 6938 8014 9888
0969 2281 4053 5758 6960 8042 9924
1030 2297 4249 6007 7055 8085
1041 2364 4371 6093 7071 8433
1224 2578 4398 6098 7136 8443
1455 2757 4581 6249 7137 8830
1523 2821 4585 6361 7341 8834

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 783894
2nd Prize Rs.7000/- 18037
3rd Prize Rs.3500/-
01049 01561 11521 13428 14805
21461 30700 58538 72406 93581
4th Prize Rs.200/-
0994 1234 2052 2141 3735 5076 5278
5802 7116 7359
5th Prize Rs.100/-
0019 0812 1959 4547 5251 6127 6921
7486 8837 9588
6th Prize Rs.50/-
0038 1437 2940 4345 5445 7636 8801
0052 1685 3158 4425 5592 7661 8856
0174 1779 3212 4445 5625 7912 9166
0372 1804 3328 4564 5647 7926 9262
0377 1848 3337 4632 6077 8063 9267
0492 1899 3388 4657 6100 8084 9494
0656 2276 3431 4717 6269 8111 9502
0764 2491 3492 4875 6428 8127 9628
0945 2508 3809 4905 6460 8248 9944
1003 2513 3850 4906 6499 8409 9996
1013 2655 3972 4969 6808 8496
1161 2727 4120 5101 6813 8524
1215 2772 4127 5228 6866 8612
1298 2852 4140 5276 7234 8694
1395 2924 4253 5304 7271 8754

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:18/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 342435
2nd Prize Rs.7000/- 84213
3rd Prize Rs.3500/-
12626 18872 29393 32273 48834
58532 63365 68380 72036 86814
4th Prize Rs.200/-
0058 0646 2385 2968 3992 4975 6322
7259 7888 8398
5th Prize Rs.100/-
0030 2702 3127 4396 5790 6731 6956
7711 8128 8395
6th Prize Rs.50/-
0110 1435 2409 4732 6841 8048 9208
0124 1514 2415 4832 6889 8207 9270
0301 1599 2660 4900 7018 8232 9301
0317 1610 2976 5068 7062 8435 9439
0331 1627 3125 5115 7081 8442 9528
0420 1647 3421 5158 7111 8468 9553
0440 1700 3720 5272 7244 8572 9593
0565 1809 3809 5545 7350 8635 9673
0582 1906 3815 5606 7444 8648 9715
0909 2000 3857 5861 7494 8775 9836
1065 2014 3952 6013 7660 8854
1108 2111 4151 6266 7787 8858
1204 2118 4190 6420 7792 8893
1232 2284 4568 6756 7891 9049
1431 2401 4693 6783 8046 9148

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 867631
2nd Prize Rs.7000/- 95529
3rd Prize Rs.3500/-
01610 09840 17036 17969 33948
35823 41445 43276 83653 98802
4th Prize Rs.200/-
0214 3473 7832 8162 8423 8431 8502
9060 9088 9914
5th Prize Rs.100/-
0423 1518 1834 2640 3771 3789 4285
5465 6785 7162
6th Prize Rs.50/-
0130 1951 3666 4769 6307 8118 9180
0137 2112 3730 4837 6324 8134 9289
0206 2177 3903 4857 6350 8179 9393
0238 2215 3992 4860 6490 8307 9441
0269 2354 3994 4887 6763 8335 9457
0420 2488 3997 5095 6868 8336 9479
0465 2495 4065 5176 6887 8341 9560
0468 2641 4092 5517 7072 8382 9763
0859 2874 4125 5621 7239 8413 9947
0931 3044 4217 5751 7248 8555 9984
0947 3185 4237 5954 7322 8617
1060 3197 4284 6009 7529 8622
1357 3279 4322 6170 7657 8692
1358 3401 4518 6186 7670 9024
1416 3611 4690 6223 8055 9101

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:18/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 522292
2nd Prize Rs.7000/- 41878
3rd Prize Rs.3500/-
09987 24509 39296 45310 47775
61627 62507 68125 74930 91474
4th Prize Rs.200/-
0810 2198 4242 4584 5520 6347 6600
6610 8477 8767
5th Prize Rs.100/-
0022 0907 1386 1760 1848 3502 4164
4669 7177 8057
6th Prize Rs.50/-
0121 2024 3344 4615 6167 7697 8888
0286 2038 3597 4833 6222 7742 8908
0328 2158 3640 4866 6248 7805 8920
0534 2213 3843 4875 6267 7882 9025
0653 2248 3853 5106 6413 8025 9155
0816 2289 3871 5279 6433 8107 9294
0892 2361 3928 5416 6575 8117 9312
0952 2410 3976 5524 6865 8135 9374
1272 2443 3996 5551 6953 8138 9600
1363 2601 4169 5658 7048 8202 9814
1401 2817 4191 5790 7128 8230
1511 2974 4194 5797 7349 8261
1690 3034 4288 5923 7410 8331
1775 3108 4575 5949 7527 8546
1955 3251 4576 5970 7637 8879

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 378465
2nd Prize Rs.7000/- 17499
3rd Prize Rs.3500/-
39263 47153 50820 57631 58635
63004 68618 76161 83091 97296
4th Prize Rs.200/-
0625 1037 2423 2539 3200 4349 5409
5758 7523 8633
5th Prize Rs.100/-
0304 2411 4004 4050 4834 5653 6213
7482 7812 8366
6th Prize Rs.50/-
0354 2371 4043 4840 5604 7176 8799
0375 2466 4098 5047 5741 7417 9071
0458 2614 4162 5076 5759 7477 9329
0616 2635 4168 5122 5918 7726 9413
0892 2734 4197 5131 5959 7733 9415
0907 2751 4383 5152 5990 7734 9497
1236 2975 4451 5295 6236 7862 9726
1337 3044 4475 5352 6282 7925 9783
1361 3067 4487 5359 6285 8164 9815
1649 3169 4503 5388 6299 8467 9889
1825 3373 4550 5404 6368 8499
1983 3457 4567 5460 6883 8540
2322 3664 4568 5504 6984 8678
2348 3776 4645 5530 7085 8762
2359 3986 4710 5560 7088 8767

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:18/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 732718
2nd Prize Rs.7000/- 55328
3rd Prize Rs.3500/-
02780 03114 51546 54503 58333
72248 85502 94600 95061 99344
4th Prize Rs.200/-
1930 2944 3933 3985 4954 6445 8257
8271 8313 9443
5th Prize Rs.100/-
0345 1876 3811 4951 5183 6202 6788
7455 8750 8987
6th Prize Rs.50/-
0213 1772 2602 4304 5375 7410 9168
0442 1873 2687 4378 5621 7440 9381
0472 1903 2711 4436 5771 7642 9570
0721 1949 3014 4589 5812 7998 9594
1031 1960 3018 4654 6164 8020 9733
1168 1962 3041 4700 6197 8074 9864
1245 1972 3082 4729 6255 8077 9867
1283 2111 3171 4861 6502 8125 9889
1404 2145 3259 4919 6551 8383 9946
1416 2154 3524 4988 6572 8567 9987
1489 2318 3551 5029 6815 8577
1596 2458 3595 5030 6831 8594
1601 2487 3696 5078 7021 8878
1615 2565 3757 5166 7211 8920
1711 2587 4303 5252 7240 8946

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 243684
2nd Prize Rs.7000/- 73571
3rd Prize Rs.3500/-
11835 18525 19233 39670 41266
58891 61040 62387 68397 83958
4th Prize Rs.200/-
1578 2104 2356 4136 6093 6436 9041
9143 9182 9354
5th Prize Rs.100/-
2771 3286 4007 4205 5048 6376 6484
6806 8057 8986
6th Prize Rs.50/-
0002 1129 3026 4056 5754 6963 8832
0167 1332 3071 4104 5870 7045 8900
0215 1383 3076 4109 5900 7207 9105
0253 1620 3104 4360 5997 7224 9160
0256 1665 3182 4512 6021 7278 9195
0296 2078 3325 4551 6183 7365 9301
0533 2096 3489 4615 6263 7508 9466
0554 2130 3495 4771 6297 7914 9510
0650 2556 3536 4798 6340 8054 9627
0717 2625 3692 4949 6480 8211 9864
0725 2689 3722 5017 6617 8497
0739 2718 3812 5157 6823 8741
0918 2802 3882 5192 6883 8757
0958 2828 3908 5202 6893 8763
0976 2830 4016 5702 6894 8791

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:18/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 169237
2nd Prize Rs.7000/- 26489
3rd Prize Rs.3500/-
15659 19563 29576 39452 46721
54839 57963 77456 84034 94636
4th Prize Rs.200/-
0914 1286 1425 3056 4593 4665 5723
6753 7174 7713
5th Prize Rs.100/-
1434 2664 4080 5031 6562 7610 7818
7912 9197 9631
6th Prize Rs.50/-
0140 1870 3068 5080 6387 7962 9049
0191 1894 3286 5084 6550 7975 9075
0248 1927 3518 5189 6767 8119 9308
0266 1970 3635 5270 6941 8259 9348
0296 2127 3711 5729 6952 8342 9383
0817 2160 3837 5758 7110 8458 9606
0849 2405 4118 5878 7253 8465 9794
1031 2442 4169 5885 7320 8659 9803
1115 2644 4385 5897 7409 8695 9822
1177 2736 4517 6004 7535 8740 9945
1322 2749 4617 6038 7554 8768
1351 2794 4662 6066 7677 8843
1364 2893 4663 6091 7691 8849
1447 2949 4955 6159 7807 8863
1561 3015 4980 6197 7808 9017

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 479379
2nd Prize Rs.7000/- 49675
3rd Prize Rs.3500/-
18306 25769 35781 38560 52849
60932 73534 86986 92342 94635
4th Prize Rs.200/-
1549 3980 5010 5547 5860 7433 7849
7858 7877 8901
5th Prize Rs.100/-
0705 1484 1689 1808 3542 3625 4030
4168 4317 9770
6th Prize Rs.50/-
0012 1118 2457 3554 5356 7211 8412
0015 1334 2461 3690 5411 7410 8489
0293 1368 2669 3779 5476 7476 8662
0312 1436 2740 3798 5605 7518 8735
0355 1529 2754 3804 5811 7540 8749
0491 1597 2968 3933 5898 7550 8846
0511 1729 2987 4035 6109 7609 8875
0556 1804 3033 4054 6311 7693 9155
0629 1845 3115 4093 6363 7747 9644
0680 1894 3199 4134 6430 7762 9802
0748 2150 3224 4522 6499 8121
0830 2210 3313 4567 6671 8142
0838 2227 3346 4705 6763 8169
0977 2323 3366 4758 6877 8218
1041 2432 3435 5248 7108 8385



# టిఎస్‌పిఎస్సీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## రద్దయిన పరీక్షలను తక్షణమే నిర్వహించాలి

## వెంటనే కొత్త బోర్డు ఏర్పాటు చేయాలి

### గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఈటల, బిజెపి నేతలు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌ను బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కోరారు. శనివారం బిజెపి బృందం గవర్నర్‌ను కలిసి టిఎస్‌పిఎస్సీ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కెసిఆర్ విద్యార్థుల కళ్లలో మట్టి కొట్టారన్నారు. ఒక్కో విద్యార్థి కోచింగ్ సెంటర్‌లో లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నారన్నారు. తెలంగాణలో నాలుగు పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని, బిఆర్‌ఎస్ ప్రభుత్వ పనితనం ఏవిధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇది కావాలని చేశారా? లేదంటే యాదృచ్ఛికంగా జరిగిందా అన్న విషయాన్ని సిఎంకెసిఆర్ స్పష్టం చేయాలన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, కమిటీ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత బోర్డు స్థానంలో కొత్త బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. పేపర్ లీకేజీపై సిఎం కెసిఆర్ సమీక్ష నిర్వహించడం లేదని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రద్దయిన పరీక్షలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. యువత తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. మరోవైపు టిఎస్‌పిఎస్సీ లీకేజీ వ్యవహారంపై బిఆర్‌ఎస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు.

**పేపర్ లీకేజీ కేసు సిబిఐకి అప్పగించాలి: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్**

బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ శనివారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌ను, అలాగే మొత్తం బాడీని తొలగించి కేసును సిబిఐకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం రాజ్‌భవన్ బయట మీడియాతో మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాలన జరిగేవరకు ,నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్లుగా ఎలా నియమిస్తారని పేపర్ లీకేజీ కేసులో ఖచ్చితంగా కెసిఆర్ కుటుంబసభ్యుల హస్తం ఉందని ఆరోపించారు. సిట్ ముఖ్యమంత్రి కనుసన్నల్లో పనిచేస్తుదని శంకరలక్ష్మీతో సహా కేసులో భాగస్వాములైన వారందరినీ అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

---

# బిజెపి హస్తముంటే ఎందుకు అరెస్టు చేయడం లేదు?

- మున్సిపల్, ఐటి శాఖ తప్పిదాలకు జనం బలైపోతుంటే మంత్రిపై చర్యలు ఏవి?
- మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చాను: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ కేసులో బిజెపి హస్తముందంటూ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ఘాటుగా స్పందించారు. పేపర్ లీకేజీలో బిజెపి హస్తముంటే ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నది మీరే కదా? మేం అడుగుతున్నాము, పేపర్ లీకేజీలో ఐటి శాఖ తప్పిదాలు ఉన్నాయని, అందుకే భర్తరఫ్ చేయాలని అడుతున్నామన్నారు. మీరు నిజంగా తప్పు చేయకపోతే సిట్టింగ్ జడ్జితో ఎందుకు విచారణ జరిపించడం లేదన్నారు. బిఆర్‌ఎస్‌లో తనకు నచ్చని వాళ్లు తప్పు చేస్తే మెడలు పెట్టి గెంటివేసే కెసిఆర్ తన కొడుకు తప్పు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. శనివారం మహిళా కమిషన్ కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్‌కుమార్ కమిషన్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. నా స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. మహిళా కమిషన్ గౌరవ ప్రదమైన సంస్థ అని, బిజెపి మహిళలను గౌరవించే పార్టీ, మహిళా కమిషన్ పిలవగానే రాష్ట్ర అధ్యక్షుడిని వెళితే ప్రజల్లోకి మంచి సంకేతాలు వెళతాయనే ఉద్దేశ్యంతోనే వచ్చానన్నారు. వాళ్లు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, తెలంగాణలోని సామెతను మాత్రమే ప్రస్తావిస్తూ చెప్పానే తప్ప, నాకు మరో ఉద్దేశ్యం లేదన్నారు. బండి సంజయ్‌కు కామన్‌సెన్స్ లేదంటూ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ఎవరికి కామన్‌సెన్స్ ఉందో ఎవరికి లేదో ప్రజలకు తెలుసు అన్నారు. పరీక్ష సక్రమంగా నిర్వహించే తెలివిలేనోడు కామన్‌సెన్స్ గురించి మాట్లాడుతున్నాడు అన్నారు. ఎవరి నిర్వాకం వల్ల ఇంటర్మీడియట్ పిల్లలు ఎందుకు చనిపోయారు? ధరణి వల్ల లక్షల మంది రైతులు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు. మీ పార్టీలో వేరే వాళ్లు తప్పు చేస్తే మీ అయ్య మెడలు పట్టి నెట్టేసేవాళ్లు కదా? మరి నీ విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. టిఎస్‌పిఎస్సీ రాజ్యాంగ బద్ధ సంస్థ అని అంటున్నారు, మరి ఇడి, సిబిఐ రాజ్యాంగబద్ధ సంస్థలు కాదా? నీకు నచ్చితే, చెప్పినట్లు వినేవి మాత్రమే రాజ్యాంగబద్ధ సంస్థలా? లేకుంటే బిజెపి సంస్థలైతాయా? 30 లక్షల మంది జీవితాలను నాశనం చేసిన మీరు కనీసం వాళ్లకు భరోసా కల్పించే ప్రయత్నం చేయకుండా గాలికొదిలేసి లిక్కర్ క్వీన్‌ను కాపాడుకునేందుకు ఢిల్లీకి పోయి మాట్లాడుతున్నాడన్నారు. పేపర్ లీకేజీలో బిజెపి హస్తముందని ఆరోపిస్తున్న వాళ్లు ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు. టిఎస్‌పిఎస్సీ బోర్డు ఎందుకు పనికిరాకుండా పోయింది. దాంతో ఇక ఏం పనుంది? బోర్డును రద్దు చేసే అధికారం సిఎంకు లేదని అంటున్నారు. రద్దు చేసే అధికారంలో ఎవరికుందో వాళ్లకు లెటర్ ఎందుకు రాయడం లేదన్నారు.



**మహిళా కమిషన్ సీరియస్ అయిందంటూ ప్రచారం అవాస్తవం**

తనపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయిందంటూ మీడియాలో, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజానికి మంచి జరిగే విషయాలు లీక్ ఇస్తే తప్పులేదు అన్నారు. కాని అందుకు భిన్నగా ప్రెస్టేజ్ దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులకు తాను లిఖిత పూర్తకంగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. నా స్టేట్‌మెంట్ మహిళా కమిషన్ రికార్డు చేసిందన్నారు.

---

# ఎన్ఎండిసి కొత్త సిఎండి శ్రీధర్

## సింగరేణి నుండి బదలీ

## పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ కమిటీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండిగా పనిచేస్తున్న నడిమట్ల శ్రీధర్ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి)కి కొత్త సిఎండిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఢిల్లీలో శనివారం జరిగిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ కమిటీ (పీఈఎస్‌సీ) సమావేశంలో వీటికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. దేశంలోనే అతిపెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తి, ఎగుమతిదారులకు నాయకత్వం వహించేందుకు ఏడుగురు సీనియర్ ఐఏఎస్‌లు పోటీపడ్డారు. సిఎండి పదవికి ఎన్ఎండిసి ఫైనాన్షియల్ డైరక్టర్ అమితవ్ ముఖర్జీ, ఎంటిఐఎల్ డైరక్టర్ ఉషాసింగ్, ఇదే సంస్థలో ఫైనాన్స్ డైరక్టర్ రాకేష్ తుమేనీ, బిఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ సోనీ, రైల్ వికాస్ నిగమ్ ఇడి సరోజ్‌కాంతపత్ర, ఇండియన్ రైల్వేస్ స్టోర్స్ సర్వీస్ హైయ్యర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ అశోక్‌కుమార్ వర్మ పేర్లను పరిశీలించిన సెలక్షన్ కమిటీ చివరకు శ్రీధర్‌ను ఎంపిక చేసింది. కాగా ఎన్ఎండిసి ఛైర్మన్ సుమిత్ దేబ్ గత నెల 28వ తేదీన పదవీ విరమణ చేయడంతో ఈ ఎంపిక తప్పనిసరి అయింది. ఎన్ఎండిసిలో ఫంక్షన్ డైరక్టర్ (ఫైనాన్స్)గా పనిచేస్తున్న అమితవ ముఖర్జీకి సిఎండిగా ఇప్పటి వరకూ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సింగరేణిలో చేరడానికి ముందు శ్రీధర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రి సబ్ కలెక్టర్‌గాను, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) ప్రాజెక్టుకు అధికారిగాను, కాకినాడ ఓడరేవుల డైరక్టర్, అనంతపురం, కృష్ణా, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టరుగాను పనిచేశారు. అలాగే మూడు సంవత్సరాల మూడు నెలల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిగా కూడా పనిచేశారు. తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీధర్ అదే రాష్ట్రానికి చెందిన వారు. సివిల్ అడ్మినిస్ట్రేటర్‌గా గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు, మైనింగ్ రంగంలో అపారమైన అనుభవాన్ని కలిగి ఉన్నారు. 2015 సంవత్సరంలో సింగరేణి కాలరీస్ సిఎండిగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. కేంద్ర యాజమాన్యంలోని బొగ్గు మైనింగ్ కార్పొరేషన్ అయిన సింగరేణి తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ యాజమాన్యంలో ఉంది. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్న 49 శాతం యాజమాన్యం ద్వారా కంపెనీని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి అభివృద్ధిలో దూసుకుపోతోంది. ప్రస్తుతం 45 గనులను నిర్వహిస్తున్న సింగరేణి అనేక ఆవిష్కరణలు, తెలంగాణలోని 6 జిల్లాల్లో 20 ఓపెన్ కాస్ట్, మరో 25 భూగర్భ గనులుతో సింగరేణి గణనీయమైన వృద్ధి సాధించింది. అలాగే సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని జైపూర్‌లో 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది, జైపూర్ పవర్ ప్లాంట్‌లో మరో 800 మెగావాట్ల యూనిట్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉంది. బొగ్గు గనుల ప్రాంతాలలో దాని క్యాప్టివ్ ఉపయోగం కోసం 300 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కోసం ప్రణాళికను సిద్ధం చేసింది.

---

# సిఎం కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

## గన్‌పార్కు వద్ద టిజెఎస్ చీఫ్ కోదండరాం మౌనదీక్ష



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు టిజెఎస్ ఆధ్వర్యంలో గన్‌పార్కు వద్ద మౌన దీక్షను చేపట్టారు. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేయాల న్నారు. ప్రశ్నాపత్రం లీకేజీలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీని వెనుక ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందని ఆరోపించారు. వెంటనే సిఎం కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన ప్రశ్న పత్రం లీకుల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని, అవకతవకలకు పాల్పడి అభ్యర్థుల మనోవేదనకు కారణమైన పేపర్ లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విశ్వేశ్వరరరావు, నేతలు ధర్మార్జున్, భైరి రమేష్, మల్లయ్య, శ్రీదర్, వినోద్‌కుమార్, తుల్జారెడ్డి, దేశపాక శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## ఢిల్లీ మద్యం కుంభకోణం..

# మాగుంట రాఘవ రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఎపి వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి జ్యుడిషీయల్ రిమాండును సిబిఐ స్పెషల్ కోర్టు మరోమారు పొడిగించింది. గత ఫిబ్రవరి నెల 10న రాఘవరెడ్డిని ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి రిమాడులో ఉన్న రాఘవరెడ్డిని పది రోజులుగా ఇడి అధికారులు తమ కస్టడీలో తీసుకుని విచారించడం విదితమే. ఈ గడువు శనివారంతో ముగియడంతో ఇడి అధికారులు ఆయనను సిబిఐ స్పెషల్ కోర్టులో హాజరు పరిచి జ్యుడిషీయల్ రిమాండును పొడిగించాలని కోరారు. దీంతో ఇడి అధికారుల విన్నపాన్ని మన్నించిన సిబిఐ స్పెషల్ కోర్టు రాఘవ రిమాండును ఈ నెల 28వ తేదీ వరకు పొడిగించింది. ఈ సందర్భంగా ఇడి అధికారులు సిబిఐ స్పెషల్ కోర్టుకు లిక్కర్ స్కాంలో వెలుగుచూసిన అంశాలను నివేదిం చారు. ఈ కేసులో రాఘవరెడ్డి పాత్ర ఉందని తమకు ఆధారాలు లభించా యని, ముఖ్యంగా సౌత్‌గ్రూప్‌లో రాఘవరెడ్డి ముఖ్య భూమిక వహించినట్లు తేలిందని ఇడి అధికారులు తెలిపారు.

**మాగుంట శ్రీనివాసులురెడ్డి గైర్హాజర్**

ఇదిలా ఉండగా ఇదే కేసులో వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఇడి తాఖీదులు జారీచేసి శనివారం విచారణకు రావాలని కోరగా ఆయన హాజరుకాలేదు. శనివారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలని ఈ నెల 16న ఇడి అధికారులు శ్రీనివాసులురెడ్డికి నోటీసులు జారీ చేయడం విది తమే. అయితే సాయంత్రం ఆరుగంటల వరకు ఆయన రాలేదు. దీనిపై ఇడి అధికారులకు శ్రీనివాసులురెడ్డి ఎలాంటి సమాచారం అందించలేదు. శ్రీని వాసులురెడ్డి ఢిల్లీలో ఉన్నప్పటికీ విచారణకు హాజరుకాలేదని తెలిసింది. కాగా ఇదే కేసులో శనివారం గోరంట్ల బుచ్చిబాబు, అరుణ్ రామచంద్ర పిళ్లైలను ఈడీ అధికారులు నాలుగుగంటలకుపైగా విచారించారని సమాచారం. వీరిద్దరు ఈడీ కస్టడీలోనే వుండడం తెలిసిందే.

---

# అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ సంకల్పం

## కంటి వెలుగులో 80.67 లక్షల మందికి పరీక్షలు



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 80,67,243 మందికి కంటి పరీక్షలు చేశారు. దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి 13,70,296 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందజేశారు. ప్రభుత్వ వైద్యంతో పేద మధ్యతరగతి కుటుంబాలకు వేలాది రూపాయలు ఆదా అవుతున్నాయని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో నిరంతర పర్యవేక్షణ రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లను సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలను నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించింది. ప్రతి మంగళవారం ఈ కేంద్రాల్లో మహిళలకు పరీక్షలను నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 8 విభాగాల్లో పరీక్షలను చేస్తున్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్,క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మోనోపాజ్ మేనేజ్‌మెంట్, లైగింక వ్యాధులు, శరీర బరువు అంశాలు పరీక్షించనున్నారు. మహిళల్లో ఉన్న పోషకాహార లోపం నివారణకు క్లినిక్‌లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నారు. మహిళా క్లినిక్‌ల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, అనుమానితులకు లక్షణాలు ఉన్న వారికి ప్రాథమిక పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ జరిగిన పక్షంలో రిఫర్ చేసి చికిత్స అందించడం కూడా జరుగుతుంది. మహిళా క్లినిక్‌కు వచ్చే పేషంట్ల వివరాలు ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. ఆరోగ్య మహిళల నుంచి వచ్చే కేసుల కోసం రిఫరల్ ఆసుపత్రులలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు.

---

# జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

## వందశాతం మురుగుశుద్ధి దిశగా హైదరాబాద్

### ప్రశంసించిన కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** జలమండలికి మరో అవార్డు వరించింది. వాటర్ డైజెస్ట్ అనే సంస్థ అంతర్జాతీయ మ్యాగజైన్ 2022-23 సంవత్సరానికి 65 కేటగిరిల్లో నిర్వహించిన వరల్డ్ వాటరన అవార్డులో జలమండలి గవర్నమెంట్ కేటగిరిలో ఉత్తమ ఎస్టీపి అవార్డు లభించింది.ఈ అవార్డును జలమండలి ప్రాజెక్టు డైరక్టర్ శ్రీధర్‌బాబు ప్రధాన కార్యాలయంలోని ఎండి చాంబర్‌లో ఎండి దానకిశోర్ శనివారం అందజేశారు. ఈ అవార్డు రావడంపై ఎండి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండి దానకిషోర్ మాట్లాడుతూ నగరంలో అందరికి తాగునీరు అందించడంతో పాటు ఉత్పన్నమయ్యే మురుగును శుద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇందుకోసం సిఎం కెసిఆర్ పురపాలక మంత్రి కెటిఆర్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.

శుక్రవారం రోజు ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్రజల్ మంత్రి గజేంద్రషెకావత్ జలమండలి ప్రాజెక్టు డైరక్టర్ శ్రీధర్‌బాబుకు అవార్డు బహుకరించడంతోపాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశంలోనే వంద శాతం మురుగునీటిని శుద్ధి చేస్తున్న నగరంగా హైదరాబాద్ పయనిస్తుందని కొనియాడారు. నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందని, నీటిని వృధా చేస్తే సకల ప్రాణులకు నష్టం కలిగిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇజ్రయెల్ ఇండియా రాయబారి నోర్ గిలోన్ మట్లాడుతూ ఇజ్రాయిల్ దేశంలో 95శాతం మంది ప్రజలు నీటిని పొదుపుగా వాడతారన్నారు. రాబోయే రోజుల్లో నీటి సంక్షోభం రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు పొదుపు సూత్రానికిన పాటించాల్సిన అవసరం ఉందన్నారు. యునెస్కో, కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ డైజెస్ట్ మ్యాగజైన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో నీటి నిర్వహణకు సంబందించిన పలు ప్రభుత్వ శాఖలు, కార్పోరేట్ సంస్థలు పాల్గొన్నారు. సర్క్యులర్ ఎకానమీ అనే పద్ధతి ద్వారా ఇక్కడి శుద్ధి చేసిన మురుగు నీటిని మొక్కల పెంపకానికి, ప్రభుత్వ రంగంలో నిర్మాణాలకు వాడుతుంటారు. పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలు తమ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కల పెంపకానికి, మిగితా అవసరాలకు ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసిన నీటిని వాడుతున్నారు. నీటిలో మిగిలిపోయిన గట్టి పదార్థాలను బయోగ్యాస్ ఉత్పత్తి వాడుతున్నారు.

---

# తిరుమలకు రాష్ట్రం నుండి ప్రత్యేక బస్సులు

## ఆర్టీసీ ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తిరుమలకు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక ఆర్టీసీసర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తిరుమలకు ప్రత్యేక బస్సులను ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకూ ఈ ఎనిమిది నెలల్లో 1,14,565 భక్తులను తీసుకెళ్లినట్లు చెప్పారు. తిరుమలలో భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ద్వారా సులభంగా దర్శనం చేసుకోవాలని సూచించారు.

---

# రాజశేఖర్, ప్రవీణ్‌లతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు

## పోలీసు కస్టడీకి తొమ్మిది మంది నిందితులు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అరెస్టయిన తొమ్మిది మంది నిందితులను ఈ కేసును విచారి స్తున్న సిట్ అధికారులు శనివారం నాడు ఆరు రోజుల కస్టడీ నిమిత్తం తమ అదుపులోకి తీసుకున్నారు. ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు అనంతరం వీరిని నేరుగా ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆ తరువాత హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయానికి తర లించారు. ఇందులో ప్రధాన నిందితులైన టిఎస్‌పిఎస్‌సిలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తూ సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అట్ల రాజశేఖర్, కార్యదర్శి వద్ద పిఏగా వున్న ప్రవీణ్‌లను సిట్ బృందం మధ్యాహ్నం నాంపల్లిలో గల టిఎస్‌పిఎస్‌సి కార్యాలయానికి తరలించింది. అక్కడ రాజశేఖర్, ప్రవీణ్‌లు ఎలా నేరానికి పాల్పడ్డారనే దానిపై సిట్ అధికారులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. దాదాపు నాలుగు గంటల పాటు రాజశేఖర్, ప్రవీణ్‌లను సిట్ అధికారులు టిఎస్‌పిఎస్‌సి కార్యాలయంలోని పలు వి భాగాలకు తీసుకువెళ్లి నేరం చేసిన సమయంలో ఎలా వ్యవహరించారో మరోసారి అలాగే చేయించి, వాటిని పరిశీలన చేశారు. టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి పేషీలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకరలక్ష్మీ కంప్యూటర్‌ను వీరిద్దరు హ్యాక్ చేసి అక్కడి నుంచి ఎఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం, గ్రూప్ వన పరీక్షా పత్రం, టౌన్ ప్లానింగ్ పరీక్షా పత్రంతో పాటు మరో రెండు పరీక్షా ప్రశ్నా పత్రాలను కాజేయడం తెలిసిందే. ఈ ప్రశ్నా పత్రాలను ఏ విధంగా కాజేశారనే దానిపై సిట్ అధికారులు రాజశేఖర్, ప్రవీణ్‌లతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయించారు. ఈ సందర్భంగా శంకరలక్ష్మీ సమక్షంలో ఆమె కంప్యూటర్‌ను ఏ విధంగా హ్యాక్ చేశారనే దానిపై సిట్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. టిఎస్‌పిఎస్‌సిలో రాజశేఖర్, ప్రవీణ్‌లు ఏ కంప్యూటర్‌లను వాడరనే దానిపైనా సిట్ బృందం పరిశీలన చేసింది. అనంతరం ఈ కంప్యూ టర్లను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రక్రియను సిట్ అధికారులు వీడియో తీసినట్లు సమాచారం. టిఎస్‌పిఎస్‌సిలో కంప్యూటర్ల పర్యవేక్షణ ఎలా వుం దనే దానిని సిసిఎస్ సైబర్ క్రైం డిసిపి స్నేహ మెహ్రా నేతృత్వంలోని ప్రత్యేక బృందం పరిశీలించింది. రాజశేఖర్, ప్రవీణ్‌లు ఐపి అడ్రస్ మార్చి ఇతరుల కంప్యూటర్ల లోకి ఎలా చొరబడ్డారనే దానిపై సిట్ బృందం వివరాలు సేకరించింది. కాగా టిఎస్‌పిఎస్‌సిలో సిట్ బృందం విచారణను నగర అదనపు కొత్వాల్ (క్రైం అండ్ సిట్) ఏ. ఆర్ శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షించారు. సాయంత్రం నాలుగు గంటల తరువాత రాజశేఖర్, ప్రవీణ్‌లను సిట్ అధికారులు టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం నుంచి బయట కు తీసుకువచ్చి సిట్ కార్యాలయానికి తరలించారు. మరోవైపు ఈ కేసులో కీలకంగా వున్న మరో నిందితురాలు రేణుకను మరో సిట్ బృందం హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయంలో విచారించింది. ఈ సందర్భంగా ప్రవీణ్‌తో రేణుకకు ఎంతకాలంగా పరిచయం వుందనే దానిపై సిట్ దృష్టిసారించి ఆమెను ప్రశ్నలు అడిగినట్లు స మాచారం. రేణుక కేవలం ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రమే లీక్ చేసిందా...? లేదా మరేవైనా పరీక్షల ప్రశ్నా పత్రాలను కూడా ప్రవీణ్ నుంచి కొనుగోలు చేసి వాటిచేత దం దా చేసిందా...? అనే అంశాలపైనా సిట్ బృందం విచారించింది. ఈ సందర్భంగా రేణుక నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని రాబట్టినట్లు సమాచారం. ఈ స మాచారం ఆధారంగా ఆదివారం నాడు రేణుక సమక్షంలో ప్రవీణ్, రాజశేఖర్‌లను వుంచి మరోదఫా విచారించే అవకాశాలున్నాయి.

**సిట్ విచారణలో వెలుగుచూసిన వివరాలు ఇవి..**

ఇదిలా ఉండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో కీలక నిందితులుగా వున్న రాజశేఖర్, ప్రవీణ్‌లు ఒక పథకం ప్రకారం గ్రూప్ 1 మెయిన్స్, ఎఈ, టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్‌తో పాటు మొత్తం ఐదు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నలను కాజేసినట్లు సిట్ విచారణలో తేలడం తెలిసిందే. రాజశేఖర్ తన పెన్ డ్రైవ్‌ను ఉపయోగి ంచి వీటిని కాజేశాడని సిట్ తేల్చడం విదితమే. ఇందుకోసం టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకర లక్ష్మీ అనే ఉద్యోగి కంప్యూటర్‌ను హ్యాక్ చేసి, ఆ తరువాత ఆ కంప్యూటర్ పాస్ వర్డ్‌ను తస్కరించి అందులో నుంచి ఐదు పరీక్షల ప్రశ్నలను గత ఫిబ్రవరి నెల 27వ తేదీ కన్నా ముందుగానే డౌన్‌లోడ్ చే సుకున్నట్లు సిట్ విచారణలో తేలింది. మొదట శంకర లక్ష్మీ కంప్యూటర్ పాస్ వర్డ్‌ను ఆమె టేబుల్‌పై వున్న లాంగ్ బుక్ నుంచి దొంగిలించినట్లు రాజశేఖర్ చెప్పగా, తాను కంప్యూటర్ పాస్ వర్డ్‌ను ఎలాంటి లాంగ్ బుక్‌పై రాసి వుంచలేదని శంకర లక్ష్మీ చెప్పిందని సిట్ తేల్చింది.

ఇందులో మొదట ఎఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని ప్రవీణ్ తనతో చాలా కాలంగా సన్నిహితంగా వున్న రేణుకకు పది లక్షల రూపాయలకు విక్రయించాడని సిట్ తేల్చింది. ఈ ప్రశ్నా పత్రాన్ని రేణుక తన బం ధువులైన ఇద్దరు యువకులకు 20 లక్షల రూపాయలకు అమ్మి 13.5 లక్షల రూపాయలకు అమ్మినట్లు ప్రవీణ్‌కు అబద్ధం చెప్పినట్లు సిట్ తేల్చింది.

ఎఇ పరీక్షకు సంబ ంధించిన ప్రశ్నా పత్రాన్ని కేవలం ఇద్దరికే తాను విక్రయించినట్లు రేణుక చెబుతున్నా ఆమె చెబుతున్నదాంట్లో నిజం లేదని, మరికొందరికి విక్రయించిందని సిట్ అధికా రులు భావిస్తున్నారు. దీంతో పాటు మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను కూడా రేణుక, ప్రవీణ్ నుంచి కొనుగోలు చేసి, వాటిని తనకు తెలిసిన వారికి విక్రయించి వుంటుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. దీనిపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే వీలుంది.

---


తెలంగాణ ప్రభుత్వం

పురపాలక సంఘ కార్యాలయం :: అలంపూరు, జోగులాంబ గద్వాల :: జిల్లా

C1/ 35 /2023, తేది: 18.03.2023 (2023-2024) సంవత్సరమునకు

తై బజారు బహిరంగ వేలం ప్రకటన

తేది: 28.03.2023, రోజున ఉ.10.30 గం॥లకు పురపాలక సంఘం కార్యాలయములో 2023-2024 సంవత్సరమునకు (01.04.2023 నుండి 31.03.2024)గాను తైబజారు బహిరంగ వేలం వేయబడును. వేలము పాట యందు పాల్గొనువారు **తేది: 18.03.2023 నుండి తేది: 27.03.2023** వరకు **ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల** వరకు వేలం నిబంధనల ప్రకారం డి.డి.ల ద్వారా డిపాజిట్లు దరఖాస్తుతోపాటు సమర్పించవలెను. తేది: **27.03.2023 సా.5.00 గం.ల** తర్వాత వచ్చిన డిపాజిట్లు స్వీకరించబడవు మరియు క్రింద కనబరచిన ధరావత్తు సొమ్ము ఏదైనా జాతీయ బ్యాంకు ద్వారా డి.డి. రూపంలో కమిషనర్, పురపాలక సంఘం, అలంపూరు గారి పేరున జమచేసి అలంపూరు పురపాలక సంఘం నందు డి.డి. సమర్పించి ప్రవేశ పత్రమును పొందవలయును. 1) వివరములు: తైబజారు, సాల్వెన్సి సర్టిఫికెట్ లేక నగదు డిపాజిట్లు: 3,00,000, ధరావత్తు సొమ్ము: 50,000, ఆఫ్ సెట్ ప్రైజ్: -. గమనిక: పురపాలక సంఘము నిర్ణయించిన ధరల పట్టికకు అనుగుణంగా వసూళ్లు చేయవలెను. ఇది వరకు వేలములో పాల్గొని పురపాలక సంఘమునకు బాకి ఉన్న వారు వేలంలో పాల్గొనుటకు అనర్హులు. అలంపూరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా చేరిన ఇమాంపూరు, అలంపూరు పట్టణ పరిధిలో కలిగి ఉన్నవని గమనించి వేలం పాటలో పాల్గొనగలరు. ప్రస్తుతము వేలము పాటలో పాల్గొనువారు అలంపూరు పురపాలక సంఘమునకు, ఇంటి పన్ను, నీటి పన్ను మరియు ఏ ఇతర బకాయిలు ఉండరాదు. ఈ వేలములో పాల్గొనువారు అలంపూరు మునిసిపాలిటీ పరిధికి చెందినవారై ఉండవలెయును. తహశీలార్ అలంపూరు మండలము గారిచే 2023 సం॥కాలంలో జారీ చేయబడిన సాల్వెన్సి సర్టిఫికెట్ తైబజారుకు **రూ.3,00,000/-లు** ఉండవలెను లేక సాల్వెన్సి సర్టిఫికెట్‌కు సమానమైన నగదు డిపాజిట్ చేయవలెను. రూ.500/-లు రుసుము చెల్లించి వేలము దరఖాస్తు ఫారం మరియు నియమ నిబంధనలు ఆఫీస్ నందు పొందగలరు. తైబజారు గేటుకు సంబంధించిన టికెట్ బుక్కులను సదరు గుత్తేదారుడే సమకూర్చుకొనవలెను. వేలము పాటలో గెలుపొందిన వారు 1/4వ వంతు డి.డి. రూపంలో కమిషనర్ పురపాలక సంఘం అలంపూరు గారి పేరున (7) రోజులలో చెల్లించి రిజిస్ట్రేషన్/అగ్రిమెంట్ చేసుకొనవలెను. మిగిలిన వేలము సొమ్మునకు సంబంధించి 9 మాసములకు సమాన వాయిదాల ప్రకారము 9 పోస్ట్ డేటెడ్ చెక్కులు అగ్రిమెంట్‌తోపాటు సమర్పించవలెను. ఈ విధంగా చేయని యెడల ధరావత్తు సొమ్ము జప్తు చేస్తూ తిరిగి వేలం వేయబడును. ఆ తదుపరి మాత్రమే సంత రుసుము వసూలు చేయవలెను. లేని యెడల ధరావత్తు సొమ్ము జప్తు చేసి తిరిగి వేలం వేయబడును. వేలం పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుని డిపాజిట్ మినహాయించి, మిగిలినవారి డిపాజిట్ వాపసు ఇవ్వబడును. తైబజార్ వేలము యొక్క పూర్తి నిబంధనలు దరఖాస్తు ఫారంలో ఆఫీసు యందు పొందగలరు. ఇట్టి వేలము పాటను ఏ కారణము చూపకుండానే రద్దు చేయుటకు దిగువ సంతకం అధికారికి కలదు.

DIPR.No.13421-PP/CL/Advt/1/2022-23, తేది: 18.03.2023 సం/- కమిషనర్, పురపాలక సంఘము, అలంపూరు

# ప్రశ్నపత్రాల లీకేజీతో నిరుద్యోగుల ఆందోళన..

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయి. పోటీ పరీక్షలను నిర్వహించే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షా ప్రశ్నాపత్రాలే లీక్ కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. కట్టుదిట్టమైన భద్రత, రక్షణ మధ్య ఉండాల్సిన టీఎస్‌పీఎస్సీ కార్యాలయం.. అందులో నుంచే ప్రశ్నాపత్రాలు లీక్ కావడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాన్ఫిడిన్షియల్‌గా ఉండాల్సిన ప్రశ్నపత్రాలు లీక్‌కావడంతో కమిషన్ ఛైర్మన్‌పై అందరి దృష్టి ఉంది. ప్రశ్నాపత్రాలు లీకయ్యాయి అంటే ఛైర్మన్‌కు తెలియకుండా జరగదనే అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతుంది. ప్రశ్నపత్రాలను ఫైనల్ చేసేది.. ప్రింటింగ్‌కు ఇచ్చే అధికారం కేవలం కమిషన్ ఛైర్మన్‌కు మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో ఛైర్మన్‌కు తెలియకుండా జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు చెబుతున్నారు. ఇంత జరిగినా కమిషన్ ఛైర్మన్ తన పదవి రాజీనామా చేయక పోవడంపై రాజకీయ పార్టీల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తూ.. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీకేజ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న సుమారు 30 నుంచి 40లక్షల మంది నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కష్టపడి చదివిన వారు పేపర్ లీకేజ్‌పై మరింత మండిపడుతున్నారు. ఎవరో చేసిన తప్పుకు తాము ఎందుకు బాధ్యులం కావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అత్యున్నత పరీక్ష గ్రూప్-1. గ్రూప్-1 ద్వారా ఆర్‌డీవో, డీఎస్‌సీ వంటి ఉన్నత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి తెలంగాణ స్టేటన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం జూన్ 2, 2014లో ఏర్పాటు కాగా.. అనంతరం ఆగస్టు 8, 2014లో టీఎస్‌పీఎస్‌సీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 43ను జారీ చేశారు. అనంతరం టీఎస్‌పీఎస్‌సీకి ఛైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులు ఉంటారని అందుకు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)గా ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఎస్‌పీఎస్‌సీని ఏర్పాటు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ఏర్పాటు అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపడుతోంది. ప్రధానంగా గ్రూప్స్ ఉద్యోగాలను కేవలం టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నిర్వహించను




న్నారు. అందులో భాగంగా మొదటి టీఎస్‌పీఎస్‌సీ కమిటీ గ్రూప్-2 పరీక్షతోపాటు ఇతర ఉద్యోగాల భర్తీని చేపట్టింది. తరువాత టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థికశాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1, 2, 3, 4 నోటఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వ హణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్‌సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యో గులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్‌సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సం బంధించిన ప్రశ్నపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూడా టీఎస్‌పీఎస్‌సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది. దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. సిట్ అధికారుల విచారణలో ప్రవీణ్ వ్యవహారం మొత్తం బయటపడింది. తన స్నేహితురాలు రేణుక అభ్యర్తన మేరకు మిత్రుడు రాజశేఖర్‌తో కలసి ఏఈ ప్రశ్నాపత్రం తస్కరించి ఇచ్చానని పోలీసులకు చెప్పాడు. కమిషన్ కార్యాలయంలోని ఒక ఉద్యోగి యూజర్ ఐడి, పాస్‌వర్డ్ దొంగిలించి దాని ద్వారా ఫిబ్రవరిలో ప్రశ్నపత్రాలకు సంబంధించిన ఫోల్డర్‌ను 4 పెన్‌డ్రైవ్‌లలో కాఫీ చేసినట్టు పోలీసులకు చెప్పాడు. కానీ అక్టోబరులోనే మొత్తం ప్రశ్నపత్రాలను తస్కరించినట్టు సిట్ అధికారుల దర్యాప్తులో వెల్లడయింది. అక్టోబర్ 16న గ్రూప్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షను నిందితుడు ప్రవీణ్ కూడా రాయడం.. అతనికి103 మార్కులు రావడంతో అనుమానాలు బలపడ్డాయి. ఈ అనుమానంతో సిట్ ఇంకా లోతుగా విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్రవీణ్, రాజశేఖర్‌లు అక్టోబర్ నుంచే కమిషన్‌కు చెందిన కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌ను తమ అధీనంలోకి తెచ్చుకున్నట్టు తేలింది. పోలీసుల దర్యా ప్తును తప్పుదారి పట్టించడానికి పెన్‌డ్రైవ్ నాటకం ఆడినట్టు తేలింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు జరిగిన 7 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను నిందితులు బయటకు తెచ్చి ఉంటారని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఇలా బయటికి తీసుకొచ్చిన ప్రశ్నాపత్రాల్లో ఏ ప్రశ్నపత్రాలను ఇతరులకు ఇచ్చారనేది లోతుగా దర్యాప్తు చేపట్టాల్సి ఉంటుంది. అందులో భాగంగా గ్రూప్-1కి సంబంధించి 100 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులను సిట్ అధికారులు పిలిచి విచారించాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ●

గ్రూప్-1 పరీక్ష కాకుండా మిగిలిన 6 పరీక్షలు రాసి ఎక్కువ మార్కులు వచ్చిన వారిలో ఎవరితోనైనా ప్రవీణ్ గానీ, రాజశేఖర్‌గానీ మాట్లాడారా? అనే కోణంలోనూ సిట్ అధికా రులు దర్యాప్తు జరుపుతున్నారు. ఎక్కువ మార్కులు వచ్చి.. ప్రవీణ్ నుంచి లేదా రాజశేఖర్ నుంచి ఫోన్లు వెళ్లిన వారిని సిట్ అధికారులు పిలిచి విచారణ జరిపించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రవీణ్, రాజశేఖర్‌లకు సంబంధించిన ఫోన్ డాటాను గత అక్టోబర్ నుంచి వారి ఫోన్లకు సంబంధించిన ఇన్‌కమింగ్.. ఔట్‌గోయింగ్ కాల్స్‌పై ప్రధానంగా దృష్టి సారించి సిట్ అధికారులు విచారణను జరపనున్నారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ అనంతరం టీఎస్‌పీఎస్‌సీ ఏఈ పరీక్షల కోసం జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 16-2022 పరీక్షను రద్దు చేస్తున్నట్టు ఈ నెల 15న ప్రకటించింది. సిట్ ప్రాథమిక నివేదిక అనంతరం టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షల్లో భాగంగా గతేడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసింది. దాంతోపాటు ఈ ఏడాది జనవరి 22న నిర్వహించిన ఏఈఈ పోస్టుల కోసం జారీ చేసిన నోటిపికేషన్ నంబర్ 12-2022ను అలాగే అకౌంట్స్ ఆఫీసర్ల నియామకం కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 26న నిర్వహించిన నోటిఫికేషన్ నంబర్ 8-2022 ను రద్దు చేస్తునట్టు ప్రకటిం చింది. మొత్తంగా టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన 7 పరీక్షల్లో 4 పరీక్షలను రద్దు చేసింది. అంటే ఈ 4 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ అంగీకరించినట్టుగా భావించాల్సి ఉంటుంది. ఇవి కాకుండా ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీవో, సూపర్‌వైజర్ గ్రేడ్-2 పరీక్షలకు సంబంధించి ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్‌సీ ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు. సిట్ అధికారుల పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం వీటిపై కమిషన్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# 'సంక్షేమ' రగడ

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటక, మహారాష్ట్ర మధ్య సరిహద్దు తగాదాలు శ్రుతిమించి సాగుతున్నట్లు కనిపిస్తోంది. తమకు న్యాయం జరగడం లేదంటూ కర్ణాటకలో కలుస్తామని మహారాష్ట్రలోని కొన్ని జిల్లాల వారు అంటుండగా అదేమాట కర్ణాటకలోని కొన్ని జిల్లాల వారు కూడా అంటూ మహారాష్ట్రలో కలుస్తామని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కర్ణాటకకు ఇది పెద్ద తలనొప్పిగా తయారవుతున్నదనే చెప్పాలి. మహారాష్ట్ర సరిహద్దు జిల్లాలైన షోలాపూర్, సంగ్లిలోని పలు తాలూకా పంచాయతులు, గ్రామ పంచాయతులలోని ప్రజలు తాము కర్ణాటకలో కలవాలని కోరుకుంటున్నారనీ, అందుకు తీర్మానాలు కూడా చేస్తున్నారనీ, తమకు మహారాష్ట్రలో తగిన న్యాయం జరగడం లేదనేది వారి ప్రధాన ఆరోపణ అనీకర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మయ్ తాజాగా చేసిన ఓ ప్రకటన రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ చిచ్చును రగిలిస్తోంది. దానికి ముందు, వెనుక కొన్ని కారణాలున్నాయి. బొమ్మయ్ ఈ ప్రకటన చేయడానికి రెండు వారాల ముందు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా ఇటువంటిదే మరో ప్రకటన చేశారు. దక్షిణ కర్ణాటకలో ఉన్న 865 మరాఠీ మాట్లాడే గ్రామాల వారు తమను మహారాష్ట్రలో విలీనం చేయవలసిందిగా కోరుతున్నారనీ, పలువురు నేతల నుంచి కూడా తనకు విజ్ఞప్తులు అందాయనీ షిండే అనడం పెద్ద చర్చకే దారితీసింది. వారిద్దరు సరిహద్దుల గురించి ప్రస్తావించడం ఇదే మొదటిసారికాదు. రెండు రాష్ట్రాల మధ్య కొన్ని దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యపై గతంలో ఎన్నోఘర్షణలు కూడా జరిగాయి. గతంలోని ముఖ్యమంత్రులు కూడా సందర్భం వచ్చినప్పుడల్లా ఇదే సమస్యను ప్రస్తావించేవారు. అయినా దానికి ఎలాంటి పరిష్కారం లభించకపోవడంతో అది రావణ కాష్ఠంలా రగులుతూనే ఉంటోంది. సరిహద్దు గ్రామాల ప్రజల మధ్య నీటి తగాదాలు చాలా కాలం నుంచే ఉన్నాయి. వాటికి తోడు సంక్షేమ పథకాలు కూడా ఇప్పుడు కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నట్లు కనిపిస్తోంది. మహారాష్ట్రను ఆనుకొని ఉన్న కర్ణాటకలోని గ్రామాలలో కూడా తమ కొత్త ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలని షిండేప్రభుత్వం ఇటీవల తీసుకొన్న నిర్ణయం కూడా పొగలు, సెగలు రగిలిస్తోంది. సరిహద్దులలోని 865గ్రామాలప్రజల కోసం, 'మహాత్మాజ్యోతిబా పూలే జన ఆరోగ్య యోజన' పథకానికి మరో54కోట్లు కేటాయిస్తున్నట్లు షిండే ఆప్రకటనలో తెలిపారు. అంటే అదనంగా కేటాయించే ఈ 54కోట్లు ఆ 865గ్రామాల ప్రజల బీమా సౌకర్యానికి వినియోగిస్తారన్నమాట. ఒక రాష్ట్రం సరిహద్దు గ్రామాల ప్రజల కోసం, తన భూ



బొమ్మయ్

భాగంలోకి రాని ప్రజల కోసం అంత పెద్దమొత్తం కేటాయించడం కూడా ఆలోచించవలసిన విషయమే. 'మా ప్రాంతంలోని ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేయడానికి వారెవరు? అమిత్‌షా సమక్షంలో గతంలో కుదిరిన ఒప్పందానికి విరుద్ధంగా షిండే వ్యవహరిస్తున్నారు. ఈ తగాదానుఅమిత్‌షాకే నివేదిస్తా'నంటూ బొమ్మయ్ సవాల్ విసరడంతో ఇప్పుడు ఉభయ రాష్ట్రాల మధ్య ఇది కూడా చర్చనీయాంశంగా మారింది. 'ఆప్రాంతంలోని పలుతాలూకా, గ్రామపంచాయతులు చేసిన తీర్మానాలు ఉన్నాయి. తమను కర్ణాటకలో కలపలసిందిగా వారు ఆ తీర్మానాల్లో డిమాండ్ చేస్తున్నారు. ఈపరిస్థితిలో మహారాష్ట్ర ప్రభుత్వం కర్ణాటకలో వారి పథకాలు అమలు చేయడమేమిటి?అని బొమ్మయ్ ప్రశ్నిస్తున్నారు. ఈతగవు ఇలా ముదిరితే ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. గత డిసెంబర్‌లో ఇద్దరు ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటుచేసి, వారిమధ్య రాజీకుదర్చడానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పెద్దప్రయత్నమేచేశారు. ఆ సమావేశంలో బొమ్మయ్, షిండే స్థూలంగా ఒక ఒప్పం దానికి కూడా వచ్చారు. సరిహద్దు వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణలో ఉన్నందున, ఆ న్యాయస్థానం తీర్పు వెలువరించేదాకా ఇద్దరు సిఎంలు రెచ్చగొట్టే ప్రకటనలేవీ చేసుకోరాదని అమిత్‌షా ఒప్పందం కుదిర్చారు. కానీ మహారాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని కర్ణాటకలో కూడా అమలు చేయడానికి ప్రయత్నించడంతో రెండువైపుల నుంచి మళ్లీ సూటిపోటి ప్రకటనలు మొదలై వివాదాన్ని మరింతజటిలం చేస్తున్నాయి. కర్ణాటకలో బిజెపిప్రభుత్వం ఉండగా, మహారాష్ట్రలో బిజెపి మద్దతు ఇస్తున్న శివసేన చీలిక వర్గం ప్రభుత్వం అధికారంలో ఉంది. అంటే రెండు రాష్ట్రాలలోను ఉన్నది బిజెపి ప్రభుత్వమే. ఒకేపార్టీ ప్రభుత్వం రెండు రాష్ట్రాలలోఉన్నా ఇటువంటి జటిలసమస్యలకు పరిష్కారం లభించకపోవడమేఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెండు రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదం 1957నుంచి కొనసాగుతోంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన సందర్భంగా అనేక ఇతర రాష్ట్రాలమధ్య సరిహద్దు సమస్యలు తలెత్తినట్లే కర్ణాటక-మహారాష్ట్ర మధ్యకూడా మొదలయ్యాయి. అయితే రెండు రాష్ట్రాల మధ్య ఒకేపార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు సమస్య సద్దు మణిగినా, రెండు వేర్వేరు ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు మళ్లీ తెరపైకి వస్తోంది. కానీ ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోను బిజెపి ప్రభుత్వమే ఉన్నా వివాదాలు ముదురుపాకానపడడం అందరికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 1967నాటిమహాజన్ కమిషన్ నివేదిక ప్రకారం సరిహద్దు పంపకాలు జరిగినా, రెండురాష్ట్రాలు కూడా కొన్నిప్రాంతాల విషయంలో ఇంకా తగవులాడుకొంటూనే ఉన్నాయి. మిగిలిన అంశలు ఎలాఉన్నా, డిసెంబర్‌లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఇద్దరు సిఎంలు నిగ్రహం పాటించి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకుండా ఉండాలి. అలాగే మహారాష్ట్ర పథకం కర్ణాటకలో అమలు చేయడం కూడా సముచితం కాదనేచెప్పాలి. ఎన్నికలు వస్తున్న వేళ, బొమ్మయ్ కూడా ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో మెలగడమేమంచిదనిపిస్తుంది. షిండేలో కొంచెం ఆవేశం పాలుఎక్కువ. అయినా ఆయన కూడా వాస్తవ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలి. ●

# బ్యాంకింగ్ సంక్షోభాన్ని గుర్తుచేసిన 'ఎస్వీబి'!

అమెరికా

**గన్ని మోహన్**

పెట్టుబడులు, నిధుల పంపిణీ, రుణదాతలుగా అమెరికాలోని అంతర్జాతీయ బ్యాంకులు ముందంజలో ఉంటాయన్న సంగతి తెలిసిందే. రానురాను ఈవారంలో ప్రముఖ బ్యాంకులుమూతపడటం ఆదేశంలోని బ్యాంకింగ్ రంగ సంక్షోభాన్ని గుర్తుచేస్తున్నాయి. అమెరికాలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటయిన సిలికాన్ వ్యాలీబ్యాంక్ ఈవారంలోనే మూతపడింది. మరో పెద్దబ్యాంకు సిగ్నేచర్‌బ్యాంకు కూడా ఆకస్మికంగా మూతపడింది. బ్యాంకింగ్ నియంత్రణసంస్థ రంగంలోకి దిగి బ్యాంకు కార్యకలాపాలను నిలిపివేయాలన్న ఆదేశాలతో ఇపుడు ఇన్వెస్టర్లు, బ్యాంకులో ఉన్న ఖాతాదారులు ఆందోళనకు లోనయ్యారు. వెంటవెంటనే తమతమ ఖాతాలనుంచి విత్‌డ్రాలు చేసుకునేందుకు తంటాలు పడ్డారు. ఇపుడు అదే కోవలోకి స్విట్జర్లాండ్ కేంద్రంగా అత్యంత పురాతనమైన ఇన్వెస్టర్‌బ్యాంకు కూడా మూతపడుతున్నట్లు ఆందోళన వెల్లువెత్తుతోంది. 50దేశాలకుపైగా ఈ బ్యాంకులు తమతమ సేవలను అందిస్తున్నాయి. జ్యూరిచ్ కేంద్రంగా ఉన్న క్రెడిట్‌స్యూసీ కూడా అదే దారిలోకి వస్తోందని బ్యాంకింగ్ రంగ నిపుణులు సందేహాలు వ్యక్తంచేస్తున్నారు. జ్యూరిచ్‌బ్యాంకు సంగతి పక్కనపెడితే అమెరికాలోని రెండు అతిపెద్ద బ్యాంకులు మూతపడటం చూస్తే బ్యాంకింగ్‌రంగం దివాలా అంచున కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. సిలికాన్‌వ్యాలీ బ్యాంకు అయితే శాంటాక్లారాలో సుమారు 40 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఇపుడున్న లెక్కలప్రకారంచూస్తే ఈ బ్యాంకుకు 17లక్షలకోట్లమేర సంపద ఉన్నట్లు కూడా చెపుతున్నారు. అయినా కూడా తగినంత ఆదాయవనరులు లేకపోవడంతో రుణభారం పెరిగింది. అందువల్లనే ఎస్వీబి బ్యాంకును బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ తన పరిధిలోకి తీసుకుంది. ఎక్కువగా టెక్నాలజీ, స్టార్టప్‌లకు రుణాలిచ్చింది. రికవరీలుకష్టం కావడంతో బ్యాంకు నష్టాలుపెరిగాయి. భవిష్యత్తులో మరింతగా కొనసాగవచ్చన్న బ్యాంకు ప్రకటనతోనే బ్యాంకుషేర్లు 60శాతానికిపైగా పడిపోవడంతో ఇన్వెస్టర్లు, ఖాతాదారులను కలవరపరిచింది. 16వ అతిపెద్ద బ్యాంకుగా నిలిచిన ఎస్వీబికి 2.25 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. అమెరికా బాండ్స్ విక్రయం వల్ల వచ్చిననష్టాలను పూడ్చడానికి షేర్లను విక్రయిస్తామని చెప్పినా కస్టమర్లల్లో భయాలు తగ్గలేదు. ఎనిమిదివేల మందికిపైగా ఉద్యోగులున్న ఈ బ్యాంకు దశాబ్దకాలంలోనే భారీగా వృద్ధిచెందింది. అదేస్థాయిలో ఇపుడు పతనమైంది. స్టార్టప్‌లకు ఎక్కువ రుణపరపతిని అందచేసిన ఎస్వీబి తిరిగి రాబట్టుకోవడంలో విఫలమైంది. వడ్డీరేట్లు కూడా వేగంగాపెరుగుతుండటంతో బాండ్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావాలుపడుతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ద్రవ్యోల్బణం కట్టడి కోసం వడ్డీరేట్లనుపెంచాయి. రేట్లు పెరిగినవెంటనే బాండ్ల పోర్టుఫోలియో విలువలు తగ్గిపోయాయి. అందువల్లనే ఇపుడు ఎస్వీబి కూడా తన షేర్లను తనఖాపెట్టడం లేదా విక్రయించి అయినా సరే ఖాతాదారులకు సర్దుబాటు




ఎస్వీబి

చేస్తామని ప్రకటించింది. బ్యాంకుకు వచ్చిన డిపాజిట్లతో పెట్టుబడులు పెట్టడం, తిరిగి ఆపెట్టుబడులు నష్టాలను తీసుకురావడంవల్లనే బ్యాంకు దివాలా తీసిందన్నది నిర్వివాదాంశం. వాస్తవానికి అమెరికాలో లేమాన్‌బ్రదర్స్ సంక్షోభం తర్వాత బ్యాంకింగ్‌రంగంపరంగా అతిపెద్ద సంక్షోభం అనే చెప్పాలి. 2008 ఆర్థికసంక్షోభంతర్వాత అమెరికాలో దివాలాతీసిన అతిపెద్ద బ్యాంకు ఎస్వీబి అనిచెప్పాలి. వెంచర్‌క్యాపిటల్ సంస్థలకు బ్యాంకింగ్ సేవలు విస్తృతంగా అందించింది. 1550 మందికంటే ఎక్కువమంది ముఖ్య ఖాతాదారులున్నారు. నష్టాలకు మూలకారణంగా ఎస్వీబీ ఇతర బ్యాంకుల తరహాలోనే అమెరికా ట్రెజరీ బాండ్లలోపెట్టుబడులు పెట్టింది. వడ్డీరేట్లు తక్కువగా ఉన్నంతకాలం లాభాలే వచ్చాయి. ద్రవ్యోల్బణం మాటున వడ్డీరేట్లుపెరగడంతో బ్యాంకు ఇపుడు కష్టాల్లోపడింది. బాండ్ల విక్రయం వల్ల వచ్చిన నష్టాలను పూడ్చేందుకు బ్యాంకు షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. దీనితో కస్టమర్లు, ఇన్వెస్టర్లు భయాందోళనలకు గురయ్యారు. వడ్డీరేట్లు పెరగడంతో స్టార్టప్‌లకు ప్రైవేటురంగం రుణసాయం అందడంకష్టం అయింది. కస్టమర్లు బ్యాంకునుంచి సొమ్ములు వాపస్ తీసుకున్నారు. దీనితో బ్యాంకు మరిన్ని కష్టాలు ఎదుర్కొనడం మొదలైంది. షేర్లు అమ్మితీర్చేద్దామనుకున్నా ఈ అమ్మకంలో 1.8 బిలియన్ డాలర్లు నష్టం వచ్చిందని బ్యాంకు స్వయంగాప్రకటించింది. ఈనెల మొదటి వారాంతానికే బ్యాంకు నిల్వలు నెగిటివ్‌స్థాయికి చేరాయి. అమెరికాలోని వెంచర్ క్యాపిటలిస్టులు ఆందోళన చెందడంవల్లనే బ్యాంకుకు ఈపరిస్థితి వచ్చిందని చివరికి మూతపడిందని బ్యాంకింగ్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఇపుడు ఇదే తరహాలో సిగ్నేచర్ బ్యాంకు సైతంమూతపడింది. ఇదికూడా అమెరికాలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటి అనిచెప్పాలి. అంచనాలకు మించి రుణాలివ్వడం, వివిధరంగాల్లో డిపాజిట్లను పెట్టుబడులుగా తరలించడం వంటివాటితో ఈబ్యాంకులు అనుకోని నష్టాలు ఎదుర్కొంటున్నాయి. భారత్‌లోని సుమారు 25 స్టార్టప్‌లకు ఎస్వీబి లాంటి బ్యాంకులు రుణాలు అందించాయి. ఇక్కడ ఖాతాలు తెరవడం, డిపాజిట్లు చేయడం వంటివికూడా కొంతజరిగిందని అంచనా. భారత్ స్టార్టప్‌లకు జపాన్, సింగపూర్, అమెరికాల నుంచి నిధులు వస్తాయి. పెట్టుబడి ఖాతా ఎస్వీబిలోఉంటే స్టార్టప్‌ఖాతా కూడా అక్కడే ఉండటం వల్ల సులువుగా నిధులు సేకరించే మిషతో అక్కడ ఖాతాలు తెరిచాయి. కేవలం పాస్‌పోర్టుసాయంతో ఆ బ్యాంకులో ఖాతాలు తెరిచే సౌలభ్యంఉంది. ఈస్టార్టప్‌లన్ని ఎస్వీబి పరిస్థితితో ఇపుడు అయోమయంలో పడ్డాయి. ఈ నష్టాలనుంచి కోలుకోడానికి అటు బ్యాంకులకు ఇటు కస్టమర్లకు కొన్నేళ్లు పట్టవచ్చు. పైగా షేర్ల అమ్మకంతో నష్టాలు పూడ్చుకోవచ్చని భావించినా తగినంతగా గిట్టుబాటు కాకపోవడంతో అమెరికాలోని అతిపెద్ద బ్యాంకులు ఇపుడు సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

# రైతుల ఆశలు నెరవేర్చని ఏపి వ్యవసాయ బడ్జెట్

**బొల్లిముంత సాంబశివరావు**

వైసీపీ ప్రభుత్వం 2023-24 వార్షిక రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ అంచనా 2,79,279 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం 2,28,540 కోట్లు. మూలధనం 31,061 కోట్లు. రెవెన్యూలోటు 22,316 కోట్లు, ద్రవ్యలోటు 54,587 కోట్లు. పూర్తిబడ్జెట్ అమలు జరగాలంటే 50 కోట్లకుపైగా కొత్త అప్పులు చేయాలి. బడ్జెట్‌ని ప్రవేశపెడుతూ సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన అంగాలు వ్యవసాయ, పారిశ్రామిక రంగం. ప్రజల ఆర్థికాభివృద్ధి వీటిపై ఆధారపడిఉంది. ఈ రంగాలను రాష్ట్ర బడ్జెట్ చిన్నచూపు చూసింది. సంక్షేమ పథకాల చుట్టూ బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. బడ్జెట్‌లో వ్యవసాయం, దాని అనుబంధరంగాలకు 41,436.29 కోట్లు కేటాయించారు. ఇది గత బడ్జెట్ కేటాయింపు కన్నా 1,616.49 కోట్లు తక్కువ. ఇందులో కూడా వ్యవసాయానికి 11,384.48 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని గమనిస్తే సేద్యానికన్నా, సేద్యేతర కోళ్లఫారాలకు, శీతల గిడ్డంగులకు, ట్రాక్టర్ల కొనుగోళ్లకు బడ్జెట్ కేటాయింపులు ఎక్కువ. సంపన్న వర్గాలు ఈ బడ్జెట్ ద్వారా ప్రయోజనం పొందుతారు. వ్యవసాయానికి తక్కువ కేటాయించి, వ్యవసాయరంగం అత్యధిక ప్రాధాన్యత కలదని, ఆ రంగాన్ని వై.యస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ పథకం, వైఎస్ఆర్ పంటల బీమా పథకం, సున్నా వడ్డీకే పంట రుణాలు, ఇన్‌పుడ్ సబ్సిడీ, ధరల స్థిరీకరణ నిధి, రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన ఎరువులు, రైతుల నుంచి పంటల కొనుగోళ్లు మొదలైన పథకాలతో ఆదుకుంటున్నామని, ఇది రైతాంగ ప్రభుత్వమని వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చాలా గొప్పలు చెప్పారు. వైయస్ఆర్ రైతు భరోసా, సిఎం కిసాన్ పథకం ద్వారా మూడు దఫాలుగా 13,500 రూపాయలు ముందస్తు పంట పెట్టుబడి కోసం రైతుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయి. ఈ సహాయం ద్వారా రైతాంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేసుకుంటున్నాయి. ప్రతి సంవత్సరం ఎరువులు, విత్తనాల పురుగు మందులు, డీజిల్ ధరల పెరుగుదల గమనిస్తేపంట ముందస్తు పెట్టుబడి వలన రైతాంగానికి చేకూరిన ప్రయోజనం ఏమీలేదు. ఒక్క ఎరువులపైనే గత సంవత్సరంలో 50 కేజీల ఎరువుల బస్తాపై ఎనిమిది వందల రూపాయల వరకు ధర పెరిగింది. పంట ముందస్తు పెట్టుబడి ఒకేసారి ఇవ్వకపోవడం కూడా రైతాంగానికి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతున్నది. ఇంత గొప్పగా చెప్పుకుంటున్న ఈ పథకానికి కేటాయింపులు పెంచకపోవడం, రాష్ట్రం ఇచ్చే మొత్తాన్ని 3,900 నుంచి 4020 కోట్లకు నామమాత్రంగా పెంచడం, రైతుల ఎడల వైసీపీ ప్రభుత్వ కపట ప్రేమకు అద్దం పడుతున్నది. రైతాంగం పండించే పంటలకు న్యాయమైన ధరలుకల్పించి, వాటి కొనుగోలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తే, అది రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. రైతాంగం కోరుకునేది కూడా అదే. వైసీపీ ప్రభుత్వానికి రైతాంగం ఎడల ప్రేమ ఉంటే కేంద్రప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరకు అదనంగా ప్రోత్సాహక ధరను ప్రకటించాలి. చాలా రాష్ట్రాలు ఆ పని చేస్తున్నాయి. అలాంటి చర్య తీసుకోకుండా రైతు భరోసా పథకం పేరుతో రైతాంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు చేస్తుంది. బహిరంగ మార్కెట్‌లో ధరలు పడిపోకుండా చూసేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసినట్లు వైసీపీప్రభుత్వం ప్రకటించింది. అందుకు మూడువేల కోట్లను కేటాయించింది. దాని ద్వారా పంటలకు కనీస ధరలు లభించేలా చేస్తామని ప్రకటించింది. గత రెండేళ్లలో బహిరంగ మార్కెట్లో ధాన్యం, మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర లభించక రైతాంగం అతి తక్కువ ధరకే వ్యాపారు లకు అమ్ముకోవాల్సి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో ధరల స్థిరీకరణ నిధిలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ధరల స్థిరీకరణ అలంకారప్రాయంగా మిగిలింది. ఈ బడ్జెట్‌లో కూడా పథకానికి నిధిని



ఏమాత్రం పెంచకుండా మూడువేల కోట్లను ప్రతిపాదించారు. ఈ మొత్తం ఏ మాత్రం రైతుల ప్రయో జనాలు కాపాడలేవు. ఈ మేరకు కూడా అమలు చేస్తుందనే నమ్మకం లేదు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు విపత్తుల నిధిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇందు కోసం గత సంవత్సరం 200 కోట్లు కేటాయిం చింది. ఈ సంవత్సరం ఏమాత్రం పెంచకుండా అంతే మొత్తాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి, చీడపీడల వలన రైతులు వేలాది కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. అందుకు అనుగుణంగా రైతులకు పరిహారం అందటం లేదు. నష్టాన్ని లెక్కించే విధానమే లోపభూయిష్టంగా ఉంది. దాని ఫలితంగా రైతులకు నామమాత్రపు పరిహారం పొందుతున్నారు. ఇది కూడా చాలా మంది రైతులకు అందటం లేదు. వైయస్ఆర్ ఫసల్ పంటల బీమా ద్వారా నష్టపోయిన రైతులు పరిహారం పొందే విధంగా బీమా కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తం చెల్లిస్తామని చెప్పింది. అందుకోసం ఈ బడ్జెట్‌లో 1600 కోట్లు ప్రతిపాదించింది. గత వార్షిక బడ్జెట్ కన్నా 2,802.04 కోట్లు తక్కువ. దీన్ని గమనిస్తే ప్రీమియం చెల్లింపును తగ్గించుకుని రైతులపై భారం మోపనున్నదని అర్థమవుతున్నది. మోడీ ప్రభుత్వం కూడా ప్రీమియం కేటాయింపు మొత్తాన్ని తగ్గించి రైతులపైనే భారం వేసేందుకు సిద్ధమైంది. కేంద్రం బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తున్నది. అసలు పంటల బీమా పథకం రైతుల ప్రయోజనాల పేరుతో దేశ, విదేశీ బీమా కంపెనీల లాభాల కోసం, రైతులకు, బ్యాంకులు ఇచ్చే రుణాలకు గ్యారంటీ కోసం ప్రవేశపెట్టిందే. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణ కోసం 1,212 కోట్లు కేటాయించింది. ఇది రైతాంగ ప్రయోజనాల కోసం కాదు. బడా వ్యాపారస్తుల యంత్రాల మార్కెట్ల కోసం కేటాయింపు మాత్రమే. రాష్ట్రంలో అవసరానికి మించి వ్యవసాయ యాంత్రీకరణ ఉపాధికి ప్రమాదంగా మారి గ్రామీణ పేదరికాన్ని పెంచుతుంది. రైతాంగానికి ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు సంస్థాగత రుణాలు చాలా తక్కువగా అందుతున్నాయి. 27 శాతం మించి రైతులకు రుణాలు ఇవ్వ లేదు. సున్న వడ్డీ రుణాలు ఆర్భాట ప్రచారమే తప్ప ఆచరణలో అందుతున్నది కొద్దిమంది రైతులకే. అందుకు కేటాయించినదే నిదర్శనం. బ్యాంకులు ఇచ్చే రుణాల్లో భూస్వాములు, సంపన్న వర్గాలే అత్యధికంగా పొందుతున్నారు. అత్యధిక మంది రైతులు వడ్డీల వ్యాపారులనే ఆశ్రయిస్తున్నారు. ఎంతో ప్రాధాన్యత గల నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించింది 11,085 కోట్లు కాగా, గత కేటాయింపు కన్నా 200 కోట్లు తక్కువ. నీటి పారుదల రంగానికి వైసీపీ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా! ఈ మొత్తంతో పూర్తి కావాల్సిన మరమ్మతులు చేయాల్సిన పోలవరం, గోదావరి డెల్టా, పులిచింతల, తెలుగుగంగ, గాలేరు-నగరి, కండలేరు, వంశధార ఫేజ్-2, హంద్రీనీవా, కండలేరు ఎత్తిపోతల పథకం, తోటపల్లి మొదలైన ప్రాజెక్టులు ఎలా పూర్తి అవుతాయి. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 40 రోజులకు మించి పనులు లభించడం లేదు. కూలీలకు నెలల తరబడి కూలీ డబ్బులు అందటం లేదు. కేంద్రం ఇచ్చే డబ్బులు కూడా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారు. పనుల కల్పనలో, వేతన చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కులాల పేరుతో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లు ఆ కులాల్లో ఉన్న పేదల ప్రయోజనాల కన్నా వాటి ద్వారా తనకు అనుకూలమైన వారిని పదవుల్లో నియమించి రాజకీయ ప్రయోజనం పొందేందుకే కులాల పేరుతో పేదలను విడదీయటమే. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మొత్తాన్ని ఏ ప్రభుత్వం పూర్తిగా ఎప్పుడూ వారి కోసం ఖర్చు చేయలేదు. వారి నిధులు దారి మళ్లించబడుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పారిశ్రామిక విధానం రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలమైనది కాదు. వ్యవసాయ ఆధారిత ప్రజల అవసరాలను తీర్చే పరిశ్రమల ఏర్పాటు కాకుండా బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణమైన పరిశ్రమలు ఏర్పాటు చుట్టూ వైసీపీ ప్రభుత్వం తిరుగుతున్నది. వైజాగ్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమల, పెట్టుబడుల సదస్సు అందులో భాగమే. పరిశ్రమల పేరుతో భూములు, నీరు, ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ రైతాంగ వ్యతిరేక, ప్రజావ్యతిరేకమైంది. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 843, మృతి నలుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,94,349


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 843 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,94,349కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,58,161 మంది కోలుకోగా 5389 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,39,252కి చేరగా, 79,89,796 మంది వరకు కోలుకున్నారు.1,48,427మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,32,110కి చేరింది. అందులో 67,58,852మంది కోలుకున్నారు.71,593మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,75,254కి చేరింది.అందులో 40,34,353 మంది కోలుకున్నారు.40,317 మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,464కి చేరింది.అందులో 35,57,110 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# చిరుధాన్యాలతోనే ఆహారభద్రత సవాళ్లకు పరిష్కారం

### మిల్లెట్స్ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 18:** ఆహారభద్రత సవాళ్లను అధిగమించేందుకు చిరుధాన్యాలు ఎంతో సహకరిస్తాయని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పోషక విలువలున్న చిరు,తృణధాన్యాలను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు మరింతగా శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచ చిరు ధాన్యాల సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల అభివృద్ధికి భారత్ చేసిన కృషికి ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిందని, ఐక్య రాజ్యసమితి 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరం'గా ప్రకటించిందని ఆయన గుర్తుచేసారు. చిరుధాన్యాలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ఈ తృణ ధాన్యాల ఉత్పత్తిని ప్రపంచ వ్యాప్తంగా ఒక ఉద్యమంగా ప్రచారం నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతికూల వాతావరణంలో కూడా చిరుధాన్యాలు సులువుగా వృద్ధిచెందుతాయని, ఎలాంటి ఎరువులు రసాయనాలు లేకుండానే పండించవచ్చని ప్రధాని పేర్కొన్నారు. భారత్‌లోని చిరుధాన్యాల మిషన్ దేశంలోని 2.5 కోట్ల సన్న చిన్నకారు రైతులకు ప్రయోజనకారి అవుతున్నదని గుర్తు చేసారు. జాతీయస్థాయి ఆహార ఉత్పత్తుల్లో చిరుధాన్యాలు ఐదునుంచి ఆరుశాతం వాటాతో ఉన్నాయని, ఈ వాటాను మరింతగాపెంచేందుకు వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు మరింతగా శ్రమించాలని సూచించారు. ప్రభుత్వం ఇందుకోసం ఆహారశుద్ధిరంగాన్ని ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం అంటే పిఎల్ఐ స్కీంలో చేర్చిందని అన్నారు. చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తులను ఎక్కువ తయారీకి ఈపరిశ్రమలకు ఈ ప్రయోజనాలు ఎంతో దోహదకారి అవుతాయన్నారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాలు లేదా తృణధాన్యాలు పోషక విలువలున్న ఆహారాన్ని ప్రజలకు అందించగలుగుతున్నాయన్నారు. భారత్‌ప్రతిపాదించిన చిరుధాన్యాల సంవత్సరం ప్రకటనను ప్రపంచంలోని 72 దేశాలు మద్దతిచ్చాయని, ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధుల సభ 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. రాగులు, సజ్జ, జొన్నలు వంటి వాటితోపాటు వివిధ రకాల చిరుధాన్యాలు భారత్‌లో విస్తారంగా సాగవుతున్నాయన్నారు. భారత్‌లో ప్రస్తుతం 170 లక్షల టన్నుల చిరుధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారని, ఆసియాలో 80శాతం, ప్రపంచ ఉత్పత్తుల్లో 20శాతం వాటాతో ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాల దిగుబడులు హెక్టారుకు 1229 కిలోలుగా ఉన్నాయని, అదే భారత్‌లో అయితే హెక్టారుకు 1239 కిలోలు ఉందని మోడీ చెప్పారు. ఈసందర్భంగా ప్రధాని ఒక తపాలా బిళ్లతోపాటు, 75 రూపాయల కరెన్సీ నాణేన్ని కూడా విడుదలచేసారు.



ఎల్‌విఎం-3 రాకెట్‌లో వన్‌వెబ్ ఉపగ్రహాలు

## 26న షార్ నుంచి 36 ఉపగ్రహాల ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 18 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి బాహుబలిగా పేరొందిన ఎల్‌విఎం-3 రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 26న ఉదయం 9గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి 36 ఉపగ్రహాలతో ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. విదేశీ ఉపగ్రహాల శ్రేణి వన్‌వెబ్ సిరీస్‌లో 36 ఉపగ్రహాలు ప్రయోగిస్తున్నారు. ఇదే తరహాలో గత ఏడాది మన ఎల్‌విఎం3 రాకెట్ ద్వారా మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ భారత భవిష్యత్ ప్రయోగాలకు ఎంతో కీలకం కానుంది. ఈ తరహా రాకెట్ల తయారీ తర్వాతనే భారత్ స్వయంగా భారీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి సునాయాసంగా చేరుస్తోంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3తో పాటు మానవ సహిత రాకెట్ గగన్‌యాన్‌ను సైతం ఈ ఎల్‌విఎం3 రాకెట్ ద్వారానే ప్రయోగించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగ విజయాన్ని ప్రతి ఒక్కరూ ఆశిస్తున్నారు. బ్రాండ్‌బ్యాండ్ సేవలను మరింత మెరుగుపరచడానికి జన్‌వన్ కాన్సల్టేషన్ నెట్‌వర్క్ శాటిలైట్లను ప్రయోగించడానికి వన్‌వెబ్ ఇంటర్నెట్ సంస్థ మన రాకెట్‌ను ఎంచుకుంది. బ్రిటన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ ఈ తరహా ఉపగ్రహాలను ప్రపంచంలోని వివిధ రాకెట్ల ద్వారా పలు సార్లు ఉపగ్రహాలను తమకు ఉపయోగపడే అంతరిక్ష కక్ష్యలకు చేర్చుకొని బ్రాడ్‌బ్యాండ్ సేవలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది.

## రాజ్యాంగబద్ధ సంస్థలకు లక్ష్మణరేఖ మార్గనిర్దేశం



### కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు

**న్యూడిల్లీ, మార్చి 18:** రాజ్యాంగంలోని పొందుపరిచిన అంశాల్లో కొన్ని సంస్థలకు లక్ష్మణరేఖను నిర్దేశించిందని కార్య నిర్వాహక, న్యాయవ్యవస్థలకు సైతం ఈ లక్ష్మణరేఖ వర్తిస్తుందని, న్యాయమూర్తులు పరిపాల నాపరమైన నియామకాల్లో భాగస్వామ్యం తీసుకుంటే న్యాయవ్యవస్థపనులు ఎవరుచూస్తారని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్‌రిజిజు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు బెంచ్ ఎన్నికలసంఘంముఖ్య కమిషనర్, ఇతర కమిషనర్లనియామకానికి ప్రత్యేకప్యానెల్‌నునియమించాలని కేంద్రానికి సూచనలు ఇవ్వడంపై మంత్రి స్పందించారు. ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని కమిటీ చీఫ్ ఎలక్షన్‌కమిషనర్, ఎన్నికల కమిషనర్లనియామకాలను పర్యవేక్షించే విధంగా ప్యానల్ ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై రిజిజు స్పందిస్తూ ఎన్నికల కమిషనర్ల నియామక విధానం రాజ్యాంగంలో పొందుపరిచారని, పార్లమెంటులో ఒక చట్టం తీసుకువచ్చి నియామకం జరుగుతుందని, ఆవిధానంలోనే నియామకం జరగాలని, అయితే పార్లమెంటులో చట్టం జరగలేదన్న అంశంతో తాను ఏకీభవిస్తానని కేంద్ర మంత్రి స్పష్టంచేసారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును విమర్శించడంలేదని, ఈ తీర్పుపై పరిస్థితులు, ప్రభుత్వ కార్యాచరణపైనా తాను ముందుకు పోదలుచుకోలన్నారు. అయితే చీఫ్‌జస్టిస్ లేదా న్యాయమూర్తులు ప్రతి ముఖ్య నియామకంలో పాలుపంచుకుంటే న్యాయవ్యవస్థ పనివిధానం ఎవరు చూస్తారని, దేశంలో అనేక పాలనాపరమైన అంశాలున్నాయని, చెపుతూ న్యాయమూర్తులు ముందు న్యాయవ్యవస్థ పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు న్యాయంకలిగేవిధంగా వారు న్యాయపరమైన ఉత్తర్వులిచ్చేందుకే నియమితులయ్యారని పేర్కొన్నారు. న్యాయమూర్తులు పాలనాపరమైన వ్యవహారాల్లో జోక్యంచేసుకుంటే విమర్శలు ఎదుర్కొనాల్సి ఉంటుందని, ప్రాథమిక న్యాయసూత్రంపై రాజీ పడాల్సి ఉంటుందని, దీనివల్ల న్యాయపరమైన తీర్పులపై ప్రభావం పడుతుందని అన్నారు. పాలనాపరమైన వ్యవహారాల్లో జడ్జి భాగస్వామిగా ఉంటే ఏదైనా అదే వ్యవహారంపై విచారణజరిగితే నిష్పాక్షిక తీర్పును ఇవ్వగలరా, రాజీపడతారా అంటూ కిరెన్‌రిజిజు ప్రశ్నలు సంధించారు. అందుకోసమే రాజ్యాంగం స్పష్టమైన లక్ష్మణరేఖను పొందుపరిచిందని ఆయన అన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థతోనే ఎన్నికల కమిషన్ల నియామకాలు జరుగుతున్నాయన్న పిటిషన్‌పై విచారణచేసిన సుప్రీం ధర్మాసనం ఏర్పాటుచేసే ప్రత్యేక కమిటీ సిఫారసులమేరకు రాష్ట్రపతి సిఇసి, ఇతర కమిషనర్లను నియమించడం రాజ్యాంగబద్ధం అవుతుందని తెలిపింది. జస్టిస్ కెఎంజోసెఫ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురుసభ్యుల బెంచ్ పార్లమెంటులో ప్రత్యేక చట్టం తెచ్చేంతవరకూ ప్రత్యేక ప్యానెల్ ఆధ్వర్యంలోనే ఈనియామకాలు జరగాలని తీర్పు చెప్పింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14వ తేదీతో ఎన్నికలకమిషనర్ అనూప్ చంద్రపాండే కమిషనర్‌గా దిగిపోతారు. ఆనాటికి ఆయనకు 65 ఏళ్లు వస్తున్నందున ఆయన పదవినుంచి తప్పుకోవాల్సి ఉంటుంది.

## హిమాచల్‌లో మందుబాబులకు షాక్

### మద్యం విక్రయాలపై గోసుంకం విధింపు



**సిమ్లా, మార్చి 18:** మందుబాబులకు హిమాచల్‌ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. మందుబాటిళ్లపై గోసుంకం విధించింది. ఒక్కోబాటిల్‌పై పదిరూపాయలు సుంకం విధిస్తున్నట్లు బడ్జెట్‌లోప్రకటించింది రాష్ట్ర ఖజానాకు ప్రతి ఏటా అదనంగా ఈరూపంలో రూ.100 కోట్లు రాగలవని అంచనావేసింది. 2023:24 ఆర్థిక సంవత్సరంనుంచి ఈ సస్ విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి సుఖ్‌విందర్‌సింగ్ సుఖు తెలిపారు. పాడిపరిశ్రమను అభివృద్ధిచేసేందుకు పాల ఉత్పత్తిదారుల ఆదా యాన్ని పెంచేందుకు ఆవు, గేదె పాలను కొనుగోలుచేయాలని హిమాచల్ ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించింది ఈ క్రమంలోనే కౌసెస్ వసూలుచేసేందుకు బడ్జెట్‌లోప్రతిపాదించింది. హిమాచల్‌ప్రదేశ్ బడ్జెట్‌పరంగా రూ.53,413 కోట్లుగా బడ్జెట్ ఉంది. పాడిపరశ్రమను అభివృద్ధిచేసేందుకు హింగంగాప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం 500 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 2.31 లక్షలమందికి ప్రతినెలా రూ.1500 పింఛన్ అందిస్తామని ప్రకటించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20వేల మంది బాలి కలకు విద్యుత్ స్కూటీల కొనుగోలు నిమిత్తం ఒక్కొక్కరికీ 25వేల రాయితీ అందిస్తామని ప్రకటించారు.

# 76 శాంపిల్స్‌లో కొవిడ్ ఎక్స్‌బిబి.1.16 వేరియంట్

### భారత్‌లోనే ఈ వేరియంట్ ప్రాబల్యం ఎక్కువ: ఇన్సాకాగ్ నివేదిక



**న్యూఢిల్లీ,మార్చి 18:** కొవిడ్‌నుంచి వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు ఇపుడు భారత్‌ను కలవరపెడుతున్నాయి. కొవిడ్ ఎక్స్‌బిబి.1.16 వేరియంట్‌ను సేకరించిన 76 శాంపిల్స్‌లో గుర్తించినట్లు ఇన్సాకాగ్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కర్ణాటకలో 30, మహారాష్ట్రలో 29, పుదుచ్చేరిలో ఏడు, ఢిల్లీలో ఐదు, తెలంగాణలో రెండు, గుజరాత్‌లో ఒకటి, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటి, ఒడిశాలో ఒకటి చొప్పున నమోదయినట్లు ఇండియన్ సార్స్‌కోవ్2 జెనోమిక్స్ కకన్సార్టియమ్ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఈ ఏడాదిజనవరినుంచేభారత్‌లో ఈ కొత్తవేరియంట్‌ను గుర్తించారు. సేకరించిన రెండుశాంపిల్స్‌లో ఈ వేరియంట్ ఉన్నట్లు తేలింది. అలాగే ఫిబ్రవరిలో 59 శాంపిల్స్‌లో ఈ వేరియంట్‌వైరస్ ఉందని ఇన్సాకాగ్ నివేదికల్లో తేటతెల్లం అయింది. మార్చినెలలో 15 ఎక్స్‌బిబి 1.16 వేరియంట్‌లను గుర్తించినట్లు ఈ విభాగంప్రకటించింది. కొడివ్ కేసులు ఇటీవలి కాలంలో ఈ వేరియంట్ వల్లనే పెరిగినట్లు చెపుతున్నారు. ఎయిమ్స్ మాజీ అధ్యక్షుడు డా.రణదీప్ గులేరియా మాట్లాడుతూ కొవిడ్‌కేసులు ఈ వేరి యంట్ వల్లనే పెరుగుతున్నాయని, ఇక ఇన్‌ఫ్లుయేంజా కేసులు హెచ్3ఎన్2 వల్ల పెరుగుతున్నట్లుప్రకటించారు. ఈ రెండింటికీ కూడా కొవిడ్ కట్టడిప్రమాణాలను విధిగా పాటించాల్సిందేనని వాటివల్లనే కొంత తగ్గుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతంకేసుల తీవ్రత అంతగా లేదని, భయపడాల్సిన అవసరం లేదని శ్వాసకోసవ్యాదులు, స్లీప్ మెడిసిన్‌డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ ఎయిమ్స్ డైరెక్టర్ అయిన రణదీప్‌గులేరియా తెలిపారు. ఈవేరియంట్‌ను ఇపుడు 12 దేశాల్లో గుర్తించారని ఎక్కువకేసులు భారత్‌లోను ఆ తర్వాత అమెరికా, బ్రూనై, సింగపూర్, బ్రిటన్‌లలో గుర్తించినట్లు తెలిపారు. భారత్‌లో 281 శాతం ఈకేసులుపెరిగాయని, 17శాతం కేసుల్లో గడచిన రెండువారాల్లో మరణాలు సంభవించినట్లు చిన్నపిల్లల వైద్యఅకాడమీ కన్వీనర్ విపిన్ ఎం వశిష్ట తెలిపారు. కాగా గడచిన 24 గంటల్లో కొవిడ్‌కేసులు 800వరకూ పెరిగాయి. 126 రోజుల తర్వాత శనివారం కేసులు ఒక్కసారిగాపెరిగి క్రియాశీలకేసులు 5389కి చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా వేరియంట్లు

### 68.24కోట్లకుపెరిగిన బాధితులు

### 68.18 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మార్చి 18:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు కొత్తకొత్తవేరియంట్లతో మళ్లీప్రభలుతున్నాయి. ఇన్‌ఫ్లుయేంజా వైరస్, ఇటు కరోనా ఎక్స్‌బిబి వేరియంట్లుప్రపంచాన్ని మరోసారి ఆందోళనలతో ముంచెత్తుతున్నాయి. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో 68.24 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.18 లక్షలమంది చనిపోయారు. మరో 40,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికాలో 12.52 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.17 లక్షలమందిచనిపోయారు. మరో 7427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.07 కోట్లకుపైగా నమోదుకాగామరో 28.97 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. మరో 10,179 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,66,605 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,622 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,66,997 మంది వైరస్ తీవ్రతతో ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికిపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటివరకూ 26,245 మంది మృతిచెందారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,906మంది ఇప్పటికీ ఆసు పత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.

# పాక్ మాజీ ప్రధాని ఇంట్లోకి చొరబడిన పోలీసులు

### లాఠీఛార్జి, పది మందికి గాయాలు, 30 మంది అరెస్టు



**లాహోర్, మార్చి 18:** అవినీతిఆరోపణల అభియోగాలపై విచారణ ఎదుర్కొంటున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన ఇంట్లోకి ప్రవేశించారు. ఖాన్ సతీమణి బుష్రా బేగమ్ ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారు. పోలీసులు బారికేడ్లను తొలగించి గేట్లను బద్దలుకొట్టుకుని ఇంట్లోకి ప్రవేశించారని ఇమ్రాన్ మద్దతుదారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో కనీసం పది మంది పటిఐ కార్యకర్తలు తీవ్ర గాయాలపాలయ్యారు. మరో 30 మందికిపైగా అరెస్టు అయ్యారని పిటిఐ ప్రకటించింది. తన సతీమణి ఒంటరిగా ఉంటున్న సమయంలో పంజాబ్ పోలీసులు తన జమాన్‌పార్క్ ఇంటిపై దాడిచేసారని ఇమ్రాన్ ట్వీట్ చేసారు.ఏ చట్టం పరిధిలో పోలీసులు ఇలా వ్యవహరించారని ప్రశ్నించారు. పరారీలో ఉన్న నవాజ్‌షరీఫ్‌ను అధికారంలోకి తెచ్చేందుకు క్విడ్‌ప్రోకో ఒప్పందం జరిగిందని, ఈ లండన్ ప్లాన్ ప్రకారమే పోలీసులు దాడులకు పూనుకుంటున్నారని ఆయన తన ట్వీట్‌లో విమర్శించారు. ఇమ్రాన్‌ను అరెస్టుచేసేందుకు పోలీసులు చేసిన యత్నాల్లో పిటిఐ మద్దతుదారులకు పోలీసులకు గడచిన కొద్దిరోజులుగా తీవ్ర స్థాయిలో ఘర్షణలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే. అంతకుముందు ఈవారంలో సెక్యూరిటీ దళాలు భాష్పవాయుగోళాలు, జలఫిరంగులను ఖాన్ మద్దతుదారులపై ప్రయోగించారు. అరెస్టును అడ్డగించేందుకు జమాన్‌పార్క్ నివాసం చుట్టూ మోహరించడంతో పోలీసులకు పిటిఐ మద్దతుదారులకు తీవ్ర ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఇస్లామాబాద్ హైకోర్టు ఖాన్‌పై జారీ అయిన నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్లను రద్దుచేసింది. ఆయనపై నమోదయిన అభియోగాలను సవాల్ చేసేందుకు జిల్లాకోర్టుకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాల్సిందేనని అభిప్రాయపడింది. విదేశీ ప్రముఖులనుంచి అందిన ఖరీదైన గిఫ్ట్‌లను తక్కువధరలకు తోషాఖానానుంచి పొంది అధిక ధరలకు విక్రయించారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. 2018 నుంచి 2022వరకూ ప్రధానిగా ఉన్న కాలంలో ఖాన్‌కు ఖరీదైన బహుమతులు అందాయి. విచారణలోభాగంగా ఇమ్రాన్ న్యాయవాది హైకోర్టుకుతమ క్లయింట్ విధిగా హాజరవుతారని అండర్ టేకింగ్ ఇచ్చారు. 2022 నవంబరులో ప్రచారంలో ఉండగానే ఇమ్రాన్ ఖాన్‌పై కాల్పులు జరిగి గాయపడిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనంతగా తన ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని ఈసందర్భంగా ఇమ్రాన్‌ప్రకటించారు. అవిశ్వాసం ఓటుతో ఇమ్రాన్ ఉద్వాసనకు గురయిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఆయనపై డజన్లకొద్దీ కేసులు కూడా నమోదయ్యాయి. ఓవైపు పొలిటికల్ డ్రామా మరోవైపు ఆర్తిక సంక్షోభం వంటి వాటితో ఇపుడు పాకిస్థాన్ అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. ఐఎంఎఫ్‌నుంచి బెలయిలౌట్ ప్యాకేజి అందకపోతే పాకిస్తాన్ మరింత సంక్షోభంలోకి వెళుతున్నదనడంలో సందేహంలేదు.

## కుప్పకూలుతున్న అమెరికా కుటుంబ వ్యవస్థ



### మెక్సికో అధ్యక్షుడు ఒబ్రడార్

**మెక్సికోసిటీ, మార్చి 18:** అమెరికాలో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతోం దని ఈ వ్యవస్థ కూలిపోవడంవల్లనే మత్తు పదార్థాల వినియోగం పెరుగు తోందని మెక్సికో అధ్యక్షుడు ఇమాన్యుయెల్ లాపేజ్ ఒబ్రాడర్ వ్యాఖ్యలు చేసారు. అగ్రరాజ్య కుటుంబాల్లో తల్లితండ్రులు పిల్లల్ని చాలా చిన్న వయసులోనే వేరుగా బతకాలంటూ బయటకు పంపిచేస్తారని చెప్పారు. దీనితోకుటుంబసభ్యులు ఆత్మీపరామర్శకు దూరమైన అనేకమంది ఫెంట నైల్‌వంటి సింథిటిక్ ఒపియాడ్ ఔషధాలకు బానిసలుగా మారుతున్నా రన్నారు. మత్తుకు బానిసలైపోయిన పలువురు అధిక మోతాదుల్లో ఫెం టనైల్‌వాడి ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారని చెప్పారు. అమెరికాలో కుటుంబాలు కుప్పకూలుతున్నాయని, వ్యక్తిత్వం పెరిగిపోయిందని, అక్కడి కుటుంబాల్లో ప్రేమాభిమానాలు ఆత్మీయ ఆలింగనాలు, పరామర్శలు లేనే లేవని ఒబ్రడార్ అన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఫెంటనైల్ దుర్వినియోగం కలకలం రేపుతోంది. మత్తుకోసం అనేక మంది ఈ డ్రగ్‌ను పరిమితికి మించి వాడి ఇబ్బందుల్లోపడుతున్నారు. ఈ డ్రగ్ వినియోగం కారణంగా ఏటా అగ్రరాజ్యంలో 70వేలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈక్రమంలో అమెరికా చట్టసభల సభ్యులు కొందరు మెక్సికో డ్రగ్స్ గ్యాంకులపై వేలెత్తి చూపిస్తున్నారు. అమెరికాకు ఫెంటనైల్ సరఫరాచేసే ఈ గ్యాంగుల పని పట్టేందుకు మెక్సికోపై సైన్యాన్ని కూడా ప్రయోగించాలని వారుప్రభుత్వానికి సూచించారు. అయితే తమ దేశంలో ఫెంటనైల్ సమస్య లేదని మెక్సికో అధ్యక్షుడు చెప్పారు. దేశంలో బలమైన కుటుంబ వ్యవస్థే ఇందుకు కారణ మన్నారు. అయితే అమెరికా మార్కెట్ ద్వారా భారీ లాభాలుచూస్తున్న నిందితులు మెక్సికోపై దృష్టిపెట్టలేదని అందువల్లనే మెక్సికోలో ఫెంటనైల్ సమస్య తక్కువగా ఉందని మార్కెట్‌నిపులు పేర్కొంటున్నారు.

## ఏప్రిల్ 1కన్నా ముందు పాఠశాలలు తెరవొద్దు

### సిబిఎస్ఇ బోర్డు హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఏప్రిల్ 1కన్నా ముందు పాఠశాలల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దని సిబిఎస్ఇ బోర్డు హెచ్చరించింది. 10, 12 తరగతులకు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే క్లాసులు ప్రారంభిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఈ హెచ్చరికలు జారీ చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొన్ని సిబిఎస్ఇ పాఠశాలలు క్లాసులు ప్రారంభిస్తున్నాయని మా దృష్టికి వచ్చింది. నిర్దేశించిన సమయంకంటే ముందే సిలబస్ పూర్తి చేయడానికి ప్రయత్నించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది. దాంతో, వాళ్లు తీవ్ర ఆందోళనకు గురవుతారు. ప్రశాంతంగా నేర్చుకోలేర్లు అని సిబిఎస్ఇ కార్యదర్శి అనురాగ్‌త్రిపాఠి పేర్కొన్నారు. జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, వ్యాయామం, సామాజిక సేవ, తదితర బోధనేతర అంశాలపై దృష్టి సారించేందుకు విద్యార్థులకు తగినంత సమయం ఇవ్వడం లేదని అనురాగ్‌త్రిపాఠి గుర్తు చేశారు. సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు..బోర్డు జారీ చేసిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాల్సిందే. ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు సిబిఎస్ఇ నిర్దేశించిన షెడ్యూల్ యథాతథంగా అమలు చేయాల్సిందేనని బోర్డు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 10, 12 తరగతుల విద్యార్థులకు ప్రస్తుతం బోర్డు పరీక్షలు జరుగుతున్నాయి.పదోతరగతి పరీక్షలు మార్చి 21న,12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 5న ముగియనున్నాయి.



# పశ్చిమ హిమాలయ సరిహద్దుల్లో ఇప్పటికీ ఉద్రిక్తతలే

### భారత్‌చైనా మొహరింపులపై విదేశాంగమంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, మార్చి 18:** భారత్‌లోని పశ్చిమ హిమాలయాలప్రాంతంలోని లడక్‌వద్ద పరిస్థితిప్రమాదకరంగా ఉందని, భారత్ చైనాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్ర రూపం దాలుస్తున్నట్లు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అప్రమత్తంచేసారు. మిలిటరీ దళాలు ఒకరికొకరు అత్యంత సమీపంలోకి వచ్చాయని కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలకు కూడా దిగుతున్నట్లు సమాచారం ఉందని ఆయన అన్నారు. 2020 మధ్యస్తంలో ఈప్రాంతంలో రెండువైపులా కనీసం 24 మంద ఇసైనికులు చనిపోయారని, 11 విడతలకుపైగా జ.రిపిన దౌత్యపరమైన చర్చలు, మిలిటరీస్థాయి చర్చల వల్ల పరిస్థితి ఇపుడు కొంత సద్దుమణిగిందని తెలిపారు. మార్కింగ్‌లేని సరిహద్దువద్దనే ఈ ఉద్రిక్తతలు పెరుగుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అణ్వాయుధ సంపత్తి ఉన్న ఈ రెండు ఆసియా దేశాలమధ్య సరిహద్దుల్లో తీవ్రస్థాయి ఉద్రిక్తతలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే. అయితే పరిస్థితి మాత్రం ఇప్పటికీ ఉద్రిక్తంగానే ఉందని, మిలిటరీ విజిలెన్స్‌ప్రకారంచూస్తే రెండుదేశాల సైనికదళాలు అత్యంత సమీపంలోకి ఎదురెదురుగా వచ్చాయని ఆయన అన్నారు. పరిస్థితి ఇదేవిధంగా ఉంటే ప్రమాదకరమేనని ఆయన అన్నారు. సరిహద్దు సమస్య పరిష్కారం అయ్యేంతవరకూ భారత్‌చైనామధ్య సంబంధాలు సాధారణస్థాయికి రాలేవని, చైనాతో 2020 సెప్టెంబరులోజరిగిన ఒప్పందం ప్రకారం కొనసాగితే ఉద్రిక్తతలు సడలుతాయని ఆయన అన్నారు. ఎక్కువ ప్రాంతాలనుంచి రెండుదేశాలు సైనికదళాలను ఉపసంహరిం చుకున్నాయని, చర్చల ఫలితంగానే దళాలు వెనక్కివెళ్లాయన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని పాయింట్లవద్ద దళాలు మొహరించే ఉన్నాయన్నారు. శాంతి సామరస్య వాతావరణాన్ని ఎప్పటికీ విఘాతం కలిగించలేమని, ఒప్పందాన్ని ఉల్లంఘించబోమని, అదే విధంగా పొరుగుదేశం కూడా కొనసాగాల్సి ఉం టుందని జైశంకర్ స్పష్టంచేసారు. చైనా కొత్త విదేశాంగమంత్రితో పరిస్థితిపై చర్చిలు జరిపామని, ఆదేశ విదేశాంగమంత్రి క్విన్‌గాంగ్ జి20 దేశాల విదేశాంగమంత్రుల సమావేశానికి హాజరైన సందర్భంలో ఆయన్ను కలిసి చర్చించినట్లు తెలిపారు.

## తొమ్మిది కేసుల్లో ఇమ్రాన్‌కు ఊరట

**ఇస్లామాబాద్, మార్చి 18:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు హైకోర్టులో ఊరట లభించింది తొమ్మిదికేసుల్లో ఇమ్రాన్‌ను అరెస్టుచేయకుండా రక్షణ కల్పిస్తూ ఇస్లామా బాద్‌హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. వీటిలో తోషాఖానా కేసు కూడా ఉంది. లాహోర్‌నుంచి ఇస్లామాబాద్‌లోని హైకోర్టుకు వెళుతుండగా ఆయన కాన్వాయ్‌లోని ఓ వాహనం రోడ్డుప్రమాదానికి గురయింది. దాంతో ఆయన కోర్టుకువెళ్లడం జాప్యంజరిగింది. తనను ఎలాగైనా అరెస్టుచేయించాలన్న పన్నాగంలో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఇమ్రాన్‌ఖాన్ మండిపడ్డారు ఎన్నికల్లో తన పార్టీకి నాయకత్వం వహించకుండా చేయడమే ఈకుట్రవెనుక ప్రధాన లక్ష్యమన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టుచేసేందుకు మూడురోజులుగా కాపుకాచిన పోలీసులు లాహోర్‌లో ఇమ్రాన్ ఇంటిగేటును ధ్వంసంచేసి లోపలికి ప్రవేశించారు. అయితే ఇమ్రాన్‌ఖాన్ అప్పటికే కోర్టుకు వెళ్లిపోయారు.

## ఆప్ ప్రభుత్వంపై బిజెపి 'అవిశ్వాసం'కుట్ర

### ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా



**న్యూఢిల్లీ, మార్చి 18:** ఢిల్లీలోని ఆమ్ ఆద్మీప్రభుత్వాన్ని పడదోసేందుకు బిజెపి తమ ఎమ్మెల్యేలకు భారీ ఎత్తున సొమ్ములు ఆఫర్ చేస్తోందని ఢిల్లీముఖ్యమంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవిందకేజ్రీవాల్, ఎంపి రాఘవ్‌చద్దాలు ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిప్రభుత్వాన్ని కూలదోయాలని ఎమ్మెల్యేలకు భారీ ఎత్తున ముడుపులు ఆఫర్ చేస్తోందన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్‌చద్దా మాట్లాడుతూ బిజెపి తమ పార్టీ ఎమ్మెల్యేలకు రెండు ఆప్షన్లు ఇస్తోందని, కాషాయం పార్టీలోచేరడం లేదా సిబి ఇడి దర్యాప్తులతో జైలుకువెళ్లడం అని చెపుతోందని మండిపడ్డారు. కేజ్రీవాల్ ప్రభుత్వంపై బిజెపి అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని అన్నారు. ఆప్‌కు అసెంబ్లీలో 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బిజెపికి ఎనిమిది మంది మాత్రమే ఎమ్మెల్యే లున్నప్పటికీ ఎమ్మెల్యేలకు ఎరవేసి ప్రభుత్వాన్ని కూలగొట్టేప్రయత్నాలుచేస్తోందని వారు చెపుతున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో కూలగొట్టిన చందంగానే ఢిల్లీలో ఆప్‌ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్రలుచేస్తోందని, రాఘవ్‌చద్దా అన్నారు. ఢిల్లీలో ఒకదాని వెంట ఒకటి జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవుతోందని, మా ఎమ్మెల్యేలకు హెచ్చరికలు అందుతున్నాయని, అనేకసార్లు ఇప్పటికే బిజెపి కుట్రలు విఫలం అయ్యాయని ఎమ్మెల్యేలనుప్రలోభ పెట్టలేదని వారన్నారు. శుక్రవారమే అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభం అయింది. ప్రతిపక్షనేత రామ్‌వీర్‌సింగ్ బిధూరిమాట్లాడుతూ బిజెపి ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదిస్తోందని చెప్పారు.కాశ్మీర్‌లో బిజెపి కార్యకర్త పిఎంఒ అధికారిగా ఫోజులిస్తూ చెలామణీ అయ్యాడని, జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత, రెండు జామర్ వాహనాలు, 50మంది గన్‌మెన్లతో ఫైవ్‌స్టార్ హోటల్‌లో బసచేస్తున్నాడని బిజెపి కార్యకర్త కావడంతో ఆతడిజోలికి దర్యాప్తుసంస్థలు వెళ్లడంలేదని రాఘవ్‌చద్దా అన్నాడు. జమ్ముకాశ్మీర్‌పోలీసులు ఇటీవలే గుజరాత్‌కు చెందిన ఒక బిజెపి కార్యకర్తను ఫైవ్‌స్టార్ హోటల్‌నుంచి అరెస్టుచేసారు. కేంద్రంలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్నానని, పూర్తిస్థాయి సెక్యూరిటీకవర్‌తో చెలామణి అయిన ఆతడిని బిజెపి ప్రభుత్వం ఏమీ చేయలేక పోయిందన్నారు. కోర్టు పత్రాలప్రకారం పటేల్ మూడోసారి జమ్ముకాశ్మీర్‌కు వచ్చాడని,ఈసారిపోలీసులకు పట్టుబడ్డాడని ఛద్దా చెప్పారు.

## అమెరికా నగరాలతో నిత్యానంద 'కైలాస'ఒప్పందాలు!

**వాషింగ్టన్, మార్చి 18:** వివాదాస్పద ఆధ్యాత్మిక గురు నిత్యానంద స్థాపించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస దేశం అమెరికాలోని పలు నగరాలతో సాంస్కృతిక భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. కైలాస దేశంతో సోదరి నగరం పేరుతో ఒప్పందం చేసుకున్నట్లు న్యూజెర్సీలోని నెవార్క్ నగరం ఇటీవలే ప్రకటించింది. ఈ యేడాది జనవరి 12న నెవార్క్‌లోని సిటీహాల్‌లో ఒప్పందంపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. అంతేగాక రిచ్‌మండ్, వర్జీనియా, డేటన్, ఒహాయో, బ్యూనాపార్క్, ఫ్లోరిడాలాంటి 30 నగరాలతో సాంస్కృతిక భాగస్వా మ్యాలను కుదుర్చుకున్నట్లు కైలాస దేశం వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కాగా, ఉనికిలో లేని దేశంతో ఇలాంటి ఒప్పందాలేమిటని ఫాక్స్ న్యూస్ ఓ కథనంలో విమర్శించింది. నిత్యానంత బోల్తా కొట్టించిన నగరాల జాబితా పెద్దదేనని కూడా ఆ కథనం పేర్కొంది. భారత్‌లో బాలికలు, మహిళలపై అత్యాచారానికి పాల్పడి నట్లు నిత్యానం దపై కేసులు నమోదయ్యాయి.దాంతో, దేశం విడిచి పారిపోయిన నిత్యానంద ఈక్వే డార్ సమీపంలో ఓదీవినికొనుగోలు చేసి దాన్ని కైలాస దేశంగా ప్రకటించి సంచలనం సృష్టించాడు.



నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న చినజీయర్‌స్వామి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పాలన బాగుండాలి..

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి

**మేళ్లచెరువు, మార్చి 18, ప్రభాతవార్త:** స్థానిక శ్రీగగనకొలనిలో వేంచేసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం జరిగిన అష్టోత్తర శత కలశాభిషేకం కార్యక్రమాల్లో శ్రీశోభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని త్రిదండి చినజీయర్ స్వామివారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చినజీయర్‌స్వామి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పరిపాలన బాగుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, సంవృద్ధిగా వానలు కురవాలని, పంటలు పండాలని మైహోం పరిశ్రమ దేశంలోనే పెద్దపరిశ్రమగా అభివృద్ధి చెందాలని, ఎక్కువ మందికి జీవనోపాధి కల్పించాలని మంగళ శాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామానుజదాసులు చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, వినోద్‌రావు భార్గవి, రంజిత్‌రావు రాజిత, రామురావు మేఘన, శ్యామురావు ఐశ్వర్య, మునగాల రామమోహనరావు అరుణ, నందనమూడి శ్రీనివాసరావు అనురాధ, కాచవరపు బాబూరావు నిర్మల, గుడిపుడిసుధాకర్ రావు అరుణ, డాక్టర్ నాగేశ్వర రావు, జగన్నాదరావు, రాము, శ్రీనివాసరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నర్సింహ రంగాచార్యులు, శ్రీమన్నారాయ ణాచార్యులు, వెంకట కృష్ణమాచార్యులు, శ్రీరంగనాధాచార్యులు, నడాదూర్ శేషాచార్య లుతోపాటు జీయర్ స్వామివారి శిష్యబృందం, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- 4,94,616 మంది విద్యార్థులు దరఖాస్తు
- 2,652 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- పరీక్షల నిర్వహణపై మంత్రి సబితారెడ్డి సమీక్ష



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణపై మంత్రి సబిత శనివారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి విద్యార్థులకు హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని.. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

సిరిసిల్ల నిరుద్యోగి నవీన్ ఆత్మహత్యకు

# ప్రభుత్వమే కారణం

మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** సిరిసిల్లలో నిరుద్యోగి నవీన్ ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్‌తో కలిసి మీడియాతో పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. నిరుద్యోగులు ధైర్యంగా ఉండాలి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని నోటిఫికేషన్‌లు వేస్తామన్నారు. టిఎస్‌పిఎస్సీ విజయాలను ప్రభుత్వ విజయాలుగా చెప్పుకున్నప్పుడు, టిఎస్‌పిఎస్సీలో జరిగిన తప్పు ప్రభుత్వం తప్పు కాదా అన్నారు. సిరిసిల్ల నిరుద్యోగి నవీన్ ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం అన్నారు. నవీన్ కుటుంబ సభ్యులను ఎవరు కలువకుండా కెటిఆర్ మేనేజ్ చేసాడన్నారు. మంచి జరిగితే మీ ఖాతాలో, చెడు జరిగితే ఇతరుల ఖాతాలో వేస్తారా? అంటూ ప్రశ్నించారు. ఐటీ మంత్రి కెటిఆర్ బిల్ క్లింటన్ కంటే గొప్పగా చెప్పుకుంటారు. పేపర్ లీక్ కాకుండా సాంకేతిక సమకూర్చాల్సిన బాధ్యత ఐటి విభాగానికి బాధ్యత లేదా అన్నారు. బండి సంజయ్ అంటే ఎవరికో పరిస్థితి కరీంనగర్‌లో ఉందన్నారు. నవీన్ ఆత్మహత్యపై బిజెపి స్టాండ్ ప్రకటించాలన్నారు. కేంద్రం నుంచి ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును సిరిసిల్లలో ఏర్పాటు చేయాలన్నారు. ఆదివారం అన్ని మండల కేంద్రాలలో కెటిఆర్, ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామన్నారు.

# సైనిక లాంఛనాలతో లెఫ్టినెంట్ కల్నల్ వి.వి.రెడ్డి అంత్యక్రియలు

**బొమ్మలరామరం, ప్రభాతవార్త:** లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి అంత్యక్రియలు ఆయన స్వస్థలం బొమ్మలరామరంలోని వ్యవసాయ భూమి వద్ద శనివారం సైనిక లాంఛనాలతో నిర్వహించారు. ముందుగా మండలంలోని రంగాపురం చౌరస్తా నుండి వందలాది మంది యువకులు, రాజకీయ నాయకులు ర్యాలీగా బైక్‌లతో, కార్లతో భానురెడ్డి స్వగృహం వరకు రాగా అక్కడ కొద్దిసేపు భౌతికకాయాన్ని సందర్శనార్థం ఉంచి, మళ్లీ హనుమాన్ గుడి నుండి ఆర్మీ అధికారులు అంత్యక్రియల వరకు గౌరవ వందనంతో తీసుకొచ్చి అక్కడ సైనిక అధికార లాంఛనాలతో కార్యక్రమం నిర్వహించారు.

ఆర్మీ అధికారులు వినయ్‌రెడ్డి భౌతికకాయం దగ్గర ఉన్న త్రివర్ణ పతాకాన్ని ఆయన సతీమణి స్పందనరెడ్డికి ఇస్తుంటే అక్కడ ఉన్న యువకులు జైభారత్.. జై వినయ్‌భానురెడ్డి అంటూ నినాదాలు చేశారు. దీంతో సతీమణి, పిల్లలు, కుటుంబసభ్యులు బోరుమన్నారు. సైనిక అధికారులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరపగా భానురెడ్డి చితికి ఆయన తండ్రి ఉప్పల నరసింహారెడ్డి నిప్పంటించారు.

### అన్ని తానై చూసుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆర్మీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ వి.వి.ఎన్.రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోవడంతో ఆయన భౌతికకాయానికి శనివారం మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మండలంలో జరిగిన అంత్యక్రియలలో అన్ని తానై కార్యక్రమాలు చూసుకున్నానని అన్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. రాచకొండ సీపీ డీ.ఎస్.చౌహాన్, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్‌చంద్ర ముందుగా అంత్యక్రియలు నిర్వహించే స్థలం వద్దకు వచ్చి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేశం సేవలో ప్రాణాలు అర్పించిన ఆర్మీ అధికారిని చివరిచూపు చూసేందుకు మండల వాసులు, చుట్టుపక్కల ప్రాంత ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అంత్యక్రియలకు హాజరైన ప్రభుత్వ విప్ గొంగడి సునీతా మహేందర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మైనంపల్లి హనుమంతరావు, జిల్లా చైర్మన్ ఎలిమేటి సందీప్‌రెడ్డి, బిజెపి నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్లా ఐలయ్య, ఆర్మీ అధికారులు ఎంపీపీ చిమ్ముల సందీప్‌రెడ్డి, తహశీల్దార్ పద్మసుందరి, ఎంపీడీవో బాణోత్ సరితా, పీఏసీఎస్ చైర్మన్ గుదే బాలనర్సింహాయాదవ్, సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్, ఎంపీటీసీ మైలారం ఈదమ్మయాదవ్, ఉపసర్పంచ్ జూపల్లి భరత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



ఆర్మీ అధికారులు నివాళులర్పిస్తున్న దృశ్యం, ఇన్‌సెట్- వి.వి.రెడ్డి భౌతికకాయం ఆయన సతీమణి స్పందనరెడ్డి

## ఇంటర్ సెకండియర్ ఇంగ్లీష్‌లో మూడు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

సోమవారం మొదటి సంవత్సరం బాటనీ పరీక్ష

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాకపోతున్నా.. ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మాత్రం మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదవుతున్నాయి. శనివారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 16న జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా 4 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకు 96.4 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకు రాష్ట్రంలో 4,30,502 మంది విద్యార్థులు రిజిస్ట్రర్ చేసుకోగా వారిలో 4,14,721 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.4 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. శనివారం జరిగిన పరీక్షలో కుమురంభీమ్ ఆసిఫాబాద్‌లో ఒకటి, కరీంనగర్‌లో ఒకటి, నిజామాబాద్‌లో ఒకటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదయింది. శనివారం జరిగిన పరీక్షకు ఇంటర్ బోర్డు నుంచి నల్గొండ, సూర్యాపేట, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. సోమవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు బోటనీ పేపర్-1 పరీక్ష జరగనుంది.

## చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల్లో 43 మంది అరెస్టు

సైబర్ నేరాలపై సిఐడి చీఫ్ సమీక్ష

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో ఇటీవల నమోదైన సైబర్ నేరాలకు సంబంధించిన కేసులను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ స మీక్షించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో సిటీ సిసిఎస్ సైబర్ నేరాల నివారణ విభాగం డిసిపి స్నేహ మెహ్రాతో పాటు సిఐడి అధికారులు పలువురు పాల్గొన్నారు. సైబర్ నేరాలు, ముఖ్యంగా బాలలపై జరిగే లైంగిక నేరాలు, దాడులపై కఠినంగా వ్యవ హరించాలని సిఐడి, సైబర్ క్రైం పోలీసులను ఆదేశించారు.రాష్ట్రంలో చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులకులకు సంబంధించి ఇప్పటి వరకు 43 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాజాగా చైల్డ్ పో ర్నోగ్రఫీకి సంబంధించి మరో 13 కేసులు నమోదైనట్లు ఆయప తెలిపారు. ఈ తరహా కేసులపై కఠినంగా వుండాలని దర్యాప్తు అధికారులను ఆయన ఆదేశించారు.

## మహిళలపై రాంగోపాల్ వర్మ వ్యాఖ్యలు అభ్యంతరకరం

చర్యలు తీసుకోవాలంటూ ఎపి సిఎంకు లేఖ రాసిన విహెచ్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** నాగార్జున యూనిరవ్సిటీలో నాలుగు రోజుల క్రితం రాంగోపాల్ వర్మ మహిళను ఉద్దేశించి మాట్లాడిన మాటలు సరికావని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు దీనిపై ఇండస్ట్రీ నుంచి ఎవరు రెస్పాన్స్ కాలేదన్నారు. ఇలానే వదిలేస్తే అవమానించడం ఆనవాయితీగా అవుతుందన్నారు. ఈ విషయంలో ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు. వెంటనే రాంగోపాల్ వర్మ మీద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంఘాలు సైతం కేసు నమోదు చేయాలన్నారు. వర్మకు దమ్మంటే ఉస్మానియా యూనివర్సిటీకీ గానీ, కాకతీయ యూనివర్సిటీకి గానీ వచ్చి ఇలాంటి వ్యాఖ్యలు చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజశేఖర్ వైఎస్ ఛాన్సలర్‌ని సస్పెండ్ చేయాలని, వర్మ మీద చర్యలు తీసుకోకపోతే నిరసనలు పెద్దఎత్తున చేస్తామన్నారు.

# 21 నుంచి ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 21 నుంచి ప్రారంభం కానుంది. మొదట సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించనున్నారు. ఆ తరువాత విడతల వారీగా మిగిలిజన సబ్జెక్టుల మూల్యాంకనాన్ని కొనసాగించనున్నారు. రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. నాలుగైవ రోజైన శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష జరిగింది. విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 21 నుంచి ప్రారంభించాలని ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. ఈ నెల 21 నుంచి సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. ఈ నెల 15న మొదటి సంవత్సరం విద్యార్థులకు.. 16న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సంస్కృతంతోపాటు తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ, బెంగాలీ తదితర సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు జరిగాయి. వీటిలో సంస్కృతం జవాబు పత్రాలు సుమారు 7 లక్షలకుపైగా ఉంటాయి. వాటి మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి ప్రతి ఏడాది కూడా వీటి మూల్యాంకనాన్ని మొదట ప్రారంభిస్తారు. ఈ ఏడాది కూడా ఇప్పటికే సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాలను పోస్టల్ శాఖ ద్వారా సంబంధిత జిల్లాల మూల్యాంకన కేంద్రాలకు చేరవేసినట్టు సమాచారం. శనివారం నుంచి 3 రోజులపాటు డీకోడింగ్ పనులను పూర్తి చేసి ఈ నెల 21 నుంచి మూల్యాకంనాన్ని ప్రారంభించనున్నారు. అయితే సంస్కృతం కాకుండా మిగిలిన సబ్జెక్టులకు సంబంధించిన మూల్యాంకనాన్ని ఈ నెల 31 నుంచి గానీ లేదా ఏప్రిల్ 1 నుంచి గానీ విడతల వారీగా ప్రారంభించనున్నారు. త్వరలోనే వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలకు 9.47 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.



లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భానురెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## యాదాద్రి సేవలో దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు ప్రసాదం అందజేశారు. ఈవో గీత, ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహ చార్యులు ఉన్నారు.

### అద్భుతంగా యాదాద్రి ఆలయ నిర్మాణం: సినీనటుడు తనికెళ్ల

యాదాద్రి ఆలయ నిర్మాణం చాలా అద్భుతంగా ఉందని సినీ నటుడు, మాటల రచయిత తనికెళ్ల భరణి అన్నారు. శనివారం ఆయన కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకన్నారు. ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనము, అష్టోత్తర పూజల అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయ ఏఈఓ రామ్మోహన్ అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంకల్పంతో యాదాద్రి ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. ఆలయానికి మళ్లీ మళ్లీ రావాలనే విధంగా ఆలయ నిర్మాణం ఉందన్నారు. ప్రధానాలయంలో స్వామివారి దర్శననంతరం శివాలయంలో రామలింగేశ్వరి స్వామిని దర్శించుకున్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 100కుపైగా

# మార్కులు వచ్చిన వారితో సిట్ అధికారుల విచారణ

ఇతర పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్న వారితో ప్రవీణ్, రాజశేఖర్ సంప్రదింపులపై ఆరా

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) పరీక్షల పేపర్ లీకేజీలో సిట్ అధికారులు తమ దర్యాప్తును వేగవంతం చేశారు. టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన 7 పరీక్షల్లో 4 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీకైనట్టు సిట్ అధికారులు గుర్తించారు. ఇదే విషయాన్ని సిట్ అధికారులు ప్రాథమిక నివేదికగా టీఎస్‌పీఎస్సీకి సమర్పించగా.. కమిషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించి 4 పరీక్షలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. అందులో గ్రూప్-1 ప్రిలిమ్స్ కూడా ఉంది. గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను జూన్ 11న తిరిగి నిర్వహిస్తామని కమిషన్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమ్స్‌తోపాటు.. ఏఈ, ఏఈఈ, డీఏవో పరీక్షలను రద్దు చేసింది. ఈ పరీక్షలను ఎప్పుడు నిర్వహిస్తారనేది తరువాత ప్రకటిస్తామని కమిషన్ ప్రకటనలో పేర్కొంది. పేపర్ లీకేజ్ అనేది గత ఏడాది అక్టోబర్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కంటే ముందే జరిగినట్టు సిట్ అధికారులు గుర్తించారు. గ్రూప్-1 పరీక్షకు 500 పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 3.86 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2.86 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో మల్టీజోనల్ వారీగా, రిజర్వేషన్ల వారీగా 25,050 మందిని మెయిన్స్‌కు అర్హులుగా టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. అయితే పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రధాన నిందితుడుగా ఉన్న టీఎస్‌పీఎస్సీ ఉద్యోగి ప్రవీణ్ కూడా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాశాడు. అతడికి 103 మార్కులు వచ్చాయి. అయితే అతను బబ్లింగ్ సరిగా చేయకపోవడంతో అతన్ని అనర్హుడిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 100 మార్కుల కంటే ఎక్కువగా వచ్చిన వారిని విచారించాలని భావిస్తున్నారు. ప్రిలిమ్స్ పరీక్షను 150 మార్కులకు నిర్వహించిన నేపథ్యంలో 100 కంటే ఎక్కువ వచ్చిన వారిని విచారించాలని .. అలా 100 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారి వివరాలను కమిషన్ కార్యాలయం నుంచి తీసుకున్నట్టు తెలుస్తోంది. వారిని విచారిస్తే నిజంగా వారు చదివి అన్ని మార్కులను తెచ్చుకున్నారా? లేకపోతే ప్రవీణ్ చేతివాటం వీరికి కూడా దక్కిందా? అనే అనుమానంతో ఈ విచారణను చేపట్టాలని సిట్ అధికారులు భావించారు. ఇప్పటికే ప్రాథమికంగా ఈ ప్రక్రియను ప్రారంభించినట్టు తెలుస్తోంది. అలాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ కాకుండా మిగిలిన పరీక్షలోన మంచి మార్కులు సాధించిన వారిని కూడా సిట్ అధికారులు పిలిచి విచారించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.

## అగ్నిప్రమాదాలపై కమిటీలతో కాలయాపన

మృతుల కుటుంబాలకు

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి

వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్

**హైదరాబాద్(చిక్కడపల్లి), మార్చి 18, ప్రభాతవార్త:** ప్రమాదాలు జరిగిన ప్రతీ సమయంలో ప్రభుత్వం కేవలం కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం మానుకుని చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ విమర్శించారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వప్నలోక్ కాంప్లెక్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.25లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కాంప్లెక్స్ శిథిలావస్తకు చేరిందంటూ ఫిర్యాదులు వచ్చినా కూడా పట్టించుకోని లంచగొండి అధికారులను వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తీసివేయాలని అన్నారు. నగరంలో గత కొంతకాలం నుంచి భారీ అగ్నిప్రమాదాలు సంభవించి ప్రజలు మరణిస్తుంటే ప్రభుత్వం స్పందించడం లేదని, కాలయాపనతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నగరంలో స్పెషల్‌డ్రైవ్ చేపట్టి పాత భవనాలను, కాంప్లెక్స్‌లను గుర్తించి కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావవేశంలో టిఎంపిఎస్ రాష్ట్ర మీడియా అధ్యక్షుడు మాదిరే నర్సింగరావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కేతాపాక నర్సింగ్, రాష్ట్ర మహిళా విభాగం కోఆర్డినేటర్ రోషిని విజయలక్ష్మి, లక్ష్మీబాయ్, మణెమ్మ, భూపాల్, రాజేష్, దానియేలు, ధనలక్షిమ, మోహన్, వేణు, రాధిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ఉద్యోగుల వేతన సవరణపై సిఎం జోక్యం చేసుకోవాలి

24న చలో విద్యుత్‌సౌధకు భారీ సన్నాహాలు

తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ జెఎసి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్తు ఉద్యోగుల వేతన సవరణ విషయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకరరావు, కోచైర్మన్ శ్రీధర్, కోకన్వీనర్ బీసీ.రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ సమస్యల పరిష్కారం వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టబోతున్నామని 24న ఛలో విద్యుత్తుసౌధ, 20న వరంగల్, 21న కెటిపిఎస్(పాల్వంచ)లో ఆందోళనకు సన్నాహక సమావేశాలుంటాయన్నారు. శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ విద్యుత్తు సంస్థలో పిఆర్‌సి-2022, ఈపీఎఫ్ ఒప జీపీఎఫ్(1999-2004), ఆర్టిజన్ ఇతర సమస్యల సాధన కోసం టిఎస్‌పి ఈజేఏసీ ఆధ్వర్యంలో 24న నిర్వహించతలపెట్టిన ‘ఛలో విద్యుత్తుసౌధ’ ఆందోళనకు సంబంధించి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 2022 ఏప్రిల్ 1 నుంచి వేతన సవరణ ఇవ్వాలని యాజమాన్యానికి నోటీసు ఇవ్వడం జరిగిందని, ఈ విషయంలో ప్రభుత్వం సంబంధిత శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చర్చలు జరిపినా కూడా సఫలీకృతం కాలేదని, జేఏసీ ఇప్పటికే పలుమార్లు నోటీసు ప్రకారం అన్ని నిరసనలు వాయిదా వేసుకోవడం జరిగిందని, ఉద్యోగుల వత్తిడిమేరకు 24న ‘ఛలో విద్యుత్తు సౌధ’ ఆందోళనను మాత్రం విజయవంతం అయ్యే విధంగా ఉధృతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తమకు టిఎస్ఎస్‌పిడిసిఎల్ సీఎండి ప్రభాకరరావుపై నమ్మకం ఉందని, ఉద్యోగులందరు సంతోషించే విధంగా వేతన సవరణ చేయాలని కోరారు. 1999 నుంచి 2004 వరకు ఉద్యోగంలో నియమించబడిన విద్యుత్తు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇచ్చిన నియామకపు ఉత్తర్వులో 1999 నుంచి జీపీఎఫ్‌ను తొలగిస్తున్నట్లుగాకాని ఈపీఎఫ్‌ను ఇస్తామని కానీ యాజమాన్యం ఇచ్చిన లెటర్‌లో ఎక్కడా లేదని, 1999లో నియమితులైన వారందరి జీపీఎఫ్ కూడా జమ చేయడం జరిగిందన్నారు. కాబటిన ప్రభుత్వంలో, కేంద్ర ప్రభుత్వంలో అమలవుతున్న విధంగా విద్యుత్తు ఉద్యోగులు కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఇతర సమస్యల్లో ఉద్యోగులందరికి నగదురహిత అన్‌లిమిటెడ్ మెడికల్ పాలసీ, కోటి రూపాయల టర్మ్‌లైఫ్ పాలసీ, ఈపీఎఫ్ ఉద్యోగులకు కూడా జీపీఎఫ్ ఉద్యోగుల మాదిరిగానే రిటైర్మెంట్ తర్వాత కూడా వైద్య సదుపాయాలు కల్పించాలని, జెన్‌కోలో పెండింగ్‌లో ఉన్న అలవెన్సులను విడుదల చేయాలని, గ్రాట్యూటీని రూ.16లక్షలకు పెంచాలని, ఈపీఎఫ్ ఉద్యోగులకు రూ.20లక్షలకు పెంచాలని, హెచ్‌ఆర్ ఏని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే విధంగా ఇవ్వాలని, పెన్షనర్లకు గ్రాట్యూటీని రూ.12లక్షల నుంచి రూ.16లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టిసన్ జీతభత్యాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ వైస్‌చైర్మన్ అనీల్, వజీర్, సంయుక్త కార్యదర్శి గోవర్ధన్, శ్యామ్‌మనోహార్, వెంకన్నగౌడ్, సుధాకర్‌రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణనాయక్, నాగరాజు, మోజెస్, శ్రీనివాస్, నితిన్‌కుమార్, అరవింద్‌కుమార్, రవీందర్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సదానందం, శ్రీనివాస్, పి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సౌధ పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకరరావు, కోచైర్మన్ శ్రీధర్, కోకన్వీనర్ బిసి రెడ్డి, సదానందం తదితరులు

# విద్యార్థులు పొందిన డిగ్రీలు సమాజానికి ఉపయోగపడాలి

## జెఎన్‌టియు 11వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** కోర్సు పూర్తయిన తరువాత విద్యార్థులు పొందే డిగ్రీలు సమాజానికి ఉపయోగపడాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. విద్యార్థులకు విద్యా బోధనతోపాటు యోగ, ధ్యానం వంటివి అలవాటు చేయాలన్నారు. శనివారం జరిగిన జేఎన్‌టీయూ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్ ఛాన్సలర్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 46 మందికి బంగారుపతకాలను అందజేశారు. స్నాతకోత్సవం సందర్భంగా 90వేల మందికి పట్టాలను అందించారు. స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ విద్యార్థులకు న మానవ విలువలను నేర్పాలన్నారు. ప్రస్తుత విద్యార్థులపై మొబైల్ ఫోన్ ప్రభావం బాగా పడిందన్నారు. పరీక్షల సరళి కూడా మారిందని.. దానివల్ల నాణ్యత ప్రమాణాల్లో తేడాలు వస్తున్నాయన్నారు. విద్యార్థుల్లో అసమానతలు పెరుగుతున్నాయని.. ఆత్మహత్యలు జరుగుతుండటమే అందుకు నిదర్శనమన్నారు. డిగ్రీలు, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ప్రభుత్వాలు కల్పించే విద్యా, పరిశోధనావకాశలను అందిపుచ్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పీహెచ్‌డీ సాధించడం అంతా ఆషామాషీ కాదన్నారు. అందుకు విద్యార్థుల కృషితోపాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందన్నారు. విద్యను సంతోషంతో నేర్చుకోవాలన్నారు. మానసిక ఉల్లాసం లేకుండా ఎన్ని డిగ్రీలు, పరిశోధనలు చేసిన ఫలితం శూన్యంగానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ ప్రస్తుతం రాజస్థాన్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీగా కొనసాగుతున్నారు. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్, రెక్టార్ ప్రొఫెసర్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. 11వ స్నాతకోత్సవం సందర్భంగా 90వేల మందికి పట్టాలతోపాటు వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 46 మంది విద్యార్థులకు బంగారు పతకాలు(గోల్డ్ మెడల్స్) పంపిణీ చేశారు. ఇందులో అత్యధికంగా 78,166 బీటెక్ పట్టాలు ఉన్నాయి. వాటితోపాటు బీఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, ఎంఎస్సీ, పీహెచ్‌డీ, పీజీ డిప్లమా ఇలా మొత్తంగా 26 కోర్సుల్లో పట్లాను అందజేశారు.



## దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

# బిజెపికి బిఆర్ఎస్ ప్రత్యామ్నాయం

### తెలంగాణ మంత్రి సత్యవతిరాథోడ్

**తిరుమల, మార్చి 18, ప్రభాతవార్తప్రతినిధి:** దేశప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ ,కేంద్రంలోని బిజెపికి ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటుచేశారని తెలంగాణామంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. దేశప్రజల ప్రయోజనాలను కాపాడటానికి బిఆర్ఎస్ సిద్ధమైందన్నారు. దేశంలో రాజకీయ పరిణామాలు రానున్నాయని, కేంద్ర దర్యాప్తుసంస్థలను బిజెపి జేబుసంస్థలుగా మార్చుకుని సిబిఐ,ఈడిని ప్రయోగిస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడి దేశప్రజల ప్రయోజనాలను కాపాడటంలో విఫలమయ్యారని విమర్శించారు. కేంద్రం తీరుపై నోరెత్తితే గొంతులను కేసులతో అణచివేస్తున్నారని ఆమె మండిపడ్డారు. తెలంగాణా ఉద్యమాన్ని కెసిఆర్ కొనసాగించి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసిన రీతిలోనే దేశప్రయోజనాలకోసం బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటుచేశారన్నారు. అన్ని పార్టీలతో కలసి ముందుకు వెళుతున్నారని చెప్పారు. దేశప్రజలు మంచిజరగాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు మంచిజరగాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు మంత్రి సత్యవతి తెలిపారు. శనివారం ఉదయం ఆమె తెలంగాణా ఎమ్మెల్యే భేటి సుభాష్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీతో కలసి విఐపి బ్రేక్ దర్శనంలో తిరుమలేశుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గుజరాత్ జెయింట్స్‌పై ఆర్సీబి విక్టరీ

## ప్రీమియర్‌లీగ్‌లో రెండో విజయం

## సాధించిన బెంగళూరు జట్టు

## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా సోఫి డివైన్

**ముంబయి, మార్చి 18 :** ప్రతిష్టాత్మకంగా సాగుతున్న మహిళా క్రికెట్ ప్రీమియర్‌లీగ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు రెండో విజయాన్ని సాధించింది. వరుస వైఫల్యాలతో పాయింట్లపట్టికలో అట్టడుగున్న ఉన్న ఆర్సీబీ జట్టు జూలు విదిల్చింది. గుజరాత్ జైయింట్స్ జట్టుపై ఎనిమిది వికెట్ల తేడాతో 27 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని సాధించింది. అంతకుముందు నాలుగు వికెట్ల నష్టానికి 188 పరుగులసాధించిన గుజరాత్ జట్టుపై రెండు వికెట్లనష్టానికి 189 పరుగులుసాధించి విక్టరీ



నమోదుచేసింది. నిర్దేశిత లక్ష్యాన్ని ఆర్సీబీ 15.3 ఓవర్లలోనే ఛేదించింది. ముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టులో ఓపెనర్ లూరా వోల్వార్డ్ 68 పరుగులుచేసింది. 42 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, రెండు సిక్స్‌లతో మెరుపు అర్ధసెంచరీ నమోదుచేసింది. గార్డనర్ 26 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో 41పరుగులుచేసింది. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి గుజరాత్ టీమ్ 188 పరుగులుచేసింది. ఆర్సీబీ బౌలర్లలో సోఫియా డివైన్, ప్రీతిబోస్ చెరోవికెట్ తీస్తే శ్రేయాంక పాటిల్‌కి రెండు వికెట్లు దక్కాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ స్నేహ్‌రాణా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఓపెనర్ సోఫియా డంక్లీ 16 పరుగులుచేసింది. పదిబంతుల్లో మూడు ఫోర్లతో ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఇక మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సబ్బినేని మేఘన 31 పరుగులుచేసింది. 32 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి మరో ఓపెనర్ లూరా దూకుడుగా ఆడింది. ఆ తర్వాత వచ్చిన గార్డ్‌నర్ చివరిలో హేమలత 16 పరుగులకు నాటౌట్‌గా నిలిచింది. హర్లీన్ డియోల్ 12పరుగులతో చివరివరకూ సాగింది. గుజరాత్‌మెరుగైన స్కోరును అందుకున్నా రాయల్ ఛాలెంజర్స్ జట్టు 15.3 ఓవర్లలోనే నిర్ణీత లక్ష్యం 189 పరుగులను సాధించి రెండో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. కాగా ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సోఫి డివైన్ నిలిచింది.

# తెలంగాణలోని సెర్ప్ ఉద్యోగులకు శుభవార్త

## ఏప్రిల్ నుంచి పేస్కేల్ అమలుకు ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 18:** తెలంగాణలోని సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలుకు సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సెర్ప్ ఉద్యోగుల కనిష్ట పే స్కేలు రూ.19వేల నుంచి రూ.58,850లు కాగా, గరిష్ట పేస్కేలు రూ.51,320,రూ 1,27,310లుగా నిర్ణయించింది.

సెర్ప్ ఉద్యోగులకు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి పేస్కేలు వర్తించనుంది. ఈ మేరకు పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మండల్ సమాఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్స్-రూ.19,000 నుంచి రూ. 58,850 వరకు, మండల్ బుక్ కీపర్స్-రూ.22,240 నుంచి 67,300 వరకు,కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్-రూ.24,280 నుంచి 72,850 వరకు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్స్- రూ.32,810 నుంచి 96,890 వరకు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్స్-రూ.42,300 నుంచి రూ.1,15,270 వరకు, ప్రాజెక్టు మేనేజర్స్ - రూ.51,230 నుంచి రూ.1,27,310 వరకు, డ్రైవర్స్-రూ.22,900 నుంచి 69,150 వరకు,ఆఫీస్ సబార్డినేట్స్-రూ.19,000 నుంచి రూ.58,850 వరకు, అడ్మినిస్ట్రేటీవ్ అసిస్టెంట్ ప్రాజెక్టు సెక్రటరీస్-రూ.24,280 నుంచి రూ.72,850 వరకు రాష్ట్ర ప్రభుత్వం పే స్కేలు అమలుకు ఉత్తర్వులు జారీ చేసింది.

సంస్థలోని 3,972 మంది ఉద్యోగులకు పేస్కేలు అమలు కానుంది. పేస్కేలు అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.58 కోట్ల మేర భారం పడనుంది. పేస్కేలు వర్తింపజేసినందుకు సెర్ప్ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రులు హరీశ్‌రావు,కెటిఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. పలు చోట్ల సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

# జనగణనలో కులగణన కోసం దేశవ్యాప్త ఉద్యమాలు

## ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకై బలమైన పోరాటాలు అవసరం

## బిసి సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య, ప్రొఫెసర్ కోదండరాం, విహెచ్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** త్వరలో కేంద్రప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో కులగణన కొరకు దేశవ్యాప్తగా ఉద్యమం చేపడుతున్నట్లు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. బిసిలకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రసాధన తరహాలో ఉద్యమాన్ని నిర్మిస్తున్నామని జాట్ ఉద్యమ తరహాలో ప్రతిబిసి తెగించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం కాచిగూడలోని బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో 62 బిసి కుల సంఘాలు, 36రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, 45కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు. దీనికి కోలా జనార్ధన్ అధ్యక్షత వహించారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, విహెచ్, కోదండరాం, గుజ్జ కృష్ణ తదితరులు

ఈసందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ క్రిమి లేయర్‌ను పూర్తిగా రద్దుచేయాలని ,బిసిలబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టసబల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన కోరారు. మాజీ ఎంపి వి.హను మంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసికులగణన చేపట్టా లని ఇందుకోసం చేసే పోరా టానికి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బిసిలకు కల్పించిన 27శాతం రిజర్వేషన్లు సరిగ్గా అమలు జరగడం లేదని అగ్రకుల పెత్తనం కొనసాగు తుండటం వల్ల బిసిలకు అన్యాయం జరుగుతుంద న్నారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సింగరేణితో పాటు ప్రభుత్వ రంగసంస్థలను కాపాడుకు నేందుకు బలమైన ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీలకు కేటాయిస్తున్న నిధుల్లో 40శాతం కూడా ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆస్తులను ప్రభుత్వాధినేతలు సంపన్నులకు పంపిణీ చేస్తున్నారని, అధికారాన్ని సంపాదన కోసం వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.

**చలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ ..**

కేంద్రప్రభుత్వం బిసిలకు 2లక్షల కోట్లు కేటాయించాలని బిసిలకు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3,4తేదీల్లో ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన చేపట్టనున్నట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఛలో డిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు.

# అన్నదాతకు అపారనష్టం

## కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన

**భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులుగా విపరీతంగా కురుస్తున్న వర్షాలకు లక్షలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. అనేక చోట్ల వడగళ్ళతో కూడిన భారీ వర్షాలకు పంటలు నేలకు ఒరిగి అన్నదాతను కన్నీటి పర్యంతం చేసినవి. దక్షిణ తమిళనాడు నుండి ఉత్తర కొంకణ్ వరకు ఉన్న ద్రోణి కారణంగా రాయలసీమ, తెలంగాణ విదర్భ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా మరో రెండు రోజులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైద్రాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిస్తూ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు సుమారు 40.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా .. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 29.1 మిల్లీ మీటర్‌లు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా దుమ్ముగూడెం మండలంలో 45.8 మిల్లీ మీటర్లు, బూర్గంపహాడ్‌లో 44.4, భద్రాచలంలో 37.6, అశ్వాపురంలో 34.8మిల్లీ మీటర్‌ల వర్షపాతం నమోదైంది. ప్రస్తుత సీజన్‌లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 90 వేల ఎకరాలు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 26వేల ఎకరాలలో మొక్కజొన్న సాగుచేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 18వేల ఎకరాలు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 121 ఎకరాల్లో మొక్కజొన్న అకాల వర్షానికి నేలకొరిగింది. ఎకరానికి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టి చేతికొచ్చే దశలో అకాల వర్షంతో పంట మొత్తం నేలకొరిగి వర్షార్పణం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా ఉద్యానవన పంటలు తీవ్రంగా నష్టపోయాయి. జిల్లాలో బొప్పాయి, అరటి, పుచ్చకాయ, కూరగాయలు, టమాటా, మునగ, తీవ్రంగా నష్టపోయాయి. పూత, పింది దశలో ఉన్న మామిడి తోటలు అకాల వర్షంతో పాటు ఈదురు కాలులకు ఆకుతో సహా రాలిపోయి బోడిబారాయి. ఈ సంవత్సరం వాతావరణం మామిడికు ప్రతికూల పరిస్థితులు కలిగి ఉండగా అత్యల్ప స్థాయిలో పూతకు వచ్చిన మామిడి చెట్లు కూడా ఈ అకాల వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నాయని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా పండించే మొక్కజొన్న, పత్తి, మిర్చి, ఈ అకాల వర్షాలకు దెబ్బతినడంతో దీనమైన స్థితికి రైతుల ఆర్థిక వ్యవస్థ చేరుకుందని, ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని, రైతు సంఘాలు కోరుతున్నాయి. ఖమ్మం జిల్లా వైరా మండలం ఖానాపురం గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి 3 ఎకరాలలో మొక్కజొన్న పంటను వేయగా అకాల వర్షానికి పూర్తిగా నేలమట్టం అయ్యింది. ఎకరానికి రూ.30వేలు ఖర్చు పెట్టానని, మరొక 10 రోజుల్లో కంకి కోత దశకు వచ్చే సమయంలో ఈ ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం పంటను నేలమట్టం చేసిందని, చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియడం లేదని, ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. భద్రాద్రికొత్త గూడెం జిల్లాలో చంద్రుగొండ, బూర్గంపహాడ్, ఇల్లందు, టేకులపల్లి, అశ్వాపురం, దుమ్ముగూడెం మండలాల్లో మొక్కజొన్న, మామిడి, పత్తి, మిర్చి, ఉద్యానవన పంటలు, వేలాది ఎకరాల్లో దెబ్బతిన్నాయి.



నేలమట్టం అయిన మొక్కజొన్న పంట

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో అకాలవర్షంతో యారం లక్ష్మీరెడ్డి అనే రైతుకు చెందిన 30 ఎకరాలలో మల్చింగ్ పదతుల్లో సాగుచేస్తున్న బొబ్బాయి తోటలో సుమారు 10 ఎకరాలు పంట నష్టం వాటిల్లింది. ఈదురుగాలులతో కురిసిన వర్షం అనంతరం రైతు పొలం వద్దకు వెళ్ళి చూడగా 10 ఎకరాల బొబ్బాయి తోటలో చెట్లు నేలమట్టానికి విరిగిపోయాయి. పంట చేతికి వచ్చే సమయంలో చెట్లు విరిగిపోవడం చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని లక్ష్మీరెడ్డి ప్రభాతవార్తతో వాపోయారు. పంట నష్టాన్ని తక్షణమే ప్రభుత్వ అధికారులు అంచనా వేసి నూరు శాతం పంట నష్టం అందించాలని కోరారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను ఉద్యానవన పంటలను అంచనా వేయడానికి వ్యవసాయ అధికారులు సర్వే ప్రారంభించారు. పంట నష్టం అంచనాలను నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తామని భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ .. మరొక రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు కళ్ళాల్లో ఉన్న పంటలను వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లకు తరలించి పట్టాలను కప్పి పంట తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా కోత దశలో ఉన్న పంటలను వర్షాలను దృష్టిలో పెట్టుకుని అవకాశం ఉన్నంతవరకు రెండు రోజులు వాయిదా వేసుకోవాలని సూచించారు.

# పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు

## మాట్లాడిన కేంద్ర మంత్రి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని అసలు కోరనేలేదని కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు దేశ అత్యున్నత చట్టసభ పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పారని, తన తప్పుడు ప్రకటనను ఉపసంహరించుకొని కేంద్ర మంత్రి క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి ఇప్పటికైనా తన తప్పుడు ప్రకటనలు సవరించుకొని వాస్తవాలతో కూడిన తాజా ప్రకటనను పార్లమెంట్‌లో ప్రకటించాలని లేని పక్షంలో కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్‌పై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని వినోద్ ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

# ఔషధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలి

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణలో ఔషధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన కిసాన్ మేళాలో మాట్లాడుతూ ఔషధ మొక్కల నుండి వచ్చే మందులు వాడడం ఆరోగ్యానికి మంచిదన్నారు. సహజమన ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోందని చెప్పారు. పంట పండిన తర్వాత జరిగే వ్యాపారం, దోపిడీ, చిక్కులు, అవమానం మూలంగా రైతులు ముందుకు సాగలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. కాగా దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి అవుతోందని, అయితే కేంద్రం దీన్ని కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రవాణాకు రూ.6,055 కోట్ల ఆదాయం

## మంత్రి అజయ్ సమీక్ష

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖకు ఇప్పటి వరకూ 6,055 కోట్ల రూపాయల మేర రెవెన్యూ సమకూరింది. గత ఏడాదితో ఇదే కాలానికి పోలిస్తే 2,309 కోట్ల రూపాయలు అదనంగా వచ్చింది. మరోరో 10 రోజుల్లో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరాంతానికి రవాణా శాఖకు మొత్తంగా 6,285 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం సమకూరుతుందని అంచనా. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖకు 3,971 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ మేరకు శనివారం రవాణా శాఖ మంత్రి పి అజయ్‌కుమార్ రవాణా శాఖ ఆదాయంపై సమీక్షించారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా పన్నులు కట్టకుండా తిరుగుతున్న 21,347 వాహనాలను తనిఖీ చేసి 54.21 కోట్ల రూపాయల మేర పన్నులు, 9.37 కోట్ల రూపాయల అపరాధ రుసుం మొత్తం 63.58 కోట్ల రూపాయలను వసూలు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

# అధికారం కాంగ్రెస్‌దే

≫ తెలుసుకుంటూ నేను విన్నాను, నేను ఉన్నాను, అని ధైర్యం చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ సమస్యలను పరిష్కారిస్తామన్న నమ్మకాన్ని కలిగించి పాదయాత్రలో భట్టి విక్రమార్క ముందుకు సాగారు.

**కాంగ్రెస్ హాయంలో తవ్వించిన చేతబావే దిక్కయింది...**

మిషన్ భగీరథ పేరు చెప్పి కోట్లాది రూపాయలు వెచ్చించి, సురక్షితమైన తాగునీటిని అందిస్తామని ఊదరగొడుతున్న అది ప్రజల చెంతకు చేరలేదని, ఈ పథకం అధికారుల యొక్క కాంట్రాక్టర్ల యొక్క జేబులు నింపడానికేనని ఆరోపించారు. కొండాపూర్ నుంచి ప్రారంభించిన పాదయాత్ర ఇంద్రవెల్లికి బయలుదేరుతుండగా మార్గమధ్యంలోని దస్నాపూర్ గూడ గ్రామానికి చేరుకొగా ప్రజలు ఎదురొచ్చి తమ సమస్యలను విన్నవించారు. గూడెంలో 70 ఏళ్ల ఉన్నాయని గత కాంగ్రెస్ హయంలో తవ్వించిన ఒక్క చేత బావి మాత్రమే తాగడానికి తమకు దిక్కైందని వాపోయారు. కమిషన్ల కోసం మిషన్ భగీరథ పథకంలో రెండు వాటర్ ట్యాంకులు నిర్మించి బిల్లులు తీసుకొని వాటికి ఇప్పటి వరకు కూడా నీటిని సరఫరా చేయలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలం వస్తే ఈ చేత బావి కూడా అడుగంటి పోవడం వల్ల మూడు కిలోమీటర్ల దూరం పోయి మంచినీళ్ల తెచ్చుకోవాల్సిన దుస్థితి ప్రతి ఏటతాము అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేతబావి సందర్శించిన భట్టి విక్రమార్క మహిళలతో మాట్లాడారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు బదులిచ్చారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడుగగా ఏ ఒకటి రావడం లేదని జనం చెప్పడంతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది. బడుగు బలహీన ఆదివాసి గిరిజనుల బతుకులు మారడానికి తప్ప కెసిఆర్ కుటుంబం బాగుపడడానికి కాదు అని భట్టి విక్రమార్క వారితో అన్నారు. మీరు చెప్పిన ప్రతి సమస్యను తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వారికి హామి ఇచ్చారు.

**---పిట్ట బొంగరంలో రచ్చబండ....**

పాదయాత్ర భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిట్ట బొంగరం గ్రామంలోని హనుమన్ దేవాలయం వద్ద గ్రామస్థులతో రచ్చబండ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు నుంచి అందుతున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. గిరిజన గ్రామలకు ఐటీడీఏ పీఓ రావట్లేదని సమస్యలు తీర్చడం లేదని హామీలు ఇచ్చే అధికారులను ప్రభుత్వం తక్షణమే బదిలీ చేస్తుందని దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు తమ ఆవేదన వెలిబుచ్చారు. ఐటీడీఏ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయం చేసుకోవడానికి కావలసిన సాయం అందడం లేదని అన్నదాతలు తమ సమస్యలు విన్నవించారు.

# లీకేజీలో కెటిఆర్ పిఎ హస్తం

≫ శనివారం కామారెడ్డిలో పాదయాత్ర నిర్వహించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా పబ్లిక్ సర్వీసు కమిషన్ పేపర్ లీకేజీ వ్యవహారం ఇంకా ప్రాథమిక దర్యాప్తు స్థాయిలోనే ఉండగానే మంత్రి కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి ఇద్దరికే ప్రమేయం ఉందని ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే పోలీసులు 9 మందిని అరెస్ట్ చేశారని, ఇంకా చాలా మంది ప్రమేయం ఉందని దర్యాప్తు బృందం స్పష్టం చేస్తుంటే అందుకు భిన్నంగా మంత్రి మాట్లాడటం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. లీకేజీ వ్యవహారంలో సిబ్బంది చేతివాటానికి వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, వారి పేర్లు బయటకు రావాలని డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్ పిఏ స్వగ్రామం మల్యాలలో వంద మందికి పబ్లిక్ సర్వీసు కమీషన్ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షల్లో వందకు పైగా మార్కులు వచ్చాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేలాలంటే సిబిఐతో దర్యాప్తు చేయించాలని, ఒకవేళ ఆ సంస్థపై అనుమానాలు ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని ఆయన అన్నారు. తమ ప్రభుత్వంలో మొదటి సారి ప్రశ్నపత్రంలో లీకైనట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారని, పలుమార్లు లీకేజీలు జరిగాయని రేవంత్ అన్నారు.


2015లో సింగరేణి ఉద్యోగాల భర్తీ ప్రశ్నపత్రం లీకైందని ఆయన అన్నారు. ఇందులో కేసీఆర్ కుమార్తె కవితకు భాగస్వామ్యం ఉందని అప్పట్లో ఆరోపణలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 2016లో ఎంసెట్ ప్రశ్నపత్రం లీకైందని, మూడు సార్లు అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి వచ్చిందని ఆయన వివరించారు. 2017లో మరోసారి సింగరేణి నియామక పత్రం లీకైందని, 2019లో ఇంటర్ మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిందని ఆయన అన్నారు. 60 వేల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆయన విమర్శించారు.

ఎలాంటి అనుభవం లేని గ్లోబరీనా సంస్థకు ఇంటర్ మూల్యాంకనం బాధ్యతలు అప్పగించడంతో గందరగోళం ఏర్పడిందని ఆయన అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో సుమారు 23 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన వివరించారు. అప్పట్లో గ్లోబరీనా సంస్థ విషయంపై ప్రశ్నించినందుకు మధుసూదన్ రెడ్డిపై ఎసిబి దాడులు చేయించి జైలులో పెట్టించారని రేవంత్‌రెడ్డి అన్నారు. రద్దు చేయడం గొప్పగా కేటీఆర్ మాట్లాడుతున్నారని, 155 నోటిఫికేషన్లు 37 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారని, అయితే గతంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ప్రకటించిన విషయం గుర్తు చేసుకోవాలని రేవంత్ ఎద్దేవా చేశారు.తెలంగాణ వచ్చినప్పటి నుంచి జరిగిని అన్ని పరీక్షలపైనా, నియామకాలపైనా విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.

మంత్రి కేటీఆర్ ఈ లీకేజీ వ్యవహారంతో సంబంధం లేదని చెబుతున్నారని, అలాంటప్పుడు రివ్యూ ఎలా నిర్వహిస్తారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడకుండా కేటిఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. విచారణ అధికారులను, సిట్ అధికారులను, మంత్రివర్గాన్ని ఎందుకు ఈ సమీక్షా సమావేశానికి పిలవలేదని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ షాడో సిఎంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటి వరకు లీకేజీ వ్యవహారంలో అరెస్ట్ చేసిన 9 మందిని ఎందుకు విచారించలేదని ఆయన అన్నారు. ఈ వ్యవహారంలో బిఆర్ఎస్‌లో ఉన్న పెద్ద తలల్ని ఎందుకు కాపాడుతున్నారని ఆయన చెప్పారు. రాజశేఖర్, ప్రవీణ్‌లు పెద్దలకు తెలియకుండానే ఈ వ్యవహారాన్ని నడిపారా అని ప్రశ్నించారు.

ఇంటి దొంగలు బయటపడతారనే కేటీఆర్ హడావిడిగా బయటకు వచ్చారని ఆరోపించారు. కేసును పూర్తిగా నీరుగార్చేందుకు కేటీఆర్ కుట్రతో వ్యవహరిస్తున్నారని అన్నారు. కల్వకుంట్ల ప్రభుత్వం అగ్నిపరీక్షలకు నిలబడాలని, అప్పటివరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిపేటలోని గాంధారి మండల కేంద్రంతో నిరుద్యోగ నిరసన దీక్ష చేస్తామని వివరించారు. కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, 21న గవర్నర్‌ను కలిసి పరిణామాలను వివరిస్తామని ఆయన వివరించారు. ముందు నుంచి ఈ వ్యవహారంలో ప్రభుత్వం అయోమయం సృష్టిస్తోందని, ముందు హనీట్రాప్ అన్నారని, రెండోసారి హ్యాకింగ్ అని, మరోసారి లీకైందని చెప్పుకుంటూ వచ్చారని ఆయన అన్నారు. నిజాలు బయటకు వస్తుండటంతో పరీక్షలను రద్దు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. లీకేజీ వ్యవహారంలో అరెస్ట్ అయిన వారిలో ఒకరు బిజెపీ వ్యక్తి అని బిఆర్ఎస్ చెబుతోందని, రెండో ముద్దాయి బిఆర్ఎస్ వ్యక్తి అని బిజెపీ చెబుతోందని ఇద్దరూ కలిసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు.

# 'భోళాశంకర్'లో ప్రత్యేక పాత్ర



మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్.. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామ బ్రహ్మం సుంకర అత్యంత భారీగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. తమన్నా హీరోయిన్, కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సిస్టర్ పాత్రలో నటిస్తోంది.. కాగా నటుడు సుశాంత్ ఈచిత్రంలో చాలా ప్రత్యేకమై లవర్‌బాయ్ తరహా పాత్రలో నటిస్తున్నట్టు మేకర్స్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సుశాంత్ పుట్టిన రోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. సుశాంత్ లీడ్ రోల్‌సతోపాటు ఇతర హీరోల సినిమాల్లో కీలకపాత్రలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈచిత్రంలో సుశాంత్ పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. క్రియేటివ్ కమర్షియల్స్ తో కలిసి అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది..

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' ఫస్ట్‌సింగిల్

'నాంది' మూవీతో కమర్షియల్ హిట్ అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ మూవీ ఉగ్రం..తో వస్తున్నారు. అల్లరి నరేష్‌ను ఫెరోషియస్ పోలీస్‌గా చూపించిన ఉగ్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



ఈచిత్రం ఫస్ట్ సింగిల్ దేవేరి..ను మార్చి 19న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. వర్షం పడుతుండగా అల్లరి నరేష్, మిర్నా బైక్‌పై కూర్చొని ఉన్న అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చూస్తుంటే దేవేరి ఒక అందమైన రొమాంటిక్ మెలోడీ అన్పిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఉగ్రంను షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. తూమ్ వెంకట్ కథ అందించారు.. అబ్బూరి రవి డైలాగులు రాశారు. ఈ ఏడాది వేసవిలో సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు.

# ప్రేక్షకుల ముందుకు 'హెబ్బులి'

ఎంమోహన శివకుమార్ సమర్పణలో సిఎంబి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చ సుదీప్, అమలాపాల్ జంటగా ఎస్‌కృష్ణ దర్శకత్వంలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ హెబ్బులి.. ఈచిత్రం కన్నడలో విడుదలై మంచి హిట్ అందుకుంది.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా



తెలుగులో ఈనెల 31న గ్రాండ్‌గా విడుదల కానుంది.. నిర్మాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీకెన్సులు, రొమాంటిక్ యాంగిల్‌లో కూడిన మంచి కమర్షియల్ ఓరియెంటేషన్ కంటెంట్ ఉందన్నారు.కన్నడలో విడుదలై పెద్ద సంచలన విజయం సాధించిదని తెలిపారు. ఇపుడు తెలుగులో విడుదల చేస్తున్నామని అన్నారు. ఈనెల 31న తెలుగులోగ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# దేవరాజ్ తనయుడు హీరోగా.. 'వైరం'

యువాన్స్ నాయుడు సమర్పణలో శ్రీఫ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి పిక్చర్స్ సంస్కృతి ప్రొడక్ష్, సర్తాక్ పిక్చర్స్ బ్యానర్పలై దేవరాజ్ తనయుడు ప్రణం దేవరాజ్ హీరోగా పరిచయం అవుతున్న ఈసినిమాకు సాయి శివం జంపాన దర్శకత్వంవ హిస్తున్నారు.. కె.మల్లికార్జున నిర్మిస్తున్న చిత్రం వైరం..టీజర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా సీనియర్



నటుడు దేవరాజ్, చంద్ర దేవరాజ్ చేతులమీదుగా శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి బ్యానర్‌లోగోను లాంచ్ చేశారు. బెనర్జీ, కాశీవిశ్వనాథ్ చేతులమీదుగా వైరం టీజర్‌ను విడుదల చేశారు. దేవరాజ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు తనను ఎంతాగానో ఆదరించారని, ఇపుడు వస్తున్న నాకుమారుడిని కూడ అదేవిధంగా ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు చెప్పిన కథ బాగా నచ్చిందన్నారు.. మేకర్స్‌కు మంచి పేరుతీసుకురావాలన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత జె.మల్లికార్జున, చిత్ర దర్శకుడు సాయి శివన్ జంపాన, చిత్ర హీరో ప్రణం దేవరాజ్, కోప్రొడ్యూసర్ అరిసిరాల కల్యాణ్ శాస్త్రి, నటుడు విన్ను మద్దిపాటి, కాశీ విశ్వనాథ్, బెనర్జీ, గరుడ రామ్, హీరోయిన్ మోనాల్ మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: జాన్వీకపూర్

# దిల్ రాజుసార్ అభినందనలు మర్చిపోలేనివి



దిల్ రాజు సారథ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. మార్చి 3న విడుదలైంది. మంచి హిట్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఈసందర్భంగా హర్షిత్, హన్షిత మాట్లాడుతూ, ఈ చిత్రం సక్సెస్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నామని అన్నారు.. ఏదైనా సరే కొత్తగా ట్రై చేయాలనేదే మా ప్రయత్నం అననఅనరు. వేణు కథ చెప్పినపుడు మన ఊరిలో జరిగే పరిస్థితులన్నీ గుర్తుకొచ్చాయన్నారు. గైడెన్స్ పాయింట్‌ఆఫ్ వ్యూలో రాజుగారు, శిరీష్‌గారు సలహాలు తీసుకునేవాళ్లమని కానీ ఫైనల్ నిర్ణయం మా ఇద్దరిదే అన్నారు. రాజుగారు చాలా సార్లు సినిమాను చూశారని, మా ఇద్దరినీ హత్తుకుని ఎంత గొప్ప సినిమా తీశారో మీకు తెలియటం లేదు. భవిష్యత్తులో మీరు ఎన్ని గొప్ప సినిమాలైనా తీయొచ్చు కానీ ఇది మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. మా బ్యానర్‌లో న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఎపుడూ సిద్ధమే అన్నారు. అందుకు ఓ టీం కూడ ఉందన్నారు.

# రాహుల్ సిప్లిగంజ్ 'ఓ సుందరి' పాట రిలీజ్



హిట్ చిత్రాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నవీన్ బేతగంటి దర్శకుడిగా మారి తెరకెక్కిం చిన చిత్రం రామన్న. యూత్ సిల్లీమాంక్స్ స్టూడియోస్ సమర్పణ లో ఫైర్‌ప్లై ఆర్ట్స్ పతాకంపై రూపొందిన ఈచిత్రానికి రజనీ నిర్మాత.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. చిత్రీకరణ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈమూవీపై ఇప్పటికే మంచి అంచనాలున్నా యి.. తాజాగా ఓలిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. అనిల్‌గీల, శ్రీకాంత్ అయ్యంగార్, తాగుబోతు రమేష్, రోహిణి తదితరులు నటిస్తున్నారు.

## నేను నా పట్ల దయతో ఉండను.



ప్రముఖ ఓటిటి జీ5 ఛానల్‌లో మార్చి 3నుంచి స్ట్రీమింగ్ అవుతున్న పీరియాడిక్ డ్రామా వెబ్‌సిరీస్. 'తాజ్ డివైడెడ్ బై బ్లడ్'.. ఈసిరీస్‌ను కాంటిలో పిక్చర్స్ రూపొందింది.. ఇందులో స్టార్ హీరోయిన్ ఆదితిరావు హైదరి ప్రధానపాత్రలో నటిం చారు. ఈ సిరీస్ గురించి అదితిరావు హైదరి చాలా ఆసక్తికరమైన విషయాలు వెల్లడిం చారు.. అనార్కలి పాత్ర నా దగ్గరకు వచ్చి నపుడు నేను చేయగలనా..అని ఆలోచిం చాను.. అయిదే దర్శకుడు నాపై నమ్మకం ఉంచినందుకు చాలా ఆనందం అన్పించింది.. ఆ సమయంలో నేను చేయనని చెబితే వారు ఒప్పుకునేలా లేరు కూడ.. మొగల్ ఈ ఆజామ్ కు భిన్నమైన కోణంలో ఈసినిమా చెప్పబడుతుందని వారు ఆ సమయంలో చెప్పారు.. అయితే కొందరు మధుబాలగారితో నన్ను ప్రేక్షకులు పోల్చి చూసుకుంటారు. కాబట్టి ఆలోచించుకో అని అన్నారు. నిజంగానే అలాంటి పోలికలను ప్రేక్షకులు చూస్తే వాటిని ఆశీర్వాదంగానే చూస్తాను. ఏపాత్ర అందరూ అనుకున్నంత సులభమైతే కాదు.. తెలుగులో నేను నటించిన సమ్మోహనం మూవీలోని పాత్రకూడ చాలా ఛాలెంజింగ్‌గా ఉండింది.. ఓ నటిగా దర్శకుడు ఏం అనుకుంటున్నారో దాన్ని మనం ప్రజెంట్ చేయగలగాలి.. ఏదోపాత్ర ఉంది కదా చేసేద్దాం అనే కోణంలో కాకుండా దాన్ని మనం పూర్తిగా స్వీకరించి స్క్రీన్‌పై ప్రజెంట్ చేసినపుడు ప్రజల హృదయాల్లో చాలా రోజులపాటు గుర్తుండిపోతాం.. నేను నా పనిని ప్రేమిస్తున్నాను.. అందుకనే నా పాత్రలు వాటికి సంబంధించిన పెర్ఫామెన్స్‌ల్లో పూర్తిగా లగ్నమైపోతాను.. తాజ్ డివైడెడ్ బై బ్లడ్ సిరీస్‌లో నేను చేసిన అనార్కలి పాత్ర నాకు పూర్తిగా ఛాలెంజింగ్‌గా ఉంటుంది. ఎందుకంటే అదొక చారిత్రాత్మక పాత్ర. అందులో మనం క్రియేటివితో పాటు మన ఊహాత్మకతను కూడ జోడించాల్సి ఉంటుంది.. అనార్కలి పాత్రను సరికొత్తగా చిత్రీకరించిన విధానం నాకు నచ్చింది.. సుతిమెత్తని మనస్తత్వం ఉన్న అమ్మాయి.. ఆమెకు ఆమే అందమైన భూషణం. .అందుకే ఆమెచాలా ప్రత్యేకంగా అన్పిస్తుంది.. నా దృష్టిలో ప్రేమను మంచి శక్తివంతమైన అంశం ఇంకోటి ఉండదు. అనార్కలి పాత్రలో నటించటం వల్ల నేను ప్రత్యేకంగా అర్థం చేసుకున్నది అదే. మనసుకు ఏం అన్పిస్తే అది చేసేటపుడు అసలు భయం ఉండదు.. మన కలలను సాకారం చేసుకోదగ్గ స్వేచ్ఛ ఉండటాన్ని మించిన అదృష్టం మరొ కటి ఉండదు. నేను నా పట్ల దయతో ఉండను. ఎల్లప్పుడూ కఠినంగానే వ్యవహరిస్తుంటాను. స్వీయ విమర్శలు ఎక్కువగా చేసుకుంటాను.. ఎప్పటికపుడు నన్ను నేను బెటర్‌గా చూసుకోవాలను కుంటాను..

# విశ్వక్‌సేన్ పూర్వ జన్మసుకృతం: ఎన్టీఆర్

విశ్వక్‌సేన్ తొలిపాన్‌ఇండియా మూవీ దాస్కి కా ధమ్కీ.. విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత కూడ. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల చేసిన పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఈనెల 22న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఆస్కార్ అందుకుందంటే దానికి కారణం కీరవాణి, రాజమౌళి, చంద్రబోస్, రాహుల్, కాలభైరవ, ప్రేమ్‌రక్షిత్ ఎంతకారకులో



వీరందితోపాటు తెలుగు చిత్రసీమ, భారత చిత్ర సీమ అంతే కారణం అన్నారు. విశ్వక్ ప్రతిభా పాటవాలు తెలిసిందే అన్నారు. ఇంత తక్కువ సమయంలో అంత పరిణితి అందరికీ సాధ్యపడదు అన్నారు. ఇది విశ్వక్ పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈచిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్‌గారు ఇక్కడకు వచ్చింది నా ఒక్కడి కోసం కాదని, ఆయన అభిమాని కోసం ఇచ్చిన మాట కోసం సరిగ్గా నిద్రలేకపోయినా సరే వచ్చారని అన్నారు. ఈచిత్రాన్ని ఉగాదికి ఈనెల 22న విడుదల చేస్తున్నా మని అన్నారు. కార్యక్రమంలో నివేదా పేతురాజ్, కరాటే రాజు, ప్రసన్నకుమార్, హను రాఘవపూడి, హైపర్ ఆది, సంగీత దర్శకుడు లియోన్ జేమ్స్ తదితరులు మాట్లాడారు.

# సమ్మర్‌లో 'సామజవరగమనా'

సందీప్ కిషన్ హీరోగా విఐ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఊరుపేరు భైరవకోన, శ్రీవిష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సామజవరగమనా.. చిత్రాలను హాస్య మూవీస్ బ్యానర్‌పై అనీల్ సుంకర సమర్పణలో నిర్మిస్తున్నారు రాజేష్ దండా.. ఈరెండు చిత్రాల విశేషాలను మీడియాతో ఆయన పంచుకున్నారు. ఆయన మాటల్లోనే.. స్వామిరారా చిత్రంతో దర్శకుడిగా నా ప్రయాణం మొదలైంది.. దాదాపు 82 చిత్రాలకు డిస్ట్రిబ్యూటర్‌గా చేశాను. సందీప్ కిషన్ గారితో ఉన్న పరిచయం వల్ల కేరాఫ్ సూర్య సినిమాకు కోప్రొడ్యూసర్‌గా చేశాను.. తర్వాత ఒక్కక్షణం, నాంది సినిమాలకు కోప్రొడ్యూసర్‌గా చేశాను.. నాంది విడుదల తర్వాత మనమే ఎందుకు నిర్మాతగా చేయకూ డదని అన్పించింది. .టైగర్‌సినిమా నుంచి సందీప్ కిషన్, విఐ ఆనంద్ నాకు మంచి ఫ్రెండ్స్.. అలా హాస్య మూవీస్ బ్యానర్ స్టార్ట్ అయ్యింది.. అనిల్‌సుంకర గారి సపోర్ట్‌తో మరో రెండు



సినిమాలు స్టార్ట్ అయ్యాయి.. సామజవరగమనా సమ్మర్‌లో విడుదల అవుతుంది.. ఊరు పేరు భైరవకోన చాలా పెద్ద స్కిల్‌లో సూపర్ నాచరుల్ ఫాంటసీగా చేస్తున్నాం.. చాలా సీజీ వర్క్ ఉంటుంది.. జూలై లేదా ఆగస్టులో విడుదలకు ప్లాన్‌చేస్తున్నాం.. ఊరు పేరు భైరవ కోనలో గ్రాండ్ విజువల్స్, ఫన్, మంచిపాటలు ఉంటాయి. మంచి కమర్షియల్ సినిమా.. టైటిల్ విషయంలో అన్నీ కథ ప్రకారం కుదురుతున్నాయి.. సామజవరగమనా.. క్యాచీగా ఉంటుందని టైటిల్ పెట్టాం.. ఉగాదికి ఒక పాటను రిలీజ్ చేస్తన్నా. నా వరకు ప్రొడక్షన్ బావుందని భావిస్తున్నాను.. మనకి నచ్చినకథని నిర్మించామనే తృప్తి ఉంటుంది.. ఆగస్టులో నరేష్‌గారితో సోలోగా ఒక సినిమా చేయబోతున్నా.. సుబ్బుగారు దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీవిష్ణుతో మరో సినిమా చర్చలో ఉంది.. సాయిధరమ్‌తేజ్ గారు నాకు ఇష్టమైన హీరో. ఆయనతో ఒక సినిమా చేయాలని ఉంది.. నాంది దర్శకుడు విజయ్ కనకమేడలతో కూడ ఒక సినిమా చేయాలనే ఆలోచన ఉంది.

# విజయ్ అంతోనీ 'బిచ్చగాడు -2'

వైవిధ్యమైన సినిమాలతో తమిళ్‌లో తనదైన శైలిలో రాణిస్తున్న హీరో విజయ్ అంటోనీ.. బిచ్చగాడు మూవీతో తెలుగులోనూ స్టార్డమ్ తెచ్చుకున్నారు ఈ మూవీ అయనికి తిరుగులేని మార్కెట్‌ను ఇచ్చింది. ప్రస్తుతం బిచ్చగాడుకు సీక్వెల్‌గా మరో సినిమాతో రాబోతున్నారు. విజయ్ ఈచిత్రాన్ని తనే నిర్మిస్తూ డైరెక్ట్ చేస్తుననఆనరు. దర్శకత్వంతోపాటు, సంగీతం, ఎడిటింగ్




బాధ్యతలు కూడ ఆయనే నిర్వహిస్తున్నారు.. బిచ్చగాడు2 అనే టైటిల్‌తో పాటు బికిలి అనే టైటిల్‌కూడపెట్టారు.. అయితే ఈ బికిలి అనే పదానికి అర్థం చెప్పారు.. లేటెస్ట్ ఈ మూవీ నుంచి లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. బిచ్చగాడు విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.. దీంతో రెండు భాగంపై భారీ అంచనాలున్నాయి.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచ్త్రిరం ఈ వేసవి బరిలోనే విడుదల కానుంది..

# యోగేశ్వర్, అతిథి జంటగా 'పరారీ'

శ్రీ శంకర్ ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిది జంటగా , సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మించిన చిత్రం పరారీ.. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఈచిత్రం మార్చి 30న



విడుదల కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా ప్రముఖ రాజకీయ నేత అంజన్‌కుమార్ యాదవ్ సీనియర్ నటుడు సుమన్, ప్రసన్నకుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చంద్రమహేష్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రతాని రామకృష్ణగౌడ్‌లు థియేట్రికల్ ప్రోమోను విడుదల చేశారు. నటి కవిత సాంగ్ ప్రోమోను విడుదల చేశారు.. కార్యక్రమంలో సిహెచ్ హనుమంతరావు, గాలి అనిల్‌కుమార్, రవతు కనకయ్య, పొన్నం ప్రభాకర్,.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మెరిపించే మార్గాలివిగో !

సరిగ్గా ఏదైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్! అందంగా కనిపించానుకున్నప్పుడే అలసట వేధిస్తుంటుంది. ఈ ప్రత్యేక రోజున మీదీ ఇదే పరిస్థితా? మెరిపించే చిట్కాలివిగో...

- ప్రత్యేకమైన రోజు మరింత అందంగా కనిపించానుకోవడం సహజమే! ఈ సమయంలో వచ్చే మొటిమలు లుక్‌ని మార్చేస్తుంటాయి. వేప పోడిలో తగినన్ని గులాబీ నీటిని కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేసుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. మొటిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికీ లోతైన శుభ్రత. ఎక్కువమంది ఉండే సమయమిది. సమయాభావం, చాక్లెట్ లేదా ఓట్‌మీల్ స్క్రబ్‌తో ముఖాన్ని రుద్దేయండి. అందుబాటులో లేకపోతే బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని టేబుల్ స్పూను తీసుకొని దానికి చెంచా చొప్పున పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నచ్చిన పండు లేదా టొమాటోగానీ, బంగాళాదుంప రసం కానీ పట్టించి ఆరాక కడిగేస్తే సహజ మెరుపు వచ్చేసినట్టే ! సమయం లేదనుకుంటే పింపుల్ ప్యాచ్‌లనూ ఆశ్రయించొచ్చు.
- నిద్ర లేకపోవడం, పని ఒత్తిడి, ఎండలో తిరగడం.. చర్మంలో తేమను పోగొట్టేవెన్నో ! మేకప్ వేసినా ఆ వెలితి కనిపిస్తూనే ఉంటుంది. ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొబ్బరి లేదా బాదం నూనెను ముఖానికి, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత హైలురోనిక్ యాసిడ్ లేదా విటమిన్ ఇ నూనెలున్న మాయిశ్చరైజర్‌ని రాస్తే సరి. చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ కనిపిస్తుంది.
- అందమైన చర్మానికి పార్లర్‌కి వెళదామనుకుంటున్నారా? అసలే

# మహిళల్లో చైతన్యం తెచ్చేది మహిళలే

అమ్మతనం.. మహిళల జీవితాల్లో ఎన్నో సంతోషాలు మోసుకొస్తుందీ దశ. వాటితో పాటే శారీరక మార్పులు, బరువు పెరగడం, నిద్రలేమి, ఒత్తిడికి గురవడం.. వంటి సమస్యలతో చాలామంది తల్లులు డిప్రెషన్‌లోకి కూరుకుపోతుంటారు. దీనికి విరుగుడు మన ఆరోగ్యం. ఫిట్‌నెస్‌పై స్వయంగా శ్రద్ధ చూపడమే అంటున్నారు వదోదరకు చెందిన ప్రియాంక కపూర్. స్వయంగా ఈ సమస్యను ఎదుర్కొన్న ఆమె. తనలాంటి తల్లులు ఈ సమాజంలో ఎంతోమంది ఉన్నారని గ్రహించి వారికి అండగా నిలబడాలని నిర్ణయించుకున్నారు. ఆ ఆలోచనతోనే ఓ ఆన్‌లైన్ కమ్యూనిటీని ప్రారంభించారు. 'మహిళలే మహిళల్లో చైతన్యం తీసుకురాగలర'ని నమ్మే ఆమె. ఈ వేదికగా కొత్తగా తల్లైన ఎతోమంది మహిళల్లో స్ఫూర్తి రగిలిస్తున్నారు.

ప్రియాంక కపూర్ ఢిల్లీలో పుట్టి పెరిగారు. ఢిల్లీ యూనివర్సిటీలో డిగ్రీ, పంజాబ్ టెక్నికల్ యూనివర్సిటీ నుంచి ఎంబిఎ పూర్తిచేసిన ఆమె. తన చదువుకు తగ్గ ఉద్యోగం సంపాదించుకున్నారు. ఇంతలోనే వివాహం కావడంతో భర్తతో కలిసి వదోదరలో స్థిరపడ్డారామె.

**స్వీయానుభవతో రియలైజై...** పెళ్లైన ఐదేళ్లకు పాపకు జన్మనిచ్చిన ప్రియాంక.. ప్రసవానంతర సెలవు తీసుకొని పాప ఆలనా పాలనలో నిమగ్నమయ్యారు. ఆ తర్వాత కూడా పాపను వదిలేసి ఉద్యోగం చేయలేక, చేసే వీల్లేక ఉద్యోగానికి రాజీనామా చేశారామె. ఇక తన పూర్తి సమయాన్ని పాపాయి కోసమే కేటాయించేవారు ప్రియాంక. ఈ బిజీలో పడిపోయి తన ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేశారు. దీంతో బరువు పెరగడం, నిద్ర సరిగ్గా పట్టకపోవడం, ఫిట్‌నెస్ కోల్పోవడం, ఒత్తిడికి గురవడం.. వంటి సమస్యల్ని ఎదుర్కొన్నారు. 'పాప పుట్టాక కొన్ని నెలల పాటు ప్రసవానంతర ఒత్తిడిని ఎదుర్కొన్నా నా ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం వల్లే ఈ సమస్యలు తలెత్తాయని ఆలస్యంగా గ్రహించిన నేను.. ఎలాగైనా దీన్నుంచి బయటపడాలని నిర్ణయించుకున్నా. ఈ క్రమంలోనే ప్రసవానంతర ఒత్తిడికి సంబంధించిన పుస్తకాలు చదివా.. నాలాగే చాలామంది మహిళలు ఈ దశను మౌనంగా భరిస్తున్నట్లు నాకు అర్థమైంది. అయితే దీనివల్ల సమస్య పెరుగుతుందే తప్ప తగ్గదు. పైగా ఇలాంటి వాటి గురించి నలుగురితో పంచుకుంటే మానసిక ఉపశమనం కలుగుతుంది. సమస్యకు పరిష్కారమూ దొరకచ్చు. అందుకే కొత్తగా తల్లైన మహిళలందరికీ తోడుగా నిలవాలనుకున్నా'.. అంటూ తన పోస్ట్ పార్టమ్ జర్నీ గురించి చెప్పుకొచ్చింది ప్రియాంక.



**మహిళకు మహిళే తోడు ! .......** కొత్తగా తల్లైన మహిళలకు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచే ముఖ్యోద్దేశంతో 'మామ్స్ ఆఫ్ వదోదర' పేరుతో 2018లో ఓ ఆన్‌లైన్ కమ్యూనిటీని ప్రారంభించించి ప్రియాంక తొలుత 10 మందితో మొదలైన ఈ సోషల్ మీడియా కమ్యూనిటీలో ఇప్పుడు ఐదు వేలకు పైగా క్రియాశీల సభ్యులున్నారు. కొత్తగా తల్లైన మహిళలు తమ ప్రసవానంతర ఒత్తిళ్లు, ఇతర సమస్యల గురించి ఈ వేదికగా తోటి మహిళలతో పంచుకోవచ్చు. తమకు తెలిసిన చిట్కాలు, పరిష్కార మార్గాల గురించీ వారికి వివరించచ్చు. ఒక మహిళ సమస్య మరో మహిళలకే అర్థమవుతుందనేది నా నమ్మకం. పైగా మహిళలే తోటి మహిళల్లో చైతన్యం తీసుకురాగలరు. మామ్స్ ఆఫ్ వదోదర కమ్యూనిటీ ముఖ్యోద్దేశమిదే! ప్రసవానంతర ఒత్తిళ్లను ఎదుర్కొనే తల్లులు తమ సమస్యల గురించి పంచుకోవడానికి మేం వివిధ కార్యక్రమాలు ఏర్పాటుచేస్తాం, వారిలో ఉన్న ఈ సమస్యను దూరం చేయడానికి ఫిట్‌నెస్ యాక్టివిటీస్, సాహస క్రీడలు, మారథాన్లు.. వంటివి నిర్వహిస్తాం. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో పలు సెషన్స్ ద్వారా అవగాహన కల్పిస్తాం. వారికి ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యోద్దేశంతో పలు స్వీయ ఉపాధి మార్గాల్నీ సూచిస్తున్నాం. మరోవైపు సమీరారెడ్డి నేహా ధూపియా.. వంటి స్ఫూర్తిదాయక సెలబ్రిటీలతో ఉపన్యాసాలూ ఇప్పిస్తుంటాం. ఆయా సమస్యలు, సందేహాల్ని నివృత్తి చేసుకోవడానికి నిపుణుల పరిష్కారాలూ అందిస్తున్నాం.. అంటూ తన ఆన్‌లైన్ కమ్యూనిటీ సేవలు గురించి చెప్పుకొచ్చారీ సూపర్‌మామ్.



**టీచర్‌గానూ..** ఓవైపు తన కమ్యూనిటీ సేవలతో కొత్తగా తల్లైన మహిళలకు అండగా, స్ఫూర్తిగా నిలుస్తోన్న ప్రియాంక.. ఐఇఎల్‌టిఎస్ కోచ్‌గా, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్‌గానూ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే విదేశాల్లో చదువుకోవాలని సంకల్పించుకున్న విద్యార్థులకు కెరీర్ విషయంలో మార్గనిర్దేశనం చేస్తోంది. మరోవైపు ఫిట్‌నెస్‌పై మక్కువతో 'ఫంక్షనల్ స్ట్రెంత ట్రైనింగ్‌లో సర్టిఫికేషన్ పొందిన ఆమె.. మహిళలకు ఫిట్‌నెస్ పాఠాలూ నేర్పుతోంది. పవర్ గర్బా ఇన్‌స్ట్రక్టర్‌గానూ కొనసాగుతోన్న ఈ ఫిట్‌నెస్ మామ్.. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడ ఎం ముఖ్యమో.. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడమూ అంతే ముఖ్యమంటోంది. ఇన్ని పనులతో తానెంత బిజీగా ఉన్నప్పటికీ.. తన కూతురితో గడపడానికి తగిన సమయం కేటాయిస్తానంటోంది ప్రియాంక.

# బొమ్మలేసుకుంటూనే బజ్జోవచ్చు !



**అక్షరాలు దిద్దడమూ,** రంగులు వేయడమూ వచ్చిన చిన్నారుల చేతులు ఊరికే ఉంటాయా.. మెదడుకు పని చెబుతూ వాళ్ల ఊహా చిత్రాలన్నింటినీ కళ్లముందు చూపించేస్తారు. పుస్తకాలు వదిలేసి కనిపించినా చోటల్లా బొమ్మలేస్తూ అంతా రంగులతో నింపేస్తుంటారు. ఇవన్నీ పిల్లలకు సరదాగానే అనిపించినా.. వాటిని శుభ్రం చేయడం మాత్రం ఇంట్లోవాళ్లకు పెద్దవనే. అది దృష్టిలో పెట్టుకునే గోడల మీద రంగులు పడకుండా ఉండేందుకు వాటిపైన అతికించే స్టిక్కర్లలాంటివి ఇదివరకు మార్కెట్లోకి వచ్చాయి. ఇప్పుడు అలాంటి ఓ వెసులుబాటు బెడ్‌షీట్లలోనూ వచ్చింది. 'స్టోరీ ఫిల్డ్, కలరబుల్, వాషబుల్' పేరుతో కిడ్స్ బెడ్‌షీట్స్ దొరుకుతున్నాయి. రకరకాల పజిళ్లూ, బొమ్మల ఆకారాలతో ఉంటాయివి. వీటిపైన చిన్నారులు నచ్చినట్టు రంగులేసుకోవచ్చు. పజిళ్లు పూర్తి చేయొచ్చు. మామూలు బట్టలపైన రంగుల మరకలు అంత త్వరగా వదలకపోవచ్చు కానీ ప్రత్యేకమైన బట్టతో తయారుచేసిన ఈ బెడ్‌షీట్స్‌ని మామూలుగా ఉతికితే సరి. మళ్లీ ఎప్పటిలా తెల్లగా మెరిసిపోతాయంతే. ❑

# పండగ మిఠాయిలు

పండగ వేళలో తియ్యతియ్యని మిఠాయిలూ రుచి చూద్దాం.

## కడా ప్రసాద్



**కావలసినవి :** గోధుమపిండి : కప్పు, పంచదార–కప్పు, నెయ్యి : మంచినీళ్లు, 3 కప్పులు

**తయారుచేసే విధానం..** బాణలిలో పంచదార వేసి, మంచి నీళ్లు పోసి మరిగిన తరవాత స్టవ్ ఆఫ్ చేయాలి. అది మరిగే సమయంలో మరో బాణలిలో మందపాటి బాణలి పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగిన తరవాత గోధుమపిండి వేసి ఉండలు కట్టకుండా వేయించాలి. పిండి రంగు మారి మంచి వాసన రానివ్వాలి. ఇప్పుడు పాకాన్ని రెండు భాగాలుగా చేసి ముందుగా ఓ భాగాన్ని గోధుపిండిలో వేసి కలపాలి. అది బాగా కలిసి బుడగలు వచ్చాక రెండో భాగాని కూడా కలిపి హల్వాలో నెయ్యి బయటకు వచ్చేవరకు తిప్పుతూ ఉడికిచాలి. దగ్గరగా ఉడికిన తరవాత దించి వడ్డించాలి.

## బాసుంది



**కావలసినవి :** కండెన్స్‌డ్ మిల్క్ : 40 గ్రా.. క్రీమ్ మిల్క్ : లీటరు, యాలకులు : ఐదు, జీడిపప్పు: 15, పిస్తా : 15 బదం : 15, కుంకుమపువ్వు : కొద్దిగా, జాజికాయ పొడి : చిటికెడు

**తయారుచేసే విధానం :** మందపాటి బాణలిలో పాలు, కండెన్స్‌డ్ మిల్క్ వేసి సిమ్‌లో మరిగించాలి. అంటుకోకుండా సుమారు 25 నిమిషాలపాటు గరిటెతో తిప్పాలి. తరవాత జాజికాయ పొడి, సన్నగా తరిగిన నట్స్, యాలకులపొడి, కుంకుమపువ్వు వేసి కలిపి మరో రెండు నిమిషాలు సిమ్‌లోనే ఉంచి దించాలి. దీన్ని వేడిగానూ చల్లగానూ తినొచ్చు.

## బాదం లడ్డూ

**కావలసినవి :** బాదం : కప్పు, బెల్లం తురుము : అరకప్పు, ఎండుద్రాక్ష: రెండు టేబుల్‌స్పూన్లు, యాలకులు : మూడు

**తయారుచేసే విధానం :** మందపాటి జాణలిలో బాదం వేసి సిమ్‌లో మెల్లగా వేయించాలి. అవి వేగాక దించి చల్లారనివ్వాలి. ఇప్పుడు వాటికి ఎండుద్రాక్ష, యాలకులు జోడించి మిక్సీలో వేసి మెత్తని పొడిలా చేయాలి. చివరగా బెల్లం పొడి వేసి మరోసారి తిప్పాలి. ఇప్పుడు



వీటిని కోరిన సైజులో లడ్డూల్లా చుట్టాలి. మందపాటి బాణలిలో బాదం వేసి సిమ్‌లో మెల్లగా వేయించాలి. అవి వేగాక దించి చల్లారనివ్వాలి. ఇప్పుడు వాటికి ఎండుద్రాక్ష, యాలకులు జోడించి మిక్సీలో వేసి మెత్తని పొడిలా చేయాలి. చివరగా బెల్లం పొడి వేసి మరోసారి తిప్పాలి. ఇప్పుడు వీటిని కోరిన సైజులో లడ్డూల్లా చుట్టాలి.

## మాల్పువా

**కావలసినవి : ....** మైదాపిండి : ఒకటిన్నర కప్పులు, యాలకులపొడి : అర టీస్పూను, సోంపు : టీస్పూను, పాలు : ఒకటిన్నర కప్పులు, నెయ్యి : వేయించడానికి సరిపడా, పాలపొడి లేదా కోవా : 3 టేబుల్‌స్పూన్లు, పంచదార పాకం కోసం : పంచదార: అరకప్పు, మంచినీళ్లు, పావుకప్పు, నిమ్మరసం : 2 టీస్పూన్లు.

**తయారుచేసే విధానం :** ఓ గిన్నెలో పాలు, పాలపొడి లేదా కోవా వేసి కలపాలి. తరవాత అందులోనే మైదా, సోంపు యాలకులపొడి వేసి



కలపాలి. అవసరమైతే మరికాసిని పాలు పోసి పకోడీల పిండిలా జారుగా కలపాలి. ఇప్పుడు దీన్ని సుమారు నాలుగు గంటలపాటు నాననివ్వాలి. బాణలిలో పంచదార, మంచినీళ్లు పోసి మీడియం మంట మీద మరిగించి సన్నని తీ పాకం రానివ్వాలి. తరవాత నిమ్మరసం కూడా కలిపి చిక్కబడ కుండా వేడినీటి గిన్నెలో ఉంచాలి. బాణలిలో నెయ్యి వేసి కాగాక గరిటెతో మాల్పు వాల్ని వేసి వేయించాలి. రెండువైపులా వేగాక తీసి వీటిని పంచదార పాకంలో వేసి పది నిమిషాలు ఉంచి తీసి పిస్తా ముక్కలతో అలంకరించాలి.

## మిల్క్ గులాబ్‌జామ్

**కావలసినవి :** పాలపొడి : కప్పు, మైదాపిండి : టేబుల్‌స్పూను, బేకింగ్ పౌడర్, చిటికెడు, నెయ్యి : టేబుల్‌స్పూను : పాలు: 5 టేబుల్‌స్పూన్లు, జీడిపప్పు, పది, పిస్తా : పది, నూనె లేదా నెయ్యి : వేయించడానికి సరిపడా, పంచదార పాకం కోసం : పంచదార కప్పు, మంచినీళ్లు : అరకప్పు, యాలకుల: ఐదు, నిమ్మకాయ : ఒకటి

**తయారుచేసే విధానం :**

ఓ గిన్నెలో పాలపొడి, మైదాపిండి, బేకింగ్‌పౌడర్ వేసికలపాలి. తరవాత నెయ్యి వేసి మిశ్రమాన్ని బాగా కలిపి, రెండు టేబుల్‌స్పూన్ల పాలు పోసి కలపాలి. తరవాత కొంచెంకొంచెంగా మిగిలిన పాలు పోసి కలపాలి. పిస్తా, జీడిపప్పులను సన్న ముక్కలుగా కోసి, వీటికి యాలకులపొడి, రెండు టీస్పూన్ల గులాబ్‌జామూన్ మిశ్రమం జోడించి కలపాలి. అరచేతులకు నెయ్యి రాసుకుని పిండిని కొంచెంకొంచెంగా తీసుకుని ఉండలా చేసి దాని మధ్యలో నట్స్ మిశ్రమాన్ని చిన్న ఉండలా చేసి ఉంచాలి. ఇలాగే అన్నీ



చేసుకోవాలి. బాణలిలో నెయ్యి లేదా నూనె వేసి దాన్ని కాగనివ్వాలి. అదే సమయంలో పక్కనే మరో గిన్నెలో పంచదార నీళ్ల పోసి మరిగించాలి. యాలకులపొడి కూడా కలిపి పక్కన ఉంచాలి. ఇప్పుడు కాగిన నూనెలో జామూన్‌లు కొన్ని కొన్ని వేసి వేయించి తీసి పాకంలో వేసి నారనివ్వాలి. ❑

# పిల్లలతో ఇలా ఉండొద్దు...

కొంత మంది పిల్లలను చూసి ఆశ్చర్యపోతారు తమ తల్లులు. తల్లిదండ్రులతో ఆ చిన్నారుల ప్రవర్తన చూడముచ్చటగా ఉంటుంది. తన ఇద్దరు పిల్లలు ఇందుకు భిన్నంగా ఉండటానికి కారణం తెలియక బాధపడుతుంది. చిన్నారులతో పెద్దవాళ్ల మెలిగే తీరుని బట్టే వారి ప్రవర్తన ఉంటుందంటున్నారు నిపుణులు. వారితో ఎలా ఉండకూడదో చెబుతున్నారు.

కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల బొమ్మలు కాస్త పాడైతే చాలు. వెంటనే కొత్తది కొనుక్కుందామని చెబుతారు. దీంతో ఆ చిన్నారులు తమ బొమ్మ కొంచెం విరిగినా చాలు.. వెంటనే చెత్తబుట్టలోకి



విసిరేసి, అమ్మానాన్న మరొకటి కొనిస్తారు కదా అనుకుంటారు. ఇది సరైన పద్ధతి కాదు. పిల్లలకు బొమ్మలిచ్చినప్పుడు జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన బాధ్యత వారికే అప్పజెప్పాలి. ఆ బొమ్మ విలువ తెలియజెప్పాలి. ఆటల్లో కొంచెం విరిగినా దాన్ని తిరిగి సరిచేసుకోవడం నేర్పాలి. పాడైన వెంటనే కొత్తది లేదా నాలుగురోజులకే బోర్‌కొట్టి కొత్త బొమ్మ అడిగే అలవాటును పిల్లలకు త్వరగా రానివ్వకూడదు.

**బాధ్యత వారిదే..** స్కూల్‌లో హోంవర్క్ మితిమీరి ఉందంటూ తల్లిదండ్రులు వాటిని పూర్తి చేయకూడదు. వీలైతే పక్కనే ఉండి పిల్లలను ప్రోత్సహిస్తూ వారి సందేహాలు తీర్చాలి. లేదంటే కష్టం నుంచి పొందే సత్ఫలితాల విలువ వారికి తెలియదు. అలాగే ఇంట్లో అందరూ కూర్చుని టివి చూస్తూ అక్కడే పిల్లలను హోంవర్క్ చేయడానికి అనుమతించకూడదు. ఏకాగ్రతగా చదివే అలవాటును వారు ఎప్పటికీ అలవరచుకోలేరు. దీంతోపాటు వారు ఇంట్లో ఏదోమూల నిర్లక్ష్యంగా విసిరేసిన స్కూల్ బెల్ట్, ఐడి కార్డు, పెన్సిల్ వంటి వస్తువులను తల్లిదండ్రులు వెతుక్కూడదు. వారినే కనిపెట్టమనాలి. అప్పుడు తీసిన వస్తువు తీసిన చోట పెట్టే క్రమశిక్షణ వారికొస్తుంది.

**పోలికొద్దు...** తోటిపిల్లల బొమ్మలు, వస్తువులు, దుస్తుల వంటివి తమకూ కావాలని కొందరు మారాం చేస్తుంటారు. దాన్ని ప్రోత్సహించకూడదు. ఇతరులతో పోల్చి జీవించడం సరైనది కాదని చిన్నప్పటి నుంచి అవగాహన కలిగించాలి. ఎవరి స్థాయి వారిదనే ఆలోచన వారిలో ఉండాలి. నగదు వృథా చేయడంకన్నా, కనీస అవసరాలకు ప్రాముఖ్యతనిచ్చి, ఆ తర్వాత చేసే పొదుపు అత్యవసరానికి ఎలా ఉపయోగపడుతుందో చెప్పాలి. లేదంటే పిల్లల్లో పొదుపు గురించి అవగాహన పెరగదు. ❑

# నిత్యం ప్రభువును స్తుతించాలి..

అంతర్వాణి

'మరణమైనవారికి నిన్ను గూర్చిన జ్ఞాపకము లేదు పాతాళములో ఎవరు నీకు కృతజ్ఞ తాస్తుతులు చెల్లించుదురు? నేను మూలుగుచు అలసియున్నాను. ప్రతి రాత్రియు కన్నీరు విడుచుచు నా పరుపు తేలజేయుచున్నాను. నా కన్నీళ్ల చేత నా పడక కొట్టుకొని పోవుచున్నది..యెహోవా నా రోదన ధ్వని వినియున్నాడు' (కీర్తన 6:5–8). దావీదు రాజు శత్రువులు తనను హత మార్చేందుకు కుట్రపడినప్పుడు, తన ఆరోగ్యం క్షీణించి పోయినప్పుడు రాసిన కీర్తన ఇది. తనకున్న జబ్బును బట్టి, ఆరోగ్య ఇబ్బందులను బట్టి దావీదు తన వేదనను దేవుడికి విన్నవించుకున్న విధానం మన కెంతో ఆదర్శం. ఏదైనా జబ్బు చేస్తే, మరణభయం మనల్ని వెంటాడినప్పుడు మనం మన పిల్లల గురించి, ఆస్తిపాస్తుల గురించి, ఇతర భౌతికమైన వాటి గురించి ఆలోచిస్తాం. నేను చనిపోతే నా పిల్లలు ఏమైపోతారు, నా మనవళ్లు, మనవరాళ్ల సంగతి ఏమిటి? అని అనుకుంటాం. అయితే దావీదు తాను చనిపోతే దేవుడికి స్తుతి ఏవిధంగా లభిస్తుంది? దేవుడిని జ్ఞాపకం చేసుకోరు కదా! అని ఆలోచిస్తూ, ఇదే విషయాన్ని దేవుడికి ప్రార్థిస్తున్నాడు. నేను చనిపోతే దేవుడిని ఆరాధించలేను కదా అని బాధపడుతున్నాడు. అదేవిధంగా హిజ్కియా కూడా మరణకరమైన రోగం వచ్చి, దేవుడు అతడిని బాగుచేసినప్పుడు ఇదే విషయాన్ని కీర్తిస్తూ చెప్పాడు.. 'పాతాళమున నీకు స్తుతి కలుగదు మృతి నీకు కృతజ్ఞతాస్తుతి చెల్లించదు..సజీవులు, సజీవులే గదా నిన్ను స్తుతించుదురు ఈ దినమున నేను సజీవుడనై నిన్ను స్తుతించుచున్నాను' (యెషయా 38:18,19). మనం కూడా నిత్యం దేవుడిని ఆరాధించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఏదో ఆదివారం చర్చికి వెళ్లి, ఆరాధించడం కాదుగాని, ప్రతిరోజు ప్రతినిత్యం దేవుడిని ఆరాధించాలి. ఆరాధన అంటే దేవుడు ఏమై ఉన్నాడో, మనకు ఏమై ఉన్నాడో అనుభవపూర్వకంగా తెలుసుకుని మనస్ఫూర్తిగా కృతజ్ఞా తాస్తుతులను చెల్లించాలి. దావీదు, హిజ్కియా ఇద్దరు తాము చనిపోతే తమ సంతానం ఏమైపోతారో అని చింతించలేదు కాని, దేవుడిని ఆరాధించకుండా సమాధిలో మౌనంగా ఉండిపోతామని దిగులు చెందుతున్నారు.



దేవుడు మనకు ఆయుష్షును ఇస్తున్నాడు అంటే దేవుడితో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండేందుకే తప్ప లోకంలో సంతోషిస్తూ, సుఖించేందుకు కాదు. ప్రభువు పనిలో మనం చురుగ్గా ఉండాలి, నిరంతరం శ్రమిస్తూనే ఉండాలి. ప్రార్థనలోను, సువార్తపనిలోను ఉన్నప్పుడే మనం దేవుడితో సహవాసం కలిగి ఉంటాం. అప్పుడే దేవుడికి కృతజ్ఞతాస్తుతులను చెల్లించగలం.

-పి.వాణిపుష్ప

## చెలీ చిట్కాలు



కొత్త దుస్తులు ఉతికేటప్పుడు రంగును కోల్పోయి ఇతర దుస్తులకు అంటుకుంటాయి కదా..ఇలా జరగకుండా ఉండాలంటే దుస్తులు నానబెట్టిన నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి చూడండి. ❑



బంగాళదుంపలు ఉడికించిన నీటిని చల్లార్చి గులాబీ మొక్కల మొదళ్లకు పోస్తే పోషక విలువలు అందుతాయి. ❑



# కెకెఆర్‌కు అయ్యర్ షాక్

## వెన్నునొప్పితో టోర్నీకి దూరం

**ముంబయి:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు మరో ప్లేయర్ దూరం అవుతున్నాడు. స్టార్‌ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో ఐపిఎల్‌కు రాకపోవచ్చన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టుసిరీస్‌లో చివరి టెస్టులో కనీసం బ్యాటింగ్‌కూడా ఈ నొప్పివల్లనే చేయలేకపోయాడు. సుదీర్ఘ కాలంగా శ్రేయస్‌ను వెన్నుగాయం వేధిస్తోంది. స్కానింగ్‌చేసిన వైద్యులు సర్జరీ సూచించారు సర్జరీకి తొలుత నిరాకరించిన అయ్యర్‌నొప్పిని అధిగమిస్తూ మళ్లీ ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలోఐపిఎల్ 2023 ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌లకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అయితే సమస్య తీవ్రత పెరగడంతో ఐపిఎల్ 2023కి మొత్తానికి ఈస్టార్ ప్లేయర్లు దూరంగా ఉండబోతున్నట్లు సమాచారం. కెకెఆర్‌జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అయ్యర్ జట్టుకు దూరం కావడం ఆజట్టుకు పెద్దలోటు. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్‌పంత్ యాక్సిడెంట్ కారణంగా టోర్నీకి దూరం కాగా ముంబయి ఇండియన్స్ ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వెన్నుగాయానికి సర్జరీచేయించుకుని ఐపిఎల్‌కు దూరం అయ్యాడు.

## ఐపిఎల్ జోనల్ మేనేజర్‌గా రిటైర్డ్ ఐపిఎస్ దామోదర్

**న్యూఢిల్లీ:** ఐపిల్ మ్యాచ్‌ల నిర్వహణకోసం బిసిసిఐ ఎంపికచేసిన జోనల్ ఆపరేషన్‌మేనేజర్లలో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఇ దామోదర్ ఎంపికయ్యారు. ఐపిఎస్ అధికారిగా దామోదర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో పలు కీలకపదవులు నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సేవలందించారు. ఇపుడు ఐపిఎల్ నిర్వహణలో పాలుపంచుకునే అవకాశం పొందడం ఆయన సమర్థతకు నిదర్శనమనే చెప్పాలి. 2023 ఐపిఎల్ సీజన్ కోసం బిసిసిఐ ముగ్గురు జోనల్ ఆపరేషన్ మేనేజర్లను ఎంపికచేయగా అందులో దామోదర్ కూడా ఒకరు.

# ముంబయి ఇండియన్స్‌కు యుపివారియర్స్ బ్రేకులు

## ఐదు వికెట్ల తేడాతో గెలిచిన మహిళల జట్టు



**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్ 2023లో ముంబయి ఇండియన్స్ జైత్రయాత్రకు యూపి వారియర్స్ జట్టు బ్రేక్వేసింది. సీజన్ ఆరంభంనుంచి వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో విజయాలుసాధించి పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న ముంబయి ఇండియన్స్ జట్టును శనివారం ఐదు వికెట్ల తేడాతో యూపి వారియర్స్ ఓడించింది. ఆరోమ్యాచ్ ఆడిన యూపి టీమ్‌కి ఇది మూడో గెలుపుకాగా ముంబయి ఇండియన్స్‌కి తొలి ఓటమి కావడం గమనార్హం. అలాగే మహిళా ప్రీమియర్ లీగ్‌లో ముంబయి జట్టుకు ఓటమి రుచిచూపించిన తొలి జట్టుగా యూపివారియర్స్ నిలిచింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి జట్టు 20 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో యూపివారియర్స్ టీమ్ విజయానికి చివరి ఆరుబంతుల్లో ఐదు పరుగులు అవసరం కాగా ఈదశలో వాంగ్‌చేతికి ముంబయి కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ బంతినిచ్చింది. అయితే చివరిఓవర్‌లో తొలిరెండు బంతుల్ని ఆఫ్‌స్టంప్‌కి వెలుపలగా వాంగ్ విసిరింది.

యూపివారియర్స్ టీమ్ బ్యాటర్ ఎక్లెస్టోన్ కనీసంటచ్‌కూడా చేయలేకపోయింది. దాంతోయూపి టీమ్‌లో ఉత్కంఠ బయలుదేరింది. కానీ మూడోబంతిని ఫుల్‌టాస్‌రూపంలో విసరగా ఎక్లెస్టోన్ దిరికొందే ఛాన్స్ అన్నట్లు సిక్స్ బాదింది. దాంతో అప్పటివరకూ ముంబయి బౌలర్లుచేసిన పోరాటం మొత్తం వృథా అయింది. అంతకుముందు ముంబయి జట్టులో వాంగ్ టాప్ స్కోరరుగా నిలిచింది. ఆమె 19 బంతుల్లో నాలుగు ఫోర్లు ఒక సిక్స్‌సాయంతో 32పరుగులు చేసింది. సీజన్లో సూపర్‌ఫామ్‌ని కొనసాగిస్తున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 22 బంతుల్లో 25పరుగులుచేసి ఔట్ అయింది.

అనంతరం ఛేదనలో యుపి మిడిలార్డర్ బ్యాటర్లు మెక్‌గ్రాత్ 25 బంతుల్లో 38 పరుగులు, గ్రేస్ హారిస్ 28 బంతుల్లో 39 పరుగులుచేయడంతో జట్టు సులువుగా గెలుస్తుందనిభావించారు. కానీ ఈ ఇద్దరు ఔట్ తర్వాత మ్యాచ్‌లో అసలు ఉత్కంఠ మొదలయింది. చివరిలో దీప్తిశర్మ 14 బంతుల్లో 13పరుగులు చేసింది. వేగంగా పరుగులు రాబట్టలేకపోయినా ఎక్లెస్టోన్ సిక్స్ కొట్టడంతో యూపి జట్టు విజయం సాధించింది.

## క్రిస్‌గేల్, డివిలియర్స్‌కు ఆర్సీబీ అపురూప గౌరవం




**ముంబయి:** ఐపిఎల్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ గొప్పనిర్ణం ప్రకటించింది సుదీర్ఘకాలం ఆర్సీబీకి ఆడిన ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్‌లను గౌరవిస్తూ ఈ ఇద్దరి జెర్సీ నెంబర్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. ఐపిఎల్‌లో ఎబిడివిలియర్స్ జెర్సీనెంబర్ 17ని ధరించగా క్రిస్‌గేల్ జెర్సీ నెంబరు 333. వాస్తవానికి ఈ ఇద్దరూ ఆర్సీబీతోపాటు వేరువేరుజట్లకు కూడా ఆడారు. ఆర్సీబీకి మంచి విజయాలు అందించడంతో వారిని హాల్‌ఆఫ్‌ఫేమ్‌లోనూ ఫ్రాంచైజీ చేర్చింది.

ఇక 17 ఆ తర్వాత 333 జెర్సీ నంబర్లను టీమ్‌లో ఎవ్వరికీ కేటాయించకూడదని నిర్ణయించింది. 2008నుంచి జరిగిన ఐపిఎల్‌లో 2011నుంచి 2021వరకూ ఆర్సీబి తరపున ఎబిడిలియర్స్ ఆడాడు.

ఈ క్రమంలో 156 మ్యా చ్‌లు ఆడి 4491 పరుగులుచేసాడు. వీటిలో 37 అర్ధసెంచరీలు రెండు సెంచరీలున్నాయి. అత్యధికస్కోరు 133 పరుగులు. అన్నింటికి మించి విరాట్‌కోహ్లీతో ఎబిడికి మంచి స్నేహబంధం ఉంది. ఇద్దరూ కలిసి ఐదుసార్లు సెంచరీ భాగస్వామ్యం. రెండుసార్లు 200కిపైగా భాగస్వామ్యం తెచ్చారు.

2021లో అన్నిఫార్మాట్లకు డివిలియర్స్ రిటైర్మెంట్‌ప్రకటించారు. అలాగే వెస్టిండీస్ విధ్వంసక క్రికెటర్‌క్రిస్‌గేల్ 2011నుంచి 2017వరకూ ఆర్సీబీ టీమ్‌కి ఆడాడు. 2013సీజన్‌లో 16 మ్యాచ్‌లోనే 708 పరుగులుచేసి గేల్ అదే ఏడాది 175 పరుగుల అత్యధికస్కోరుచేసాడు. వాస్తవానికి 2009లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు గేల్ ఆడాడు. తర్వాత 2011లో ఆర్సీబీ టీమ్‌లోకి వచ్చాడు. తర్వాత 2018లో పంజాబ్‌కింగ్స్‌కు మారాడు. కానీ 2021 తర్వాత ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు.



## విశాఖ చేరిన భారత్, ఆసీస్ క్రికెటర్లు

**విశాఖపట్టణం:** టీమిండియా ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగే రెండో వన్డేకు భారత క్రికెటర్లు ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. ఆదివారం విశాఖ వేదికగా రెండో వన్డే జరుగుతోంది. తొలి వన్డేలో విక్టరీసాధించిన టీమిండియా అదేజోష్‌తో రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను గెలవాలనిచూస్తోంది ఇప్పటికే టీమిండియా, ఆసీస్‌క్రికెటర్లు విశాఖకు చేరారు. ఆటగాళ్లందరినీ విశాఖలోని నోవాటెల్ హోటల్‌కు తరలించారు. మ్యాచ్‌కుసంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మ్యాచ్‌టికెట్లు కూడా జోరుగా విక్రయించారు. అయితే గడచిన మూడురోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తుండటంతో మ్యాచ్ కొనసాగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో విశాఖ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా మ్యాచ్‌జరుగుతుందా లేదా అన్నది అనుమానమే. శనివారం నుంచే విశాఖలో భారీ వర్షంకురుస్తోంది. వచ్చే24 గంటలపాటు వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ విభాగం తెలిపింది. ఇపుడు విశాఖలోనిక్రికెట్‌స్టేడియాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు ఎంత భారీ వర్షం పడినా స్టేడియంలో ఉన్న అధునాతన డ్రైనేజీ వ్యవస్థవల్ల మ్యాచ్‌కు ఇబ్బంది ఉండబోదని విశాఖ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. అయితే రోజంతా వర్షం పడుతుందన్న అంచనాలతో మ్యాచ్ జరిగే అవకాశాలే తక్కువగా ఉన్నాయి.

## ఇంగ్లండ్ ఓపెన్ సెమీస్‌లో ఓడిన గాయత్రి జంట!



**బర్మింగ్‌హామ్:** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాళ్ల యువజంట గాయత్రి పుల్లెల, ట్రెసా జోలీల సంచలన ప్రదర్శన సెమీస్‌తోముగిసింది. బర్మింగ్‌హామ్‌లో శనివారం జరిగిన సెమీస్ మ్యాచ్‌లో కొరియాకు చెందిన బేక్‌నా హా, లీసో హీజంట చేతిలో 10:21, 10:21తో ఓటమి చవిచూసారు. 46 నిమిషాలపాటుజరిగినమ్యాచ్‌లో గ్యాత్రిట్రెసాలు పెద్దగా రాణించలేకపోయారు. తొలిగేమ్‌లో 0:4తో వెనుకబడిన గాయత్రి జోడి తర్వాత కాస్తప్రతిఘటనతో 9:13కి తగ్గింది. తర్వాత అదే టెంపో కొనసాగించినా విఫలం అయింది. చివరకు రెండు వరుసగేముల్లో ఓడి సెమీస్‌లోనే తమ పోరాటంముగించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ ఫైనల్‌చేరి ఉంటేమాత్రం ఈ ఇద్దరూ రికార్డుసృష్టించేవారు.

# వాణిజ్యం

## క్రెడిట్ స్యూయిస్ కొనుగోలుకు యుబిఎస్ సంప్రదింపులు!


**వాషింగ్టన్, మార్చి 18:** దివాలా అంచున కొట్టుమిట్టాడుతున్న స్విస్ దిగ్గజ బ్యాంకు క్రెడిట్ స్యూయిస్‌ను కొనుగోలు చేసేందుకు యుబిఎస్ గ్రూప్ ఎజి చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. క్రెడిట్ స్యూయిస్ సంస్థ మొత్తాన్ని లేదా, కొన్ని వ్యాపారాలను కొనుగోలు చేసే మార్గాలను ఈ గ్రూప్ అన్వేషిస్తోంది. స్విస్ అధికారుల ప్రోద్బలంతోనే యుబిఎస్ ఈ దిశగా అడుగులు వేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారాంతంలో రెండు బ్యాంకుల బోర్డులు స్విస్ నేషనల్ బ్యాంకు, అక్కడి నియంత్రణ సంస్థ ఫిన్మాతో వేర్వేరుగా భేటీ అయి చర్చలు జరపనున్నాయి. ఆదివారం సాయంత్రం నాటికి ఈ రెండు బ్యాంకుల మధ్య డీల్ ప్రకటించాలనే లక్ష్యంతో ఈ వ్యవహారం ముందుకు నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వారం క్రెడిట్ స్యూయిస్ సంస్థ ఆర్థికంగా బలహీనంగా ఉందనే విషయం బయటకు రావడం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలను సృష్టించింది. దీంతో స్విస్ ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు, ఫిన్మా రంగంలోకి దిగి సంస్థను ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటవేయడానికి యత్నాలను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో బ్యాంకు స్విస్ విభాగాన్ని వేరుచేయడం, యుబిఎస్‌తో డీల్ కుదర్చడం వంటి అంశాలపై




దృష్టిపెట్టాయి. క్రెడిట్ స్యూయిస్‌లో ప్రధాన వాటాదారైన సౌదీ నేషనల్ బ్యాంకు చైర్మన్ అమ్మర్ అల్ కుదైరీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రెగ్యులేటరీ ఇబ్బందుల కారణంగా క్రెడిట్ స్యూయిస్‌లో పెట్టుబడి పెట్టబోమని పేర్కొన్నారు. దీంతో క్రెడిట్ స్యూయిస్ స్టాక్ ధర పతనమైంది. 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఈ షేరు 85శాతం మేర కుప్పకూలింది. అయితే ఈ పతనం ఒక్క క్రెడిట్ స్యూయిస్‌కే పరిమితం కాలేదు. యూరోపియన్ మార్కెట్లలో ఇతర బ్యాంకులపైనా పడింది. స్విస్ సెంట్రల్ బ్యాంకు నుంచి 54 బిలియన్ డాలర్ల రుణం పొందడం ద్వారా తమ ఆర్థిక మూలాలను బలోపేతం చేసుకుంటున్నట్లు క్రెడిట్ స్యూయిస్ వెల్లడించడంతో, బ్యాంకు షేరు 30శాతం మేర పెరిగింది.

## దిగివస్తున్న చమురు ధరలు

**న్యూఢిల్లీ, మార్చి 18:** చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. యుఎస్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.1శాతం తగ్గి బ్యారెల్‌కు 66.90 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బ్రెంట్ కాంట్రాక్ట్ 2.1తగ్గి బ్యారెల్‌కు 73.11కి చేరుకుంది. రెండు బెంచ్‌మార్క్‌లు ఈ వారంలో 11శాతానికిపైగా తగ్గాయి. ఈ సంవత్సరంలో ఇదే అతిపెద్ద తగ్గుదలగా నమోదయింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా, దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. మరోవైపు రష్యా నుంచి భారత చమురు దిగుమతులు భారీగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో రికార్డుస్థాయిలో చమురు దిగుమతైంది. ఫిబ్రవరిలో రోజుకు సగటున 1.6మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్–రష్యా నుంచి దిగుమతి చేసుకుంది. ఇది సౌదీ అరేబియా, ఇరాక్ నుంచి ఇండియా దిగుమతి చేసుకుంటున్న చమురు కంటే ఎక్కువగా ఉంది. అయితే రష్యా డిస్కౌంట్‌తో చమురు అమ్ముతుండడంతో భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా భారీ డిస్కౌంట్‌తో చమురు విక్రయిస్తోంది. కొన్ని నెలలుగా రష్యా నుంచి ఇండియా అధిక స్థాయిలో చమురు దిగుమతి చేసుకుంటున్న విషయం విదితమే. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో మూడో స్థానంలో ఉంది. అయితే తగ్గింపుతో భారత్ చమురు దిగుమతి చేసుకున్నా, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. రష్యా ధరలు తగ్గించి ఇవ్వడమే కాకుండా అంతర్జాతీయంగా కూడా చమురు ధరలు తగ్గినా మన దేశంలో మాత్రం పెట్రోల్,డీజిల్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.



## దివాలా బ్యాంకు కోసం రంగంలోకి 11 బ్యాంకులు

**వాషింగ్టన్, మార్చి 18:** అమెరికాలో ఒక్క బ్యాంకుని కాపాడేందుకు 11 బ్యాంకులు ఏకతాటిపైకి వచ్చాయి. పతనావస్థలో ఉన్న ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుని రక్షించేందుకు భారీ ప్యాకేజీని ప్రకటించాయి. ఎక్కడైనా




ఓ బ్యాంకు దివాలా తీస్తోందంటే, మిగిలిన బ్యాంకులు పండగ చేసుకుంటాయి. కానీ అమెరికాలో అలా జరగలేదు. అమెరికాలో మునిగిపోతున్న బ్యాంకుని నిలబెట్టేందుకు అన్ని బ్యాంకులూ ఏకతాటిపైకి వచ్చాయి. పతనావస్థలో ఉన్న ఫస్ట్ రిపబ్లిక్ అనే బ్యాంకుని కాపాడేందుకు అమెరికాలోని 11 బ్యాంకులు కలిసి ఓ నిర్ణయం తీసుకున్నాయి. బ్యాంకింగ్ రంగంలో సంక్షోభాన్ని నివారించేందుకు బడా బ్యాంకులన్నీ ముందుకొచ్చాయి. 11 బ్యాంకులు కలిసికట్టుగా 30 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాయి. అమెరికాలో బ్యాంకింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అవి మాత్రమే కాకుండా, మరికొన్ని బ్యాంకులూ అదే బాటలో ఉన్నాఇయ. ఐరోపాలో క్రెడిట్ సూయిస్ కూడా దివాలా తీస్తోంది. దీంతో మరోసారి 2008 నాటి లేమన్ బ్రదర్స్ స్థాయి సంక్షోభం ముంచెత్తనుందా అన్న అనుమానం అమెరికన్ ఆర్థికవేత్తలను వెంటాడుతోంది. డిసెంబరు 31 నాటికి ఈ బ్యాంకులో 176.4 బిలియన్ డాలర్ల డిపాజిట్లు ఉన్నాయి. అయితే బ్యాంకింగ్ వ్యవస్థలపై వస్తున్న వదంతులతో ఖాతాదారులు ఇటీవల భారీ ఎత్తున నగదును ఉపసంహరించుకుంటుండడంతో బ్యాంకు దివాలా తీసే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాంకులన్నీ ఏకమై ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకును ఆదుకునేందుకు ముందుకు వచ్చాయి.

## 60వేల మార్క్‌ని బ్రేక్‌చేసిన పసిడి



**ముంబై, మార్చి 18:** బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అయితే శనివారం ఆల్‌టైం రికార్డులను బ్రేక్ చేసింది. గత కొంత కాలంగా 60వేలకుపైగా బంగారం ధరలు నమోదు అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నట్లే జరిగింది. భారతదేశంలో శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1500 ఆర్నమెంట్ గోల్డ్ మీద, 1630 రూపాయలు స్వచ్ఛమైన బంగారం మీద పెరగడం విశేషం. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,300లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,320 వద్ద కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,470గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,300 లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,470గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరులలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,300లుగా ఉండగా, 24 క్యారెట్లు బంగారం ధర రూ.60,320కి చేరింది. బెంగళూరులో బంగారం ధర 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.55,350గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,370గా ఉంది. ఇక చెన్నై, మధురై, కోయంబత్తూర్‌లలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,600లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,650 రూపాయలుగా ఉంది.

## ఫోన్ పేకు 200 మిలియన్ డాలర్ల నిధులు

**ముంబై, మార్చి 18:** నగదు రహిత లావాదేవీలు అంటేనే గుర్తొచ్చేది ఫోన్ పే. యుపిఐ సహా వివిధ రకాలు బిల్ పేమెంట్స్‌ను కూడా ఈ యాప్ ద్వారా అనుమతిస్తున్నారు. వాల్ మార్ట్ వంటి దిగ్గజ సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టడం అందరికీ తెలిసిందే. అయితే మరోసారి పెద్దఎత్తున నిధులు సమీకరించింది. డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల యూనికార్న్ ఫోన్‌పే మరో 200మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. తన అతిపెద్ద వాటాదారు వాల్‌మార్ట్ నుంచి ఈ పెట్టుబడులనుసాధించింది. ముందుగా నిర్ణయించిన బిలియన్‌డాలర్ల నిధుల సమీకరణలో భాగంగా ఈమొత్తాన్ని రాబట్టింది. తద్వారా 12 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌కు చేరనుంది. ప్రస్తుత బిలియన్ డాలర్ల సమీకరణలో భాగంగా ఇప్పటికే జనరల్ అట్లాంటిక్ నుంచి 350 మిలియన్ డాలర్లు, టైగర్ గ్లోబల్‌మేనేజ్‌మెంట్, రిబ్బిట్ కేపిటల్ సహా టివిఎస్ కేపిటల్ నుంచి మరో 10 మిలియన్ డాలర్లను రాబట్టింది. తదుపరి పెట్టుబడుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు ఫోన్ పే స్పష్టం చేసింది. భారత్ కేంద్రంగా సేవలు కొనసాగించే ఉద్దేశంతో ఇప్పటికే ప్రధాన కార్యాలయాన్ని ఇండియాకు మార్చింది. కొత్తగా సమీకరిస్తున్న నిధుల ద్వారా దేశీయంగా తన చెల్లింపుల వ్యవస్థ, బీమా వ్యాపారాలను మరింత మెరుగుపరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటికి తోడు లెండింగ్, స్టాక్ బ్రోకింగ్, ఒఎన్‌డిసి బేస్డ్ షాపింగ్ వంటి వివిధ విభాగాల్లో విస్తరించాలని చేస్తోంది.

## బిఒబి ఖాతాదారులకు అలర్ట్

**ముంబై, మార్చి 18:** బ్యాంకు ఆఫ్ బరోడా (బిఒబి) తన కస్టమర్లకు కీలక హెచ్చరిక జారీ చేసింది. మార్చి24, 2023 లోపు సెంట్రల్ కెవైసిని పూర్తి చేయాలని తన వినియోగదారులను కోరింది. అలా చేయకపోతే భారీమూల్యం తప్పదని కూడా హెచ్చరించింది. ఈ మేరకు అధికారిక ట్విట్టర్‌లో ఓ ప్రకటన జారీచేసింది. నిర్దేశిత సమయంలోపు బ్యాంకు వినియోగదారులు సెంట్రలైజ్డ్ నో యువర్ కస్టమర్‌ని పూర్తి చేయని పక్షంలో అకౌంట్ డీయాక్టివేట్ అవుతుందని తెలిపింది. ఇప్పటికే ఎస్ఎంఎస్, నోటీసులు సంబంధిత ఖాతాదారులకు పంపించామని, వెంటనే వారు సమీప ఖాతాను సందర్శించి అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించింది. మార్చి 24, 2023లోపు సెంట్రల్ కెవైసి ప్రాసెస్‌ను పూర్తి చేయని కస్టమర్‌లు తమ ఖాతాలను యాక్సెస్ చేయడంలో ఇబ్బందిపడవచ్చు. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. సెంట్రల్ రిజిస్ట్రీ ఆఫ్ సెక్యూరిటైజేషన్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఆఫ్ ఇండియా సీ–కెవైసీని నిర్వహిస్తుంది. దీంతో కస్టమర్ బ్యాంకుకో, డీమ్యాట్ ఖాతాకో ఇలా ఏదో ఒకదానికి ఒకసారి నో యువర్ కస్టమర్ వివరాలిచ్చిన తర్వాత డిజిటల్ ఫార్మాట్ సెంట్రలైజ్డ్ నవంబరు కేటాయిస్తారు. కెవైసి వివరాలకు ఈ నంబరు ఇస్తే సరిపోతుంది. అంటే కస్టమర్ ఒక్కసారి సీ–కెవైసిని పూర్తి చేశాక కొత్త ఖాతాలను తెరవడం, జీవిత జీమా, లేదా డీమ్యాట్ ఖాతా లాంటి విభిన్న ప్రయోజనాల కోసం మళ్లీ ప్రక్రియను కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆ నంబరు తీసుకున్న ఆర్థిక సంస్థ ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవచ్చు. కెవైసి ప్రాసెస్‌ను, కెవైసి రికార్డ్‌లను సమర్థవంతంగా వినియోగించుకోవడం లక్ష్యాలుగా సికెవైసిని అందుబాటులోకి తెచ్చిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.